


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 225 పేజీలు : 10+4 వెల : 6.50



ఆటలో

శ్రీలంకపై భారత్ విజయం

# ఎన్నికలు ఆలస్యం!

## అక్టోబర్‌లో నోటిఫికేషన్ రాకపోవచ్చు



### పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో స్పష్టత

**'జమిలి' ఉన్నా, లేకున్నా మాకే లాభం**

అభ్యర్థుల ప్రకటనతో మరింత సానుకూలత

ఎపిలో చంద్రబాబు అరెస్టుపై స్పందించేదేమీ లేదు

**మీడియాతో మంత్రి కెటిఆర్ చిట్‌చాట్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 12:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ నెలలో నోటిఫికేషన్ రాకపోవచ్చని బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అభిప్రాయపడ్డారు. మరో 6 నెలల తర్వాతే ఎన్నికలు ఉండవచ్చని అంచనా వేశారు. మంగళవారం ప్రగతి భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాటా ్లడారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు రాగా ఆయన తన అంచ నాలను.అభిప్రాయాలను తెలిపారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తర్వాతే దీనిపై స్పష్టత రావొచ్చున్నారు. ఒకవేళ జమిలి ఎన్నికలు వచ్చినా... ఆరు నెలల పాటు తమ ప్రభుత్వమే ఆపదర్భ ప్రభుత్వంగా ఉంటుంది కాబట్టి... మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జమిలీ ఎన్నికలు ఉన్నా లేకపోయినా మాకే లాభం ఉంటుందని, ఇటీవల అభ్యర్థులను ప్రకటించిన తర్వాత మరింత సానుకూలత వ్యక్తమవుతోందన్నారు. 90 స్థానాలకు పైగా గెలుస్తామని, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయి నుంచి వస్తున్న ఫీడ్‌బ్యాక్ సమాచారం ప్రకారం కెసిఆర్ ఈ రాష్ట్రానికి ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. పదిసంవత్సరాలలో ప్రభుత్వం అందించిన ≫2



# 40% ఎంపీలు నేర చరితులే!

వాటిలో 25% కేసులు మరింత తీవ్రం

రాజ్యసభ, లోక్‌సభలో ప్రస్తుత సభ్యులు 763

క్రిమినల్ కేసులున్నవారు 306 మంది

హత్యలు, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు వంటి కేసులున్నవారు 194 మంది

ఎడిఆర్ నివేదికలో వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశంలోని దాదాపు 40 శాతం సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని పోల్ హక్కుల సంస్థ ఎడిఆర్ పేర్కొన్నది. ఈ కేసుల్లో 25 శాతం హత్య, హత్యాయత్నం, అపహరణలు, మహిళలపై నేరాల వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులేనని ఎడిఆర్ ప్రకారం తేటతెల్లం అయింది. లోక్‌సభలేదా రాజ్యసభకు చెందిన ఎంపి సగటుఆస్తుల విలువ 38.33 ≫2

## 17న పబ్లిక్ గార్డెన్స్‌లో సిఎం పతాకావిష్కరణ

**ఏర్పాట్లు సమీక్షించిన సిఎస్**

**హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం కెసిఆర్ ఈనెల 17న ఉదయం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా.బిఆర్ అంబేడకర్ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని సిఎస్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సిఎస్ ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్‌సదుపాయం, శానిటేషన్, భద్రత దితర ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పర్యాటక, సాంస్కృతిక ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్, అదనపు డిజి స్వాతి లక్రా, ఫైర్ సర్వీసుల డిజినాగిరెడ్డి, జిఏడి కార్యదర్శి శేషాద్రి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ హరికృష్ణలు పాల్గొన్నారు.

# సెప్టెంబరు.. 17 మరపురాని రోజు



ఒవైసి అనుమతి ఉంటేనే ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారు

ప్రభుత్వం ఆధికారికంగా వేడుక నిర్వహించాలి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు సెప్టెంబరు 17వ తేదిన ఎన్నటికీ మరిచిపోనటువంటి ముఖ్యమైన రోజు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 1724 నుంచి సెప్టెంబరు 17,1948వ తేది వరకు హైదరాబాద్ సంస్థానాన్ని అసబ్ జాహీలు, నిజాం పాలకులు పాలించారన్నారు. హైదరాబాద్ సంస్థానంలోని నిజాం పాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, త్యాగాలు, బలిదానాలు జరిగాయన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసం కారణంగా సెప్టెంబరు 17న స్వాతంత్ర్యం లభించిందన్నారు. నాడు నిజాం ఆధీనంలో హైదరాబాద్ సంస్థానంలోని 16 జిల్లాలు ఉంటే వాటి నేటి తెలంగాణాకు సంబందించిన ఎనిమిది జిల్లాలు, మహారాష్ట్ర, కర్నాటకలలో మూడు జిల్లాల చొప్పున ఉన్నాయన్నారు. హైదరాబాద్‌ను పాకిస్థాన్‌లో కలిపే కుట్రలు జరిగాయాన్నరు. 1948 నుంచి 1998 వరకు తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందనే విషయాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు చేసిందన్నారు. ఖాశీం రిజ్వీ పాకిస్థాన్‌కు వెళ్లిపోతూ ఎంఐఎం సంస్థను ఓవైసి కుటుంబానికి దారదత్తం చేశాడన్నారు. సెప్టెంబరు 17న చరిత్రను కనుమరుగు చేసేలా కాంగ్రెస్,మజ్లీస్‌లు కుట్రలు చేశారన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాలను ఎందుకు అధికారికంగా జరపడం లేదు? అంటూ ప్రశ్నించారు. ఎంఐఎం పార్టీకి లొంగిపోయి, తెలంగాణ అస్థిత్వాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడుతున్నారని అన్నారు. 2007లో నాటి అధికార కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించిన కెసిఆర్, మరి నేడు ఎందుకు అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునే అధికారం మాకు లేదా అంటూ రెచ్చగొట్టిన కెసిఆర్ నేడు ఎంఐఎంకు దాసోహమయ్యాడని, కారు స్టీరింగ్, బ్రేక్‌లను ఎంఐఎం చేతిలో పెట్టి వాళ్ల మోచేతి నీళ్ల తాగుతూ, ఆ పార్టీ కనుసైగల్లో పనిచేస్తున్నాడన్నారు.సెప్టెంబరు 17చరిత్రను ఈ తరానికి అందించడంలో కాంగ్రెస్ కుట్ర చేస్తే, నేడు కెసిఆర్ కుట్ర చేస్తున్నాడని, నేడు కెసిఆర్‌కు ఎంఐఎంకు లొంగిపోయి విమోచన దినోత్సవ చరిత్రను కనుమరుగు చేస్తున్నాడన్నారు. గత యేడాది సెప్టెంబరు ≫2

# 'గృహ ఖైదు'కు నో



## హైకోర్టులో పిటిషన్‌పై నేడు విచారణ

**విజయవాడ, సెప్టెంబరు12,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ వ్యవహారంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్ట్ట చేసిన తీరు అక్రమని,ఈ కేసుకు ఆధారాలు లేవని ఆయన తరుపు పలువురు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.వీటిపై ≫2

**చంద్రబాబు 'హౌస్ కస్టడీ' డిమాండ్‌కు లభించని కోర్టు అనుమతి**

**సీఆర్పీలో 'గృహ ఖైదు' లేదన్న సిఐడి లాయర్లు**

**ఆయనకు ఇంటికంటే జైల్లోనే ఎక్కువ భద్రతన్న జడ్జి హిమబిందు**

**విజయవాడ,సెప్టెంబరు12, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు గృహఖైదుకు విజయవాడ ఏసీబీ కోర్టు మంగళవారం నిరాకరించింది.ఆ మేరకు న్యాయమూర్తి సాయంత్రం తీర్పును ప్రకటించారు.వయస్సు,ఆరోగ్యం ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని గృహఖైదుకు అనుమతించాలని చంద్రబాబు న్యాయవాదులు వాదనలతో ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందు అనుమతించలేదు.ఆయనకు ఇంటి కంటే జైలు వద్దే భద్రత ఎక్కువ అని భావిస్తున్నట్లు న్యాయవాది హిమబిందు వ్యాఖ్యానించారు.ఎన్ఎస్‌జీ ప్రొటెక్ట్ చేసే ఓ వ్యక్తి ఇంటి వద్ద ఆ స్థాయి భద్రత కల్పించలేమని పెర్కొంటూ హౌస్ రిమాండ్ పిటిషన్ కోర్టు కొట్టివేసింది.ఈ కేసులో హౌస్‌రిమాండ్‌పై దాఖలైన ఫిర్యాదులో పిటిషనర్ వాదనలపై సంతృప్తి చెందలేదని న్యాయమూర్తి స్పష్టం చేసారు. రిమాండ్ రిపోర్టులో దాఖలు చేసిన పత్రాలు ఇవ్వాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు.అరెస్ట్ సమయంలో కాల్ రికార్డులను భద్రపర్చాలని మరో పర్యాయం చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్ధించారు.ఈ విషయంలో న్యాయమూర్తి సానుకూలరీతిలో స్పందించినట్లు సమాచారం.చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు అనుమతించే అంశంపై సోమవారం విజయవాడ ఏసీబీ కోర్టులో తీవ్ర వాద,ప్రతివాదాలు చోటు చేసుకున్నాయి.ఒక దశలో బాబు తరపు న్యాయవాదుల పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసిన పరిస్థితి కుడా నెలకుంది.సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు.చంద్రబాబుకు ఇంట్లో కన్నా జైలులో సెక్యూరిటీ ఉంటుందని కోర్టుకు వివరించారు.ఆయన ఆరోగ్యం బాగానే ఉందని, జైలులో పూర్తి స్ధాయి భద్రత కల్పించామని తెలిపారు.జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోను పోలీస భద్రత ఉన్నట్లు న్యాయస్ధానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.అక్కడి జైలులో 24గంటలు పోలీసులు విధుల్లోనే ఉంటున్నారన్నారు. అత్యవసరపరిస్ధితులు ఎదురైతే వైద్య సదుపాయం కుడా ఏర్పాటు చేసామన్నారు.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీకి కోర్టుకు తెలిపారు.ఆర్ధిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల చంద్రబాబు హౌస్ రిమాండ్ తప్పని సరన్నారు. చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్ లూథ్రా వాదనలు విన్పించారు.చంద్రబాబుకు జైలులో ప్రమాదం ఉందన్నారు, గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సందర్భంలో అలిపిరి దగ్గర ≫2



మంగళవారం ఖమ్మంలో కాంగ్రెస్ సమావేశంలో నాయకుల వాగ్వాదం

# రాష్ట్రానికి 'జ్వరం'..

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. సీజనల్ వ్యాధులు వస్తాయని తెలిసినప్పటికీ వైద్య, ఆరోగ్య శాఖ తగిన ఏర్పాట్లు చేయలేదన విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో వరదలు సైతం సంభవించాయి. వర్షాల నేపథ్యంలో వాతావరణంలో మార్పులు సంభవించాయి. వాతావరణంలో వచ్చిన మార్పులతో సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వాతావరణంలో మార్పుల కారణంగా వైరల్ జ్వరాల సంఖ్య రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతోంది. జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారితో హాస్పిటల్స్ కిటకిటలాడుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో ఉన్న ఫీవర్ ఆసుపత్రిలో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. రోజుకు 1000కిపైగా ఓపీ కేసులు నమోదవుతుంటే వాటిలో 80 శాతానికిపైగా ఫీవర్ కేసులే ఉంటున్నట్టు వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఆగస్టు నెల మొత్తం నమోదైన కేసుల కంటే సెప్టెంబర్‌లో 10 రోజుల్లో నమోద్దైన కేసులే ఎక్కువగా ఉన్నాయి. రానున్న రోజులు జ్వరాల కేసుల మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీటి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అదే తండాలు, ఏజెన్సీల్లో అయితే బాధితుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆదిలాబాద్, ≫2

ఫీవర్ ఆసుపత్రికి క్యూకట్టిన జ్వర పీడితులు

పెరుగుతున్న డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా కేసులు

## స్తంభించిన అంగన్వాడీ కేంద్రాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** టీచర్లు, ఆయాలు చేస్తున్న సమ్మెతో తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాలు స్తంభించాయి. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు పెంపు, రెగ్యులర్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో రెండో రోజుకు చేరింది. దీంతో అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పడ్డాయి. తమ డిమాండ్లు నెరవేర్చేంత వరకూ సమ్మెను విరమించేది లేదని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు స్పష్టం చేస్తున్నారు.

# కాంగ్రెస్ సమావేశం రచ్చ.. రచ్చ!

బిసిలకు సీట్లు కేటాయించాలని డిమాండ్

విహెచ్ ప్రసంగాన్ని అడ్డుకున్న కార్యకర్తలు

వారించిన భట్టి, రేణుక, పార్లమెంట్ అబ్జర్వర్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం రసాభాసగా ముగిసింది. ఈ నెల 17న హైదరాబాద్‌లో జరగనున్న విజయభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం రచ్చరచ్చగా జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో బీసీలకు సీట్లు కేటాయించాలని అన్నారు. దాంతో మరి కొంత మంది కార్యకర్తలు అసలు విహెచ్ ఎవరు ఆయనకు ఖమ్మం జిల్లాతో ఏం సంబంధం, ఇక్కడొచ్చి ఎందుకు రాజకీయం చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున వాగ్వాదానికి దిగారు. అందులో కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు విహెచ్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం గట్టిగా చేశారు. అదే సందర్భంలో రేణుకాచౌదరి వర్గానికి చెందిన శ్రీను తాను కూడా బీసీనేనని అయితే ఇక్కడ ఖమ్మం వచ్చి రాజకీయాలు చేస్తావా అంటూ విహెచ్‌ను ఉద్ధేశించి అతను కూడా ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారితో మరి కొంతమంది గొంతు కలిపారు. విహెచ్ ప్రసంగాన్ని వేదిక వద్దకు వచ్చి మరీ అడ్డుకునే ప్రయత్నం ≫2

# మేడ్చల్ మేనా ఎక్కేదెవరో!



బిఆర్ఎస్ నుంచి మంత్రి మల్లారెడ్డికి టికెట్ ఖరారు

కాంగ్రెస్ నుంచి హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్ యాదవ్ పోటాపోటీ

ఇంకా తేలని బిజెపి అభ్యర్థి

మరికొందరు కొత్తవారు కూడా బరిలోకి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగ అందరి దృష్టికి ఇక మేడ్చల్ నియోజకవర్గంపైనే పడింది. మేడ్చల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయటానికి పలువురు నియోజకవర్గంకు చెందిన నాయకులు ఉత్సాహం చూపుతుండటంతో టికెట్ల విషయంలో పార్టీల శ్రేణుల్లో ఉత్కంఠత కొనసాగుతుంది. అయితే మేడ్చల్ అసెంబ్లీ స్థానం నుంచి పలువురు బిఆర్‌ఎస్ నాయకులు పోటీకి టికెట్ కోసం ఆసక్తి చూపినప్పటికీ బిఆర్‌ఎస్ పార్టీ అధిష్టానం ఇక మేడ్చల్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డికే మరో సారి పోటీ చేయటానికి బిఆర్‌ఎస్ టికెట్ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. దీంతో బిఆర్‌ఎస్ నుంచి టికెట్ ఆశించిన కొందరు నాయకులు పార్టీ అధిష్టానం నిర్ణయంతో ఖంగుతిని చల్లబడ్డారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం మేడ్చల్ టికెట్ కోసం టిపిసిసి సీనియర్ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్)లు కాంగ్రెస్ టికెట్ కోసం విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సన్నిహితుడు బిఆర్‌ఎస్‌లో కొనసాగిన మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ కాంగ్రెస్ పార్టీ వైపున దృష్టి సారించి టికెట్‌ను ఆశిస్తున్నట్లు కూడ ప్రచారం జరుగుతుంది. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి కూడ బిఆర్‌ఎస్ టికెట్ ఆశించినప్పటికీ తిరిగి రెండోసారి మంత్రి మల్లారెడ్డికే బిఆర్‌ఎస్ టికెట్ ఖరారు చేయటంతో ఆయన కూడ పార్టీలో ≫7




రైతుల హక్కులపై మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో రాష్ట్రపతి ముర్మకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న కేంద్ర వ్యవసాయ మంత్రి తోమర్

## మరపురాని రోజు

>> 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని, ఈ యేడాది అమృత్ ఉత్సవాల ముగింపు ఉత్సవాలను పరేడ్‌గ్రౌండ్‌లో అధికారికంగా నిర్వహిస్తామన్నారు. బిజెపి విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామంటే కెసిఆర్ ఉలిక్కిపడి సమైక్యత దినోత్సవాలను నిర్వహిస్తామని ప్రకటించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే సెప్టెంబరు 17 విమోచన ఉత్సవాల్లో ముఖ్యఅతిథి హోం మంత్రి అమిత్‌షా పాల్గొంటారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తామన్నారు. ఓవైసి అనుమతి ఉంటేనే సిఎం కెసిఆర్ సెప్టెంబరు 17న కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు. సమైక్యత దినోత్సవం కాదు, విమోచన దినోత్సవాన్ని తెలంగాణ సర్కార్ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికలు ఆలస్యం!

>> పథకాలు,సంక్షేమ పనులు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలే అద్భుతంగా వివరిస్తున్నారన్నారు. ప్రజలకు చాలా స్పష్టత ఉందని,ప్రతిపక్షాలే ఆయోమయంలో ఉన్నాయన్నారు. కెసిఆర్,బిఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు శ్రీరామరక్ష అని తెలిపారు. ప్రతిపక్షాల తాపత్రయం రెండో స్థానం కోసమేనని, సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వకుంటే మా దగ్గరికి వస్తారని ప్రతిపక్షాలు భావించాయన్నారు. తాను నిర్మించిన నాయకత్వం,పార్టీ నాయకులపైన తనకున్న నమ్మకం మేరకే కెసిఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు ఇచ్చారని, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకొనే ప్రయత్నంలో భాగంగా వన్ నేషన్-వన్ ఎలక్షన్ అని జిమ్మిక్కు చేస్తున్నారని కేంద్రం తీరుపై వ్యాఖ్యానించారు. దేశంలో మోడీని మా పార్టీని విమర్శించినంతగా ఏ ఇతర పార్టీ అయినా విమర్శ చేసిందా? అని ప్రశ్నించారు. మోడీ దేశానికి ఒక డిజాస్టర్ అని వ్యాఖ్యానించారు. జీ20 నిర్వహణ గొప్ప విషయంగా చెప్పుకోవడం ఏంటీ? అది రోటీన్‌గా వచ్చిన అవకాశమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి అవగాహనలో ఉన్నాయని, అందుకే బిజెపిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించరని పేర్కొన్నారు. మా నాయకులపైన దాడులు చేసిన ఈడీ, ఒక్క కాంగ్రెస్ నాయకుడిపైన కూడా చేయలేదని పేర్కొన్నారు. ఏపీలో చంద్రబాబు అరెస్ట్‌పై మాట్లాడటానికి ఏమీ లేదని, పక్క రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలకు మాకు ఎలాంటి సంబంధం లేదని, అది వారి తలనొప్పి అని మాకు సంబంధం లేదన్నారు.

65 ఏళ్లలో ప్రతిపక్షాలు పెట్టిన మెడికల్ కాలేజీలు,కేవలం రెండు మెడికల్ కాలేజీలేనని, కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని, నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదని, నవోదయ పాఠశాల ఇవ్వలేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న అస్థిరత,నాయకత్వ లోపం తెలంగాణలో లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. మా ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రతిపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో వారికే తెలియదన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన సీల్డ్ కవర్లు,వారికి అందించే మూటలు మాత్రమే ప్రతిపక్షాల పరిస్థితి అని తెలిపారు.ముఖ్యమంత్రులను మార్చడానికి మత కల్లోలాలను లేపి మారణహోమం సృష్టించి,మనషులను చంపిన పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. సొంత పార్టీ నాయకులపైననే చెప్పులు విసిరిన పార్టీ కాంగ్రెస్ అని, తెలుగువారి గౌరవం పీవి నరసింహారావు పైననే చెప్పులు విసిరిన ఘనత కాంగ్రెస్‌ది అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ బానిస పార్టీలు జాతీయ పార్టీలు అని,ఆత్మగౌరవం అధికంగా ఉన్న తెలంగాణ ప్రజలు ఈ బానిసత్వ పార్టీలను అంగీకరించరని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు ఢిల్లీ బానిసలు కావాలా? తెలంగాణ బిడ్డ కావాలా ప్రజలు తెల్చుకోవాలని పేర్కొన్నారు. కెవిపి రామచంద్రరావు, షర్మిలలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి తెస్తామని అంటున్నారని, ఇంతటి దుస్థితి కాంగ్రెస్ పార్టీకి పట్టిందన్నారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవి వదిలిపెట్టలేని కిషన్‌రెడ్డి,తెలంగాణ ప్రజల పైన రైఫిల్ తీసుకువెళ్లిన రేవంత్‌రెడ్డి... వీరు తెలంగాణ కోసం ముసుగులో వచ్చారన్నారు. తెలంగాణ వ్యతిరేకతను నరనరాన నింపుకొన్న కిరణ్‌కుమార్‌రెడ్డి... కెవిపి రామచంద్రరావు.. షర్మిల వంటి తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమవుతున్నారని ఆరోపించారు. బహురూపుల వేషాలలో తెలంగాణ పైకి వస్తున్నారని వీరందరితో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.పదేళ్లు సాధించిన అభివృద్దిని,తెలంగాణ వ్యతిరేకుల చేతులలో పెడదామా ప్రజలు తెలుసుకోవాలన్నారు.పైకి కనబడేది కిషన్‌రెడ్డి,అందించేది కిరణ్‌కుమార్‌రెడ్డి, కనబడేది రేవంత్‌రెడ్డి ఆడించేది కెవిపి రామచంద్రరావు అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కొనుగోలు చేసే ప్రయత్నం చేసి ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేసిన కెవిపి రామచంద్రరావు ఈరోజు తెలంగాణవాదిగా చెప్పుకోవడం మా కర్మ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ వాది కాదు,తెలంగాణకు పట్టిన వ్యాధి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒకరైన తెలంగాణ ఉద్యమంలో ఉన్నారా ఒక్కరన్న రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చింది బ్రిటీష్ వారు అని బ్రిటీష్ ప్రధాని రిషి సునక్ అంటే ఎంత దరిద్రంగా ఉంటుందో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది అంటే అంత దరిద్రంగా ఉంటుందని పేర్కొన్నారు. నల్లచట్టాలు తెచ్చిన బిజెపి కావాలా లేదా జీవితాన్ని వెలుగులు నింపిన భారత రాష్ట్ర సమితి సర్కారు కావాలా? అనేది తేల్చుకోవాలని ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంత భావదారిద్ర్యం, లేకితనం కలిగిన ప్రతిపక్షాలతో పోటీ పడాల్సి రావడమే ఈ రాష్ట్రం దురదృష్టం, తెలంగాణకు మోడీ ఒక్క పైసా ఇవ్వకున్నా అటు కాంగ్రెస్ అడగదు, ఇటు బిజెపి అడగదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఎక్కడన్నా రూ.4000 పెన్షన్ ఇస్తుందా? 55 ఏండ్లలో రూ.200దాటి పెన్షన్ ఇవ్వని వారు నాలుగువేలు ఇస్తం అంటే ఎట్లా నమ్ముతారన్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీని సోనియాగాంధీ వచ్చి చెప్పిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పాత చరిత్ర తెలుసునన్నారు. పాలమూరు ప్రాజెక్టుపైన కేసులు వేసి అడ్డంకులు సృష్టించిన పార్టీలు ఈరోజు ప్రాజెక్టు ప్రారంభాన్ని ప్రశ్నిస్తున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి జిల్లాలోని 13,14 లక్షల ఎకరాలకు నీళ్ల ఇచ్చే ఈ ప్రాజెక్టును స్వాగతించాలని పేర్కొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 487474
2nd Prize Rs.7000/- 28848
3rd Prize Rs.3500/-
16848 19881 23772 27264 27411
59643 60758 79657 81242 95078
4th Prize Rs.200/-
0023 0315 1483 1980 5285 5625 5633
6540 6671 8163
5th Prize Rs.100/-
0352 1322 2543 3145 3177 3215 3271
6161 7601 8300
6th Prize Rs.50/-
0032 0921 2808 4736 5918 7266 8526
0143 1003 2869 4779 6011 7328 8696
0326 1138 3164 4860 6014 7590 8731
0414 1301 3430 4900 6114 7597 8800
0491 1501 3481 4927 6177 7629 8865
0547 1539 3502 5111 6257 7732 9340
0558 1575 3670 5150 6261 7942 9365
0572 1833 3790 5194 6315 8010 9708
0585 1999 3797 5427 6326 8080 9807
0603 2159 3945 5451 6632 8200 9980
0625 2208 3964 5482 6712 8272
0720 2539 4061 5530 6795 8273
0806 2692 4105 5537 6825 8346
0837 2755 4304 5555 6977 8379
0903 2796 4706 5620 7245 8506

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 719566
2nd Prize Rs.7000/- 76645
3rd Prize Rs.3500/-
06276 12038 18241 18628 23456
24406 25445 26345 34785 50569
4th Prize Rs.200/-
1651 1841 2183 2352 3095 5595 7071
7601 9137 9284
5th Prize Rs.100/-
1302 3309 3338 3854 5644 5871 6696
7776 8219 9056
6th Prize Rs.50/-
0023 1833 3359 4758 6373 8050 9512
0153 1847 3555 4781 6735 8156 9573
0204 1965 3648 5021 6746 8160 9592
0325 1972 3660 5130 6760 8167 9605
0384 2159 3791 5174 6845 8369 9656
0452 2179 3806 5205 6847 8635 9691
0558 2248 3859 5355 6918 8860 9703
0635 2301 4020 5413 6954 8957 9719
0696 2487 4031 5489 6958 8960 9844
0896 2804 4175 5589 7150 8969 9909
0954 2829 4280 5687 7193 9100
0977 2877 4373 5967 7494 9277
0985 3055 4435 6141 7711 9370
1232 3084 4638 6214 7824 9380
1560 3348 4691 6347 7908 9491

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 151643
2nd Prize Rs.7000/- 66074
3rd Prize Rs.3500/-
23289 34038 34127 42947 46011
51878 76853 85345 89943 98489
4th Prize Rs.200/-
0341 0433 2515 4623 5539 5727 6355
6567 9105 9221
5th Prize Rs.100/-
1077 3001 3091 3944 4802 5794 5804
5990 6821 9895
6th Prize Rs.50/-
0054 1567 3167 4663 6021 7441 8630
0147 1576 3279 4666 6048 7579 8794
0189 1784 3299 4819 6130 7721 9233
0515 1935 3321 4829 6160 7744 9328
0540 2083 3449 4915 6208 7751 9411
0724 2221 3887 5034 6338 7954 9474
0761 2241 3901 5094 6454 8241 9724
0800 2377 4009 5096 6536 8318 9903
0808 2683 4242 5175 6845 8414 9920
1128 2704 4252 5177 6871 8421 9930
1146 2709 4265 5389 6878 8454
1228 2743 4360 5404 6915 8503
1387 2816 4491 5535 6955 8514
1436 2859 4534 5669 7104 8588
1466 3008 4599 5731 7182 8600

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 946140
2nd Prize Rs.7000/- 47099
3rd Prize Rs.3500/-
05824 05831 24985 30083 31715
52147 54949 68056 78661 94981
4th Prize Rs.200/-
0337 1519 3765 4909 5292 5449 7819
8375 8875 9228
5th Prize Rs.100/-
0380 2411 4325 4959 6655 7584 8260
8377 9257 9372
6th Prize Rs.50/-
0064 2452 3976 5102 6181 8196 9417
0249 2674 4048 5129 6254 8248 9499
0358 2771 4132 5137 6255 8472 9508
0446 2915 4207 5206 6358 8936 9513
0888 3341 4274 5207 6662 8980 9526
1008 3387 4376 5234 6936 9060 9688
1048 3589 4380 5280 7098 9194 9715
1340 3599 4389 5343 7244 9215 9779
1528 3684 4417 5366 7624 9226 9805
1531 3761 4702 5452 7728 9244 9872
1978 3768 4829 5524 7868 9245
2180 3784 4855 5562 7934 9308
2320 3796 4970 5681 8005 9333
2374 3800 5015 5917 8068 9354
2400 3945 5049 5984 8192 9363

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 288900
2nd Prize Rs.7000/- 09622
3rd Prize Rs.3500/-
02003 26276 27262 29151 56660
60243 65073 77152 94768 95898
4th Prize Rs.200/-
0780 1099 2838 3136 3396 4045 6597
6661 7127 7464
5th Prize Rs.100/-
0517 0711 2133 2370 2897 3040 3206
4272 4606 9839
6th Prize Rs.50/-
0074 1964 3763 4728 5813 7413 9008
0081 1976 3778 4742 5945 7429 9076
0125 2065 3811 4747 5960 7771 9234
0245 2341 3822 4883 5990 7861 9292
0300 2357 3922 5036 6161 7881 9297
0410 2473 3996 5129 6194 7893 9495
0495 2528 4073 5139 6249 7919 9543
0917 2554 4175 5151 6268 8147 9757
1136 2609 4237 5229 6433 8305 9985
1304 2687 4320 5301 6544 8418 9996
1369 2888 4348 5343 6751 8652
1426 2951 4404 5522 6752 8665
1688 3025 4611 5571 7084 8697
1712 3302 4635 5614 7167 8884
1919 3712 4636 5730 7360 8970

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 479362
2nd Prize Rs.7000/- 20640
3rd Prize Rs.3500/-
10614 19778 20112 37476 41118
45186 57547 59078 69663 93243
4th Prize Rs.200/-
1094 2039 3175 5580 5607 6284 7608
7667 8170 9089
5th Prize Rs.100/-
2011 3110 3214 3405 5948 6369 6502
7399 7877 9311
6th Prize Rs.50/-
0249 1827 3960 5139 6576 7389 9108
0314 1854 4261 5266 6600 7404 9282
0378 1864 4345 5302 6792 8010 9300
0432 1875 4444 5463 6808 8150 9384
0478 2008 4473 5741 6813 8359 9418
0669 2238 4495 5886 6887 8404 9440
0695 2421 4666 5920 6888 8416 9461
0743 2683 4759 5991 6929 8420 9709
1259 3090 4834 5995 7042 8879 9904
1327 3098 4919 6080 7133 8913 9918
1351 3293 4941 6237 7197 8923
1445 3509 5029 6288 7276 8927
1471 3628 5042 6396 7314 8990
1690 3856 5048 6428 7328 9034
1808 3945 5120 6434 7360 9079

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 267806
2nd Prize Rs.7000/- 91417
3rd Prize Rs.3500/-
10885 28366 30712 33084 60723
72112 73785 79874 82852 93049
4th Prize Rs.200/-
1018 3170 4284 4446 4712 5919 8344
8536 8885 9425
5th Prize Rs.100/-
0384 1482 2776 3434 3484 4487 5985
6944 7272 7753
6th Prize Rs.50/-
0057 1561 2901 4473 5324 7421 8848
0478 1592 2916 4518 5732 7602 8857
0479 1686 3091 4544 5801 7744 8951
0555 1751 3111 4577 5941 7764 9110
0625 1797 3209 4591 5945 7825 9270
0655 1900 3370 4603 6434 8007 9660
0951 2058 3389 4631 6802 8033 9679
0980 2101 3610 4836 6880 8161 9810
1044 2163 3659 5042 7027 8288 9816
1094 2381 3854 5090 7040 8391 9900
1173 2425 3940 5143 7085 8437
1174 2471 4102 5145 7171 8473
1200 2745 4333 5244 7332 8488
1290 2752 4342 5281 7366 8608
1451 2760 4407 5307 7394 8615

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 321268
2nd Prize Rs.7000/- 65912
3rd Prize Rs.3500/-
05930 08530 27291 31279 35390
37778 49489 57475 64212 79126
4th Prize Rs.200/-
0770 1023 1166 3169 3823 4921 8973
9358 9370 9385
5th Prize Rs.100/-
0160 4305 4366 5356 5403 5455 8075
8229 8654 9525
6th Prize Rs.50/-
0008 2039 3886 4944 6127 7964 8924
0078 2067 4078 4981 6290 7998 8975
0151 2220 4151 5239 6348 8051 9060
0367 2242 4367 5392 6470 8107 9197
0568 2374 4369 5618 6562 8112 9270
0594 2436 4411 5674 6659 8119 9636
0777 2490 4470 5746 6740 8199 9651
1149 2533 4715 5782 6797 8255 9657
1318 2820 4730 5866 6824 8283 9679
1323 2881 4766 5905 7331 8342 9947
1383 3042 4773 5967 7390 8447
1609 3379 4786 5977 7436 8537
1644 3659 4875 6060 7581 8656
1808 3722 4881 6068 7728 8856
1817 3862 4915 6088 7771 8862

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 836243
2nd Prize Rs.7000/- 24102
3rd Prize Rs.3500/-
18423 20117 32700 36342 45032
61482 71149 82090 92689 99653
4th Prize Rs.200/-
2494 2827 3881 4759 6638 7494 8702
9132 9486 9570
5th Prize Rs.100/-
0082 0729 2466 4195 4506 4911 4954
8761 9782 9973
6th Prize Rs.50/-
0050 1762 3411 4540 6249 7526 8975
0278 1857 3489 4558 6503 7618 8995
0284 1906 3584 4660 6624 7637 9079
0582 1970 3591 4798 6634 7661 9095
0643 2044 3863 4946 6702 7778 9120
0712 2354 3882 5013 6717 7882 9190
0786 2383 3933 5035 6728 7974 9195
0806 2400 4022 5094 6916 7997 9360
1225 2740 4098 5131 6974 8159 9437
1237 2845 4108 5292 7064 8230 9580
1279 2880 4109 5359 7086 8238
1293 2913 4200 5378 7105 8435
1617 2936 4301 5742 7149 8442
1697 3126 4333 5773 7357 8551
1749 3180 4460 5891 7501 8647

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 722124
2nd Prize Rs.7000/- 36307
3rd Prize Rs.3500/-
08236 12536 15078 24153 31298
37570 50987 67582 67815 82022
4th Prize Rs.200/-
0442 1231 1497 1606 3797 6496 6650
6782 7137 7694
5th Prize Rs.100/-
2172 3120 3420 3839 4430 5024 6880
7705 8284 9693
6th Prize Rs.50/-
0029 1463 2822 3958 5238 6942 8992
0351 1533 2878 4190 5368 7300 9034
0355 1557 2972 4206 5620 7488 9071
0466 1582 3027 4275 5643 7609 9093
0535 1762 3037 4279 5844 7625 9298
0571 1796 3084 4523 5853 7746 9399
0596 1900 3239 4712 5863 7747 9456
0820 1903 3266 4863 6133 8098 9639
0950 2005 3357 4870 6195 8300 9648
0978 2047 3455 4938 6245 8339 9841
1156 2136 3648 4952 6468 8502
1169 2364 3662 4954 6609 8613
1205 2591 3740 4975 6643 8679
1210 2714 3790 5175 6745 8700
1297 2774 3957 5212 6762 8715

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 436321
2nd Prize Rs.7000/- 71242
3rd Prize Rs.3500/-
14612 25715 36902 47607 58247
58610 69436 71615 82431 93947
4th Prize Rs.200/-
2140 2290 4292 4300 4840 6613 7619
7689 8184 8290
5th Prize Rs.100/-
0222 0227 1086 1587 2216 8163 8496
9429 9461 9933
6th Prize Rs.50/-
0036 1210 2171 4145 5254 7818 8552
0037 1251 2304 4207 5377 7827 8965
0124 1283 2384 4309 5378 7941 8996
0268 1441 2669 4350 5646 8023 9254
0407 1607 2799 4483 5748 8081 9477
0426 1625 2880 4616 5795 8155 9573
0515 1764 2960 4754 6048 8169 9670
0529 1839 3184 4812 6132 8245 9828
0617 1871 3201 4820 6174 8263 9908
0652 1880 3204 4858 6293 8317 9937
0738 1961 3304 4861 6334 8341
0774 1970 3379 4957 6570 8372
0875 2001 3465 5100 7020 8425
0981 2032 3590 5124 7446 8434
1021 2081 3874 5155 7613 8462

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 135407
2nd Prize Rs.7000/- 79783
3rd Prize Rs.3500/-
13631 24216 35804 46512 57127
68357 79201 81514 92197 92656
4th Prize Rs.200/-
0971 2022 2929 3656 3672 4768 5208
5257 5564 8730
5th Prize Rs.100/-
0306 0619 1893 2138 5940 6807 7610
7984 8132 8392
6th Prize Rs.50/-
0052 1818 2865 4271 6380 7512 8822
0244 1962 2894 4278 6619 7540 8941
0297 2102 2901 4287 6672 7769 8977
0377 2173 3015 4436 6673 7843 9030
0533 2249 3035 4456 6751 8026 9070
0574 2341 3084 4743 6806 8072 9250
0630 2434 3115 4747 6951 8152 9498
0745 2449 3393 4793 7086 8206 9556
0927 2462 3452 5076 7089 8212 9643
0980 2501 3479 5115 7106 8226 9978
1075 2523 3839 5538 7155 8379
1130 2592 4139 5569 7219 8516
1343 2611 4148 5826 7255 8619
1648 2638 4187 6063 7355 8758
1757 2751 4258 6328 7382 8813

# 40% ఎంపీలు నేర చరితులే!

>> కోట్లు, 53 మంది ఎంపిలు అంటే 7 శాతం బిలియనీర్లని ఎడిఆర్ పేర్కొన్నది. లోక్‌సభ, రాజ్యసభలోని మొత్తం 776 స్థానాలకుగాను 763 సిట్టింగ్ ఎంపిలు సమర్పించిన స్వీయ ప్రమాణ పత్రాలను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఇడబ్ల్యు) విశ్లేషించింది. ఎంపిలు గత ఎన్నికల్లో, ఏదైనా తదుపరి ఉప ఎన్నికల్లో వారు పోటీ చేయడానికి ముందు వారు సమర్పించిన అఫిడవిట్ల నుంచి ఈ డేటాను సేకరించారు. ప్రస్తుతం నాలుగు సీట్లు లోక్‌సభ, ఒక స్థానం ఖాళీగా ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోని 4 రాజ్యసభ స్థానాలపై ఎటువంటి నిర్ణయం జరగలేదు. ఇదిలా ఉండగా.. ఒక ఎంపి (లోక్‌సభ), ముగ్గురు రాజ్యసభ ఎంపిల స్వీయ ప్రమాణ పత్రాలు లభించని కారణంగా వారి అఫిడవిట్లను ఎడిఆర్ విశ్లేషించలేదు. 763 మంది సిట్టింగ్ ఎంపిల అఫిడవిట్లను ఎడిఆర్ విశ్లేషించగా వారిలో 40 శాతం అంటే 306 మంది సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. వారిలో 194 మంది సిట్టింగ్ ఎంపిలు అంటే 25 శాతంపై హత్య, హత్యాయత్నం, కిడ్నానిప్, మహిళలపై నేరాల వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎడిఆర్ తెలిపింది.

ఉభయ సభల్లోని ఎంపిల్లో కేరళలోని 29 మందిలో 23 మంది (79శాతం), బీహార్‌లోని 56 మందిలో 41 మంది (73 శాతం), మహారాష్ట్రలోని 65 మందిలో 37 మంది (57శాతం), తెలంగాణలోని 24 మందిలో 13 మంది (54 శాతం), ఢిల్లీలోని 10 మందిలో ఐదుగురు (50 శాతం) ఎన్నికల్లో పోటీ సమయంలో వారు సమర్పించిన స్వీయ ప్రమాణ పత్రాల్లో వారిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తేటతెల్లమయిందని ఎడిఆర్ పేర్కొన్నది. అలాగే.. బీహార్‌లోని 56 మందిలో 28 మంది (50శాతం), తెలంగాణలోని 24 మందిలో 9 మంది (38 శాతం), కేరళలోని 29 మందిలో 10 మంది (34శాతం), మహారాష్ట్రలోని 65 మందిలో 22 మంది (34శాతం), ఉత్తరప్రదేశ్‌లోని 108 మందిలో 37 మంది (34శాతం) సమర్పించిన స్వీయ ప్రమాణ పత్రాలను విశ్లేషించగా వారిపై తీవ్రమైన నేరాలు ఉన్నట్లు వెల్లడైందని ఎడిఆర్ పేర్కొన్నది. ఇదిలా ఉండగా.. బిజెపికి చెందిన 385 మంది ఎంపిల్లో 139 (36శాతం), కాంగ్రెస్ పార్టీకి చెందిన 81 మందిలో 43 మంది (53శాతం), టిఎంసికి చెందిన 36 మందిలో 14 మంది (39శాతం), ఆర్‌జెడి నుంచి ఆరుగురిలో ఐదుగురు (83శాతం), సిపిఎం నుంచి 8 మందిలో ఆరుగురు (75శాతం), ఆప్ నుంచి 11 మందిలో ముగ్గురు (27శాతం), వైఎస్‌ఆర్‌సిపి నుంచి 31 మందిలో 13 మంది (42శాతం), ఎన్‌సిపి నుంచి 8 మందిలో ముగ్గురు (38 శాతం) ఎంపిల్లో వారు సమర్పించిన స్వీయ ప్రమాణ పత్రాల్లో వారిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఎడిఆర్ వెల్లడించింది. ఇకపోతే.. 11 మంది సిట్టింగ్ ఎంపిలపై హత్య కేసులు, 32 మందిపై హత్యాయత్నం కేసులు, 21 మందిపై మహిళలపై నేరాలకు పాల్పడిన కేసులు, 21 మందిలో నలుగురు ఎంపిలపై అత్యాచార కేసులు నమోదైనట్లు ఎడిఆర్ నివేదికలో పేర్కొన్నారు. అలాగే.. ఎంపిల ఆస్తుల విషయానికి వస్తే.. తెలంగాణలోని 24 మంది ఎంపిల్లో సగటున్న ఒక ఎంపికి రూ. 262.26 కోట్ల ఆస్తులు, ఆ తర్వాతి స్థానంలో ఆంధ్రప్రదేశ్‌లోని 36 మందిలో సగటున ఒక్కో ఎంపి ఆస్తులు 150.76 కోట్లు, ఇకపోతే పంజాబ్‌లోని 20మంది ఎంపిల్లో సగటున ఒక్కో ఎంపి ఆస్తులు 88.94 కోట్లుగా తేలింది. 53 మంది బిలియనీర్ ఎంపిల్లో తెలంగాణలో 24 మందిలో ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌లోని 36 మందిలో 9 మంది, ఢిల్లీలోని 10 మందిలో ఇద్దరు, పంజాబ్‌లోని 20 మందిలో నలుగురు, ఉత్తరాఖండ్‌లోని 8 మందిలో ఒక్కరు, మహారాష్ట్రలోని 65 మందిలో ఆరుగురు, కర్ణాటకలోని 39 మందిలో ముగ్గురు బిలియనీరు ఉన్నారు. వీరి ఆస్తులు ఒక్కరివి వంద కోట్లపేమాటే. ఇకపోతే.. తమ ఆస్తులు వంద కోట్లకుపైగా ఉన్నాయని వెల్లడించిన వారిలో.. బిజెపి నుంచి 385 మందిలో 14 మంది, కాంగ్రెస్ నుంచి 81 మందిలో ఆరుగురు, టిఆర్ఎస్ నుంచి 16 మందిలో ఏడుగురు, వైఎస్‌ఆర్‌సిపి నుంచి 31 మందిలో ఏడుగురు, ఆప్ నుంచి 11 మందిలో ముగ్గురు, ఎస్ఎడి నుంచి ఇద్దరిలో ఇద్దరు, ఎఐటిసి నుంచి 36 మందిలో ఒక్కరు ఉన్నారు. మొత్తంగా పరిశీలిస్తే 763 మంది సిట్టింగ్ ఎంపిలకు రూ. 29,251 కోట్ల ఆస్తులు ఉనా న్నయి. బిజెపికి చెందిన 385 ఎంపిల ఆస్తులు రూ. 7,051 కోట్లు, టిఆర్ఎస్‌కు చెందిన 16 మంది ఆస్తులు రూ. 6,136 కోట్లు, వైఎస్‌ఆర్‌సిపి ఎంపిల ఆస్తులు రూ. 4,766 కోట్లు, కాంగ్రెస్‌కు చెందిన 81 మంది ఆస్తులు రూ. 3,169 కోట్లు, ఆప్‌కు చెందిన 11 మంది ఆస్తులు 1,318 కోట్లని ఎడిఆర్ విశ్లేషించింది.

## రాష్ట్రానికి 'జ్వరం'..

>> ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోని కొన్ని మండలాల్లో గత నెల మొత్తంలో నమోదైన కేసుల కంటే ఈ నెల 10 రోజుల్లోనే ఎక్కువగా నమోదైనట్టు అధికారక లెక్కలు చెబుతున్నాయి. ప్రతి 100 మందిలో 15 నుంచి 20 దాకా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. వారిలో శ్వాస సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఒక్క వరంగలన ఎంజీఎం హాస్పిటల్లఓనే 154 మంది జ్వరానికి చికిత్స తీసుకుంటే.. వారిలో 17 మంది డెంగీ బాధితులే ఉన్నారు. కామారెడ్డి ప్రభుత్వం ఆసుపత్రిలో రోజుకు 950 దాకా ఓపీ కేసులు నమోదవుతుండగా.. అందులో 350 నుంచి 400 వరకు జ్వరంతో బాధపడుతున్న వారే ఉన్నారు. ఇక ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెలలో 4621 కేసులు నమోదు కాగా.. వాటిలో అత్యధికంగా మలేరియా కేసులు ఉన్నాయి. తరువాతి స్థానంలో టైఫాయిడ్ కేసులు ఉన్నాయి.



హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలిలో మంగళవారం వరద బాధితులను పరామర్శిస్తున్న ప్రియాంక

# 'గృహ ఖైదు'కు నో

>> మావోయిస్టులు హత్యాయత్నం చేసారన్నారు.ఇప్పటికి తీవ్రవాదుల నుంచి ప్రమాదం పొంచి ఉందన్నారు.అటువంటి శక్తులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నందున పరిస్థితులు చంద్రబాబుకు ప్రతికూలరీతిలో ఉండవచ్చునన్నారు.ఆయుధాలు వాడిన కరుడుగట్టిన నేరస్థులు అదే జైల్లో ఉన్నారన్నారు. చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎస్ఎస్.ఈ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్‌రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూ థ్రా వివరించారు.ఇందుకు గౌతంనవలాఖ కేసును ఉదహరించారు.సీఐడీ న్యాయవాదులు సీఆర్పీసీలో హౌజ్ అరెస్ట్ అనేదే లేదన్నారు.చంద్రబాబు మరో 2 కేసుల్లోను నిందితుడిగా ఉన్నారు.ఇక కోర్టులో చంద్ర బాబు న్యాయవాదుల ప్రవర్తన పట్ల న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో కోర్టు సాధారణ నిర్దేశిత గడువు ముగియడంతో తీర్పు అంశాన్ని నేటి వాయిదా వేసినట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

# హైకోర్టులో పిటిషన్‌పై నేడు విచారణ

>> బుధవారం ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనున్నది.గత ప్రభుత్వ హయంలో అడ్వోకేట్ జనరల్‌గా పని చేసిన.సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.మాజీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును అరెస్ట్ చేసే విషయంలో సీఐడీ నిబంధనలు పాటించలేదని,దూకుడుగా వ్యవహరించిందని దమా ్మలపాటి తన పిటిషన్‌లో ఆరోపించారు.ఆయనను గవర్నరర్ అనుమతి తీసుకోకుండా ఎలా అరెస్ట్ చేస్తారు?. అవినీతి నిరోధక చట్టం సెక్షన్17 ఏ ప్రకారం అనుమతి లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారు? ఈ విధానం సరికాదని దమ్మాలపాటి పిటిషన్‌లో అభిప్రాయపడ్డారు.సీఐడీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.దీనిపై వాదనలు వినిపిస్తామని దమ్మాలపాటి పిటిషన్‌లో తెలిపారు. ఇందుకు సంబంధించి విచారణ వెంటనే జరపాలని,ఆదేశాలు వెల్లడించాలని దమ్మాలపాటి న్యాయవాదిని కోరినట్లు సమాచారం.అత్యావసరంశంగా పిటిషన్‌ను విచారించాల్సిన అవసరంలేదని,ఇందుకు సంబంధించిన విచారణ బుధవారం చేపడతామని హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేసినట్లు సమాచారం.

# కాంగ్రెస్ సమావేశం రచ్చ.. రచ్చ!

>> చేశారు.ఈ సందర్భంగా వేదిక పైనున్న కొందరు నాయకులు వారించే ప్రయత్నం చేసినా పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. అదే సందర్భంలో హాజరైన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల్లో ఏ వర్గం కార్యకర్తలు ఆ వర్గం నాయకునికి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కొంత మంది భట్టికి జై కొట్టగా మరి కొంత మంది రేణుకాచౌదరి నాయకత్వం వర్ధిల్లాలని, మరి కొందరు పొంగులేటి నాయకత్వం వర్ధిల్లాలని, రాయల నాగేశ్వరరావు నాయకత్వ వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేశారు. దీంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రేణుకాచౌదరి కార్యకర్తలను వారించారు. అదే విధంగా పార్లమెంట్ అబ్జర్వర్‌గా వచ్చిన మహమ్మద్ ఆరిఫ్ ఆసిఫ్‌ఖాన్ కూడా కార్యకర్తలను సముదాయించే ప్రయత్నాలు చేశారు.

**ఖమ్మం జిల్లా అంటే రాహుల్‌గాంధీకి ఎంతో అభిమానం : అబ్జర్వర్**

గందరగోళం అనంతరం ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్‌గా వచ్చిన మాజీ మంత్రి మహమ్మద్ ఆరిఫ్ అసిఫ్‌ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం ఇజల్లాలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉందని, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అంటే రాహుల్ గాంధీకి, సోనియాగాంధీకి ఎంతో ఇష్టమని అన్నారు. 17న హైదరాబాద్‌లో జరిగే భారీ విజయభేరీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఇందుకోసం కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ కోసం ఆది నుంచి కష్టపడి పనిచేసే కార్యకర్తలను పార్టీ విస్మరించబోదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వసునతలందని, కాంగ్రెస్ పట్ల ప్రజలకు అభిమానం పెరిగిన సందర్భంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పేర్కొన్నారు.పోలింగ్ బూత్ స్థాయి నుంచి కార్యకర్తలంతా పనిచేయాలని, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ తరుణంలో వర్గాలుగా విడిపోయి పనిచేస్తే నష్టం జరుగుతుందని, అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నందున పార్టీ కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు.

## వారం - వర్జ్యం

13-9-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
చతుర్దశి తె.4.49; మఖ రా.2.01
వర్జ్యం మ.12.31-2.19
దుర్ముహూర్తం ఉ.11.39-12.27
శుభ సమయం: లేదు
రాహుకాలం: మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** మానసిక వత్తిడి నుంచి బయట పడతారు. కాలం అనుకూలంగా గడుస్తున్నట్లు భావిస్తారు. వాహన యోగం.

**వృషభం:** కొత్తవారితో పరిచయాలు స్నేహానికి దారి తీస్తాయి. మీ ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**మిథునం:** వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిస్తారు. వస్తు భద్రత పట్ల అప్రమత్తత అవసరం.

**కర్కాటకం:** ఆంతరంగిక భయాన్ని కలిగి ఉంటారు. మాట తీరులో స్వల్పమైన మార్పులు చేసుకుంటే లాభపడతారు.

**సింహం:** కష్టించి పని చేస్తారు. అంచనాలు నిజమవుతాయి. రుణాలు చేస్తారు. చురుకుగా పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** మనీ రొటేషన్ పట్ల ఆకర్షితులవుతారు. గృహం/వాహనం కొనుగోలు చేస్తారు.

**తుల:** ఆర్థికంగా స్వల్ప ఒడిదుడుకులు ఉంటాయి. ఆరోగ్యం నలతగా ఉంటుంది. ఉత్సాహం నశిస్తుంది.

**వృశ్చికం:** స్థిరాస్తి వ్యవహారాలకు ప్రాముఖ్యతనిస్తారు. కుటుంబ విషయాల పట్ల దృష్టి సారిస్తారు.

**ధనుస్సు:** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు.

**మకరం:** చేజారిపోయాయి అనుకున్న అవకాశాలు తిరిగి లభిస్తాయి. ఖర్చులు అధికం. చోర భయం పొంచి వుంది.

**కుంభం:** విలక్షణమైన శైలిని కనబరుస్తారు. చర్చలు, సంప్రదింపులు సాగిస్తారు. ధన సహాయం అందుతుంది.

**మీనం:** బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.టీం స్పిరిట్‌తో టీం వర్క్ పూర్తి చేస్తారు.ఉద్యోగులకు సానుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మేఘా సంస్థకు పివి రమేష్ రాజీనామా



**హైదరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మేఘా ఇంజనీరింగ్ సంస్థ నుంచి బాధ్యతల నుంచి తాను తప్పుకున్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పివి రమేష్ ట్విటర్ ద్వారా తెలిపారు. రాజీనామా లేఖను కూడా ట్విట్టర్‌లో పోస్టు చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను రాజీనామా చేసినట్లు వివరించారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంటు కేసులో సిఐడి దర్యాప్తును తప్పుపట్టిన రమేష్ ప్రస్తుతం మేఘా సంస్థ నుంచి తప్పుకున్నారు. మరోవైపు మేఘా సంస్థ తనను రాజీనామా చేయాలని కోరినట్లు సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన అన్నారు. తనను రాజీనామా చేయాలని ఎవ్వరూ కోరలేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ తప్పు చేయలేదని, ఆ దేవుడే దిగివచ్చినా తప్పు చేసేది లేదని ఆయన చెప్పారు. తన జీవితం మొత్తం ప్రజాసేవ కోసమే పనిచేశానని, నిరంతరాయంగా, నిస్సందేహంగా ప్రజలకు సేవలందించానని ఆయన అన్నారు. జీవితంలో ఏ క్షణంలో కూడా ఒత్తిళ్లకు లొంగలేదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యాపార ఒత్తిళ్లకు అతీతంగా పనిచేశానని ఆయన పేర్కొన్నారు. విస్తృత ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాలన్నదే నా మనస్సాక్షి దానికి విరుద్ధంగా ఆ దేవుడు కూడా తనను ప్రభావితం చేయలేడని రమేష్ పేర్కొన్నారు.

# ప్రజల సౌకర్యార్థమే హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లాకోర్టు

## పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలంటే కోర్టుల సంఖ్య పెంచాలి

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు తమ కేసుల కొరకు జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి పడుతున్న అనేక వ్యయప్రయాసలను దృష్టిలో పెట్టుకొని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యుల విజ్ఞప్తి మేరకు హుజూర్‌నగర్‌కు జిల్లా అదనపు న్యాయస్థానాన్ని మంజూరు చేసి పర్చువల్‌గా ప్రారంభించామని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్ అదనపు జిల్లా కోర్టును పర్చువల్‌గా ప్రారంభించి ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి కోర్టుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇక్కడ జిల్లా కోర్టు ప్రారంభమైనందున ఈ ప్రాంత వాసులకు ఈ కోర్టు చాలా సౌకర్యంగా ఉండటమే గాక సత్వర న్యాయం లభించడానికి మార్గం సులభతం మైందన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ లక్ష్మణ్, సూర్యపేట పోర్టు ఫోలియో జడ్జి శ్రీమతి జస్టిస్ శ్రీసుధా, జస్టిస్ సృజన తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ న్యాయస్థానం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని భౌతికంగా ఆవిష్కరించి రిబ్బన్ కట్‌చేసి కోర్టును ప్రారంభించారు. వేదపండితులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి కోర్టుహాల్‌ను, ఛాంబర్‌ను ప్రారంభింపజేసి మంత్రోచ్చారణలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని అదనపు జిల్లా న్యాయపీఠంపై కూర్చొబెట్టగా ఆయన కేసుల విచారణను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్‌కు అదనపు జిల్లాకోర్టును మంజూరి చేయించడంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి చేసిన కృషి వర్ణనాతీతమన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరాదే బాధ్యతలు స్వీకరించిన తర్వాత అదనపు జిల్లా కోర్టు ప్రారంభోత్సవం హుజూర్‌నగర్ జిల్లా న్యాయస్థానమే కావడం ఈ ప్రాంత వాసులకు సంతోషదాయకమన్నారు. హుజూర్‌నగర్‌లో అదనపు జిల్లా న్యాయస్థానం ప్రారంభం కావడం మూలంగా ఈ ప్రాంత 7 మండలాల ప్రజల ముంగిళ్లకు న్యాయసేవలు చేరినట్లయిందన్నారు. ఇటీవల జరిగిన లోక్ అదాలత్ విజయవంతానికి ఇక్కడి న్యాయవాదులు చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు. జిల్లావ్యాప్తంగా 10వేల కేసులు రాజీ అవుతాయని భావించగా అందుకు భిన్నంగా 18వేల కేసులు పరిష్కరింపజేసి రాష్ట్రస్థాయిలో 7వస్థానంలో నిలిచామన్నారు. జూనియర్ న్యాయవాదులు నిరంతర విద్యార్థిగా న్యాయశాస్త్ర గ్రంధాలను చదువుతూ వృత్తిలో నైపుణ్యం పెంచుకొని కక్షిదారులకు మంచి సేవలు అందించాలని కోరారు. ప్రజలకు న్యాయ వ్యవస్థ పట్ల ఎంతో అభిమానం, ప్రేమ, నమ్మకం, విశ్వాసం, వినయం, విధేయతలు ఉన్నాయని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి సత్వర న్యాయం అందించడానికి న్యాయవాదులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో నమ్మకం ఉన్న ఏకైక వ్యవస్థ న్యాయ వ్యవస్థ అని, అట్టి న్యాయవ్యవస్థలో మనం పని చేయడం మన అదృష్టం అన్నారు. కోదాడ పట్టణంలో నాలుగు కోర్టుల భవన నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ చేస్తామన్నారు. అలాగే తుంగతుర్తిలో కోర్టు భవన నిర్మాణానికి కూడా త్వరలోనే భూమి పూజ చేస్తామని దానికి సంబంధించిన ప్రయత్నాలు ముమ్మరం చేశామని తెలిపారు. ముందుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి స్వాగత ఉపన్యాసం చేయగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లు మాట్లాడారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిని గజమాల, శాలువాలు, పూలదండలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్‌ల ప్రతినిధులకు ఈ సందర్భంగా మెమోంటోలు అందజేశారు. పోలీసులు చేసిన గౌరవ వందనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి స్వీకరించారు. అనంతరం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశానికి విచ్చేసి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని బోకే, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్‌పి రాజేంద్ర ప్రసాద్, అడిషనల్ ఎస్‌పి మేక శ్రీనివాసరావు, డిఎస్‌పి ప్రకాశ్, సిఐ రామలింగారెడ్డి, ఏడు మండలాల ఎస్‌ఐలు, న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, కొణిజేటి వేణు, చింతలపూడి సుదాకర్, నట్టె సత్యనారాయణ, ఏజిపిలు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, అంబటి శ్రీనివాసరెడ్డి, చనగాని యాదగిరి, కమతం నాగార్జున, కుక్కడపు బాలకృష్ణ, జక్కుల వీరయ్య, నాగేష్ రాదోడ్, క్రాంతికుమార్, మహిళ న్యాయవాదులు ప్రదీప్తి, రమాదేవి, రేణుక, దీపిక, బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల నాగేశ్వరరావు, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, గూడెపు శ్రీనివాస్, డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి పాల్గొన్నారు. హుజూర్‌నగర్, కోదాడ, సూర్యపేట, తుంగతుర్తి, ఆలేరు, భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, నకిరెకల్, నల్లగొండ, దేవరకొండ, నిడమనూర్, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎపి ఎసిబి కోర్టు జడ్జికి ప్రత్యేక భద్రత



న్యాయమూర్తి హిమబిందువు

**విజయవాడ,సెప్టెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌స్కామ్ లో నిందితుడిగా ఉన్న ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్ర బాబుకు జైలు రిమాండ్ విధించిన విజయ వాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందువుకు ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పించింది. 4 ప్లస్ 1 ఎస్కార్ట్‌తో భద్రత కల్పించినట్లు కీలక సమాచారం. చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆయనను ఆదివారం విజయవాడ ఏసీబీ కోర్టుకు హాజరు పరిచారు. చంద్రబాబు తరుపున ఢిల్లీ సుప్రీంకోర్టు న్యాయవాది, ఆయనకు సహాయకులుగా పలు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో వాధించారు. ఈ కేసులో ఆయనపై ఆపాదించిన కొన్ని సెక్షన్లు వర్తించవని ఆయన రిమాండ్ ఇవ్వరాదని వాధించారు. సీఐడీ తరపున ఏఏజీ చంద్రబాబు రిమాండ్‌కు అర్హమైన నేరం చేసారని వాధించారు. దాదాపు 8గంటలకుపైగా జరిగిన వాదనలు అనంతరం న్యాయమూర్తి హిమబిందువు నిందితుడు చంద్రబాబును రాజమహేంద్రవరం జైలు రిమాండ్‌కు ఆదేశించారు. ఆ మేరకు ఆయన జైలు ఖైదుకు వెళ్ళిపోయారు. అయితే ఆయనను గృహఖైదుకు అనుమతించాలని చంద్రబాబు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేసారు. సీఐడీ తరపు న్యాయవాదులు చంద్రబాబు న్యాయవాదుల నడుమ ఈ విషయంలోను తీవ్ర వాదన, ప్రతివాదనలు జరిగాయి. ఈ అంశంపై తీర్పును నేటి వాయిదా వేసిన న్యాయమూర్తి హిమబిందువు బాబు గృహ ఖైదుకు అనుమతించలేదు. దీంతో ఏసీబీ కోర్టు వెలుపల సున్నిత పరిస్థితులున్నట్లు సమాచారం అందుకున్న పోలీసు యంత్రాంగం న్యాయమూర్తికి ప్రత్యేక భద్రత కల్పించింది.

# తలతో ఫుట్‌బాల్ ఆడుతా అన్నోడికి కేబినెట్‌లో చోటు!

## హోంమంత్రిని, పద్మాదేవేందర్‌ను బానిసలుగా చూసే సిఎం

## రాజకీయానుభవంలేని మంత్రి కెటిఆర్

## మీడియాతో కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిట్‌చాట్



మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తలతో ఫుట్‌బాల్ ఆడుతా అని అన్నోడికి మీ తండ్రి క్యాబినెట్‌లో చోటు కల్పించాడు, తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీని, పద్మాదేవందర్‌రెడ్డిని కెసిఆర్ బానిసలుగా చూస్తున్నారని, కెటిఆర్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాని కలిసిసన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసు ఆగిపోయిందని బానిస పార్టీ ఎవరిదో తెలుస్తుందని కాంగ్రెస్ ఎంపీ కొమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా విరుచుకపడినాడు. మంగళ వారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ చిట్‌చాట్‌పై స్పందించారు. హోంమంత్రి మహమూద్ అలీ దట్టిలు కట్టడానికి తప్ప దేనికి పనికిరాని వాడిగా చేశారు, కెటిఆర్‌కు రాజకీయానుభవం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎవడిది బానిసపార్టీ మా చెల్లిని అరెస్టు చేయకండి ఎన్నికలు ఎప్పుడైనా పెట్టుకోండని అమిత్‌షా వద్ద చేతులు నులుపుకుంటూ అన్నోడిది బానిస పార్టీ అని దుయ్యబట్టారు కెసిఆర్‌ను బండబూతులు తిట్టిన తెలంగాణ ద్రోహులు దానం నాగేందర్, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌ని మీ పార్టీ నుంచి తొలగించండి అని ఆయన డిమాండ్ చేశారు. శ్రీనివాస్ యాదవ్‌ను క్యాబినెట్ నుంచి తొలగించే దమ్ము వుందా అని సవాల్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ పాత్ర ఒక్క శాతం మాత్రమే వుందని చరిత్రను వివరించారు. మేం తెలంగాణ ఉద్యమం చేసినపుడు కెటిఆర్ అమెరికాలో వున్నడు. మీ తండ్రి చంద్రబాబు క్యాబినెట్లో వున్నడు. చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వకపోవడంతో కెసిఆర్ తెలుగుదేశం నుంచి బయటికి వచ్చి పార్టీ పెట్టాడని గుర్తు చేశారు. రాజశేఖర్‌రెడ్డిని వ్యతిరేకించి మేం తెలంగాణకోసం పొట్లాడితే కెసిఆర్ ముఖ్యమంత్రి అయిండు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక అసెంబ్లీలో మాట్లాడిన మాటల రికార్డులనడు కెటిఆర్ వినాలి. సోనియాగాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని కెసిఆర్ అన్నాడు. సోనియాగాంధీ పాత్రలేదని కెటిఆర్ అనడం ఆయన స్థాయికి తగదు అని వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ యుతవ బలిదానం చేసు కుంటే సోనియాగాంధీ చలించిపోయారని అందుకే ఇచ్చారని ఆయన అన్నారు. సోనియాగాంధీపై కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం కెసిఆర్‌కు తగదు. కాంగ్రెస్ హయాంలో ఒకట తేదిననే పింఛన్లు వచ్చేవని ఆయన గుర్తుచేశారు. బిఆర్ఎస్ ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టారో వివరం చాలని ఆయన కోరారు. ఎన్నికల వస్తున్నాయని సగం కూడా నిర్మాణం పూర్తి కాని పాలమూరు ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారని ఎద్దేవా చేశారు. దానం నాగేందర్ కర్రపట్టుకొని తెలంగాణ ఉద్యమకారులను కొట్టారు. కెసిఆర్‌నడు తలసాని శ్రీనివాస్ తిట్టారు తరువాత మంత్రి అయిండు. తెలంగాణ ద్రోహులను నీ పార్టీ లో పెట్టుకొని ఏం మాట్లాడుతున్నావ్ కెటిఆర్ ? పార్లమెంట్ లో కెసిఆర్ ఒక్కసారైనా తెలంగాణకోసం మాట్లాడినారా? తెలంగాణ క్యాబినెట్‌లో చాలా మంది తెలంగాణ ఉద్యమానికి సంబంధంలేని వాళ్లే ఉన్నారు. సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేదే కాదు. తెలంగాణ ఏర్పాటులో సోనియగాంధీ పాత్ర లేకపోతే ఎందుకు మీ కుటుంబం గ్రూప్ ఫోటో దిగిందని ఆయన ప్రశ్నించారు. హోంమంత్రి మహమూద్ అలీ, పద్మ దేవేందర్‌రెడ్డిని బానిసలుగా చూస్తున్నారు. మంత్రులకు కూడా అపాయింటమెంట్ ముఖ్య మంత్రి కెసిఆర్ ఇవ్వరు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చు అదే బిఆర్ఎస్‌లో తరువాత కెటిఆర్, ఆ తరువాత హిమాన్షరావ్ ముఖ్యమంత్రి అవుతాడు. మా చెల్లిని అరెస్టుచేయకండి ఎన్ని కలు ఎపుడైనా పెట్టుకోండని కెటిఆర్ అమిత్‌షాత చెప్పివచ్చిండు. కెసిఆర్ దళితముఖ్యమంత్రి , మూడు ఎకరాల డిక్లరేషన్ ఏమైంది అని ప్రశ్నించారు. దళితబంధు బిసిబంధు అక్రమాలపై కోర్టుకు వెళ్తున్నాను అని కొమటిరెడ్డి తెలిపారు. కెసిఆర్ 115 మంది అభ్యర్థులను ప్రకటించి ఒక్కోనియోజ కవర్గంకు 10 కోట్లు రూపాయలు డబ్బులు ఇచ్చి పంపారని ఆరోపించారు. కెటిఆర్‌కు కొంత నాలెడ్జ్ ఉందని అనుకున్నా కానీ అది లేదని నేటి చిట్‌చాట్‌తో తేలింది.

**విజయవాడ,సెప్టెంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలకు కుడా ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్ధానంఅరెస్ట్ వారెంట్ జారీ చేసింది. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోరుతూ విజయవాడ బస్టాండ్ ఎదుట ధర్నా నేతలు జారీ చేసారు. దీనిపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసారు. ఇదే చేసారు. ఇదే కేసులో ఈ రోజు విజయవాడలోని ప్రత్యే ప్రతినిధులు ప్రత్యేక కోర్టు అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. వైకాంగ్రెస్ పార్టీ నేతలు కొడాలి నాని, కొలసు పార్ధసారధి, అడపా శేషులతో పాటు

## కొడాలి నాని, పార్థసారథి, వంగవీటి రాధకు నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్లు

ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో ఉన్న వంగవీటి రాధాకు కుడా అరెస్ట్ వారెంట్ జారీ అయింది. కొడాలి నానిపై జారీ చేసిన అరెస్ట్ వారెంట్ ఈ ఏడాది జనవరి 5 నుంచి పెండింగ్‌లో ఉంది. వాయిదాలకు కొడాలి నాని రాక పోవడంపై విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కాంగ్రెస్‌వైపు మైనార్టీల మద్దతు

## మైనార్టీ డిక్లరేషన్ కోసం మూడు వందల ప్రతిపాదనలు

## మహ్మద్ షబ్బీర్ అలీ

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపి విభజన రాజకీయాలను తిరస్కరిస్తూ మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నారని టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటి కన్వీనర్ మైనార్టీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ మహ్మద్‌షబ్బీర్ అలీ అన్నారు. హైదారాబాద్ గాంధీ భవన్‌లో మంగళవారం మైనార్టీ డిక్లరేషన్ ముసాయిదా తయారిని టిపిసిసి సీనియర్ నేత వైస్‌ప్రెసిడెంట్ జాఫర్ జావీద్‌తో కలిసి షబ్బీర్ సమావేశంలోసమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12కి పైగా ప్రముఖ ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతస్తులు వారి డిమాండ్లు సమర్పించారు. బౌద్ధం, జైనం పార్సీ వంటి మతాలనుంచి కూడా 300కు పైగా సూచనలు అందాయని వాటిని సమీక్షల చేసి వాటి అమలుకు ఆచరణయోగ్యతను కూడా పరిశీలిస్తామని షబ్బీర్ అన్నారు. ముస్లిం నుంచి 89 డిమాండ్, క్రిస్టియన్స్‌నుంచి 30 డిమాండ్లు, ఇతర మతాలనుంచి వారి ధార్మిక సంస్థల నుంచి మిగితాడిమాండ్ వచ్చాయని అన్నారు, ఇవి కాకుండా లౌకిక విలువలు కలిగిన మేధావులు కూడా సూచనలు చేశారు అవి కూడా కలిపితే సుమారు 400 సూచనలు మైనార్టీల ఆర్థిక సమాజిక అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రతిపాదనలు మా వద్ద వున్నాయని షబ్బీర్ తెలిపారు. మైనార్టీల సాధికారత, విద్య, మహిళా స్వావలంభన, మొదలైన కీలక అంశాలపై వచ్చినసూచనలు అధ్యయనం చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ మూడోవారం మైనార్టీల తో సమావేశం కూడా నిర్వహిస్తామని జావీద్ తెలిపారు. 14శాతం వున్న మైనార్టీలను బిఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని ఆయన అన్నారు. ముస్లిం, సిక్కుక్రిస్టియన్, జైన్‌బౌద్ధం అన్ని మతాల ప్రజల సమగ్ర అభివృద్ధికి మా డిక్లరేషన్ మార్గదర్శిగా వుంటుందని ఆయన చెప్పారు.

# ఎట్టకేలకు ట్రైటెండ్ చక్కెర ఫ్యాక్టరీ క్రషింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మూతపడిన రాష్ట్రంలోని జహీరాబాద్‌లోని ట్రైటెండ్ చక్కెర ఫ్యాక్టరీ ఎట్టకేలకు ఈ క్రషింగ్ సీజన్ నుండి తిరిగి ప్రారంభం కానుంది. నవంబరు 10వ తేదీ నుండి చెరకు క్రషింగ్‌ను ప్రారంభించనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. రైతులకు చెల్లించాల్సిన 9 కోట్ల రూపాయల బకాయిలు ఈ నెలాఖరు నాటికి చెల్లించేందుకు ఫ్యాక్టరీ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఇంకా ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు 1.50 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు కార్మికులతో ఫ్యాక్టరీ ఎండి రామనాథ్, యాజమాన్యం ప్రతినిధి కిజరియా పైలతో కార్మికులకు మధ్య ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా 15వ తేదీన ఫ్యాక్టరీ ప్రకటించిన లాకౌట్‌ను ఎత్తివేసి పనులు ప్రారంభించనున్నారు. రైతులకు చెల్లించాల్సిన 9 కోట్ల రూపాయల మేర బకాయిలు రెండు వారాల్లో చెల్లింపులు పూర్తి చేసి క్రషింగ్ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. అలాగే కరెంటు సరఫరా పునరుద్ధరించే పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. కాగా గత సంవత్సరం 2.5 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ జరిగింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

## తెలుగు రాష్ట్రాల్లో 15 వరకూ వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితులను బట్టి తాజాగా వాతావరణ శాఖ, తుపాను హెచ్చరికల కేంద్రం తెలుగు రాష్ట్రాలకు పలు కండిషన్లను జారీ చేసింది. ప్రధానంగా ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 15వ తేదీ వరకూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఈ ఆవర్తన ప్రభావంతో రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది. తెలంగాణలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడేందుకు వీలుందని స్పష్టం చేసింది.

పలు చోట్ల ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, బాపట్ల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, పార్వతీపురం, అల్లూరి, ప్రకాశం, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

మిగిలి చోట్ల తేలికపాటి వర్షంతో పాటుగా, అక్కడక్కడా పిడుగులు కూడా పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. మరోపక్క బంగాళాఖాతంలో మారిన వాతావరణ పరిస్థితుల నేపధ్యంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. తీరం వెంబడి గంటకు 45 నుండి 55 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 15వ తేదీ వరకూ ఈ సూచనలు పాటించాలని సూచించింది.

# పాదచారుల భద్రత కోసం

# నగరంలో పెలికాన్ సిగ్నల్స్ పెంచేందుకు చర్యలు

## జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** పాదచారుల భద్రత కోసం నగరంలో పలికాన్ సిగ్నల్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు మంగళ వారం ఈఎన్‌సి, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి, పోలీసు శాఖ సమన్వయంతో నగరంలో ఎటిఎస్‌సి, పెలికాన్ సిగ్నల్ మొత్తం 404 ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. అందులో 169 పాత సిగ్నల్, 113 కొత్త ఏటిఎస్ సిస్టం ద్వారా మొత్తం 282 సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు, పాదచారుల భద్రత కోసం 78 పెలికాన్ సిగ్నల్ ఏర్పాటు చేసినట్లు, పెరిగిన ట్రాఫిక్ సమస్య వలన పాదచారులకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పెలికాన్ సిగ్నల్ ఏర్పాటుచేయాలని పోలీసు ట్రాఫిక్ అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. నగరంలో ఏర్పాటు చేసిన 404 సిగ్నల్‌ను 57 కారిడార్లలో ఏర్పాటుచేశారు. నాన్ కారిడార్‌లో గల 44 సిగ్నల్‌ను ఆధునీకరించి కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ఎటిఎస్‌సి సిగ్నల్ వ్యవస్థ మరెక్కడా లేదని, దీని ద్వారా నగరంలో ఎటిఎస్‌సి సిగ్నల్ ద్వారా 20 నుంచి 30శాతం వరకు ప్రయాణం సమయం ఆదా అవుతుందన్నారు. ఈ సమావేశంలో ఈఎస్‌సి జియాఉద్దిన్, ఎలక్ట్రిసిటీ, ఎస్ శ్రీనివాస్, ఈఈ మమత, ట్రాఫిక్ సిగ్నల్ నిర్వహిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం మండల అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో మహేశ్వరం ఎంపిపి రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి చేరినారు. అదే విధంగా మక్తల్ నుంచి మాజీ ఎంపిపిలు హనుమంతు, శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రాజు, ఉపసర్పంచ్‌లు వెంకటేశ్‌గౌడ్, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డిలు కాంగ్రెస్‌లో చేరినారు.

# ఫోక్సో కేసులో ఐదుగురికి 20 యేళ్ల జైలు, జరిమానా

**కారేపల్లి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన యువకుడితో పాటు మరో నలుగురికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 25వేల జరిమానా విధిస్తూ 1వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి కె ఉమాదేవి మంగళవారం తీర్పు వెలువరించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం, భల్లూనగర్ గ్రామానికి చెందిన బాణోత్ లక్ష్మణ్(19) ఇంటి పక్కన ఉన్న 15 ఏళ్ల చిన్నారిపై కన్నేశాడు. ఇంటి నుండి ఎత్తుకెళ్లి బాలికపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనకు సంబంధించి కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో 2021 ఫిబ్రవరి 1న బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో మొత్తం ఐదుగురు నిందితుల పాత్ర ఉండడంతో పకడ్బందీగా సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు.

కేసు రుజువు కావడంతో 1వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్జు జడ్జి జైలు శిక్ష, జరిమానా విధించారు. ఏ1 బాణోత్ లక్ష్మణ్(19) భల్లు నగర్ తండా, కారేపల్లి మండలం, ఏ2 బాణోత్ శ్రీను(43) భల్లూనగర్ తండా, కారేపల్లి మండలం, ఏ3 బాణోత్ సరోజ(40) భల్లూనగర్ తండా, ఏ4 తేజావత్ దేవి(32) సారపాక గ్రామం, బూర్గంపాడు మండలం, ఏ5 అజ్మీరా లక్ష్మి(35), ఖానాపురం హవేలి, ఖమ్మం అర్బన్ మండలంగా నిర్ధారించారు. నిందితులకు శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వరరావు, ఇన్వెస్టిగేషన్ అధికారి ఎస్సై పి సురేష్, సీఐ బి శ్రీనివాసులు, ఎస్సై వి భద్రు నాయక్, హెచ్‌సీ కె మోహన్‌రావు, సీడీఓ టి వెంకటేశ్వరరావు, లీగల్ సపోర్ట్ ఆఫీసర్ ఎం ఉమారాణి, కోర్ట్ హోంగార్డు ఎమ్‌డీ యాకూబ్‌ను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ అభినందించారు.

## ప్రభుత్వ నిజామియా ఆసుపత్రి అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రుల

# అప్‌గ్రేడేషన్, మరమ్మతులకు రూ. 240 కోట్ల నిధులు మంజూరు

## ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసి



శాసన సభాపక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలోని ప్రభుత్వ ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్, మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 240 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర శాసన సభ పక్ష నాయకులు, చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులతో జరిగిన సమావేశం అనంతరం అక్బరుద్దీన్ ఓవైసీ వివరాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్ సమీపంలోని ప్రభుత్వ నిజామియా టిబ్బి కళాశాల, నిజామియా ఆసుపత్రి అభివృద్ధి కోసం 87.5 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులలో వారసత్వ నిర్మాణాల పునరుద్దరణ, మరమ్మతులు, పునరుద్ధరణకు 9.5 కోట్ల రూపాయలు, హెరిటేజ్ నిర్మాణం చుట్టూ కొత్త మల్టీ లెవెల్ పార్కింగ్ ప్రాంతంలో ఎ,బి,సి,డిలు నాలుగు కొత్త బ్లాక్‌ల నిర్మాణానికి 78 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఆయన వెల్లడించారు.

పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని కామాటిపురలో 100 పడకల కొత్త ఆసుపత్రి నిర్మాణానికి 42 కోట్లు రూపాయలు, మలక్‌పేట్ నియోజకవర్గం డబీర్‌పురలో 6043 చదరపు గజాల విస్తీర్ణంలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి 42 కోట్లు రూపాయలు, యాకుత్‌పుర నియోజకవర్గం ఎస్ఆర్‌టి కాలనీలో 50 పడకల కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణానికి 21 కోట్ల రూపాయలు, అతే విధంగా చాంద్రాయణగట్టు నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడలో 100 పడకల అర్బన్ హెల్త్ సెంటర్ అప్‌గ్రేడేషన్ కోసం 45 కోట్ల రూపాయలు, బార్కాస్‌లోని కమ్యూనిటిహాల్ హెల్త్ సెంటర్ అదరపు అంతస్తు భవనం నిర్మాణం, ప్రస్తుత భవనం పునరుద్దరణ కోపం 11 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. పాతబస్తీలో హెల్త్ అండ్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయటంతో పాటు ఆసుపత్రులను అప్‌గ్రేడేషన్ చేయటానికి 240 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు అక్బరుద్దీన్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
మిషన్ భగీరథ సర్కిల్ :: భువనగిరి
టెండరు నోటీసు
e-NIT NO.1/T4/MB సర్కిల్/భువనగిరి/2023-24 తేదీ:11.09.2023 1 వ పిలుపు.
1. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి (మం.) ZPHS బొల్లేపల్లికు మౌలిక సదుపాయాలు మరియు మరమ్మతులు ఏర్పాటు. ECV: 92.18 లక్షలు. తదుపరి వివరాలు:15.09.2023 నుండి 23.09.2023 ఉదయం 11.00 గం.ల వరకు http://tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, భువనగిరి.
DIPR.No.1616-DP/CL/Advt/1/2023-24 తేదీ: 12.09.2023

వార్త

మానవాళికి అద్భుతాలపై గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.

-డేవిడ్ హ్యూమ్

# ర్యాగింగ్ భూతాన్ని నిరోధించలేమా?

ర్యాగింగ్‌ను నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పాలకులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రభుత్వం ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసినా ఈ జాడ్యం ఆగకపోగా విస్తరిస్తూనే ఉన్నది. తాజాగా హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ర్యాగింగ్ చేశారని నిర్ధారణ కావడంతో పదిమంది సీనియర్ విద్యార్థులను యేడాదిపాటు కాలేజీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు సోమవారం ప్రకటించారు. ఇటీవల కొత్తకొత్తగా ఎంబిబిఎస్‌లో చేరిన విద్యార్థులను కొందరు సీనియర్లు ర్యాగింగ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిన అధికారుల బృందం ప్రాథమికంగా ర్యాగింగ్ జరిగినట్లు నిర్ధారించింది. దీనికితోడు యుజిసి నుంచి కూడా ర్యాగింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సస్పెండ్ అయిన ఆ పదిమంది విద్యార్థులు సస్పెండ్ కాలం పూర్తయిన తర్వాత వచ్చే యేడాది మళ్లీ కాలేజీలో చేరినా హాస్టల్ వసతి మాత్రం కల్పించబోమని అధికారవర్గాలు స్పష్టం చేశాయి. ర్యాగింగ్‌కు పాల్పడితే కాలేజీ నుంచి తీసివేయాలని నిబంధనలు ఉన్నా వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని యేడాదిపాటు సస్పెన్షన్ వరకే పరిమితమైనట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఇంకా ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాంధీ మెడికల్ కాలేజే కాదు ఎన్నో ప్రొఫెషనల్ కాలేజీలతోపాటు ఇటీవల ఇంటర్మీడియేట్ కాలేజీల్లో కూడా ఈ ర్యాగింగ్ భూతం విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరకు, భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరు విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలో అడుగుపెట్టే విద్యార్థులు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలోతాము కృంగిపోతుండగా మరికొందరు ప్రాణత్యాగాలు చేస్తున్నారు. నీలి చిత్రాలు, అశ్లీల సాహిత్యం, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ సంస్కృతి ప్రజ్వరిల్లిపోతున్నది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ఈ ర్యాగింగ్ సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. ఈ బాటలోనే గతంలో ఎందరో మెరికల్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ ర్యాగింగ్ క్రీడకు వెరచి ఇంకొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెపుతున్నారు. గతంలో ఇది శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని నిరోధించకపోతే మరిన్ని పసి ప్రాణాలు బలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమయింది. ఆ తరుణంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. కేంద్రంసూచన మేరకు అప్పట్లోనే ఆరురాష్ట్రాలు ఈ విషసంస్కృతిని అరికట్టేందుకు 1997లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకొచ్చింది. 1997 మార్చి 18నరాష్ట్ర శాసనసభ ఆమోద ముద్ర వేసింది. పటిష్టమైన శిక్షలు కూడా రూపొందించారు. ర్యాగింగ్ పేర కిడ్నాప్ చేసినా, ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువైతే ఐదేళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకుడైతే లేదా ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవిత కాలం లేదా పదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటికంటే మించి ర్యాగింగ్ చేసే విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి డిస్మిస్ చేయడమే కాక వారికి మరొకచోట అడ్మిషన్ ఇవ్వరాదని కూడా గతంలో పేర్కొన్నారు. ఈ విషయంలో అధికార యంత్రాంగం పాలకులు హెచ్చరికలు చేస్తున్నా మరొకపక్క యథావిధిగా ఈరాక్షస క్రీడ కొనసాగుతూనే ఉన్నది. గతంలో ర్యాగింగ్ పేరుతో రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తమతోటి విద్యార్థిపై తొమ్మిది సీనియర్లు పైశాచికంగా వ్యవహరించిన తీరు ఇప్పటికీ విద్యార్థిలోకం మరిచిపోలేకపోతున్నది. ఆ తర్వాత కూడా ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నాయి. ర్యాగింగ్‌పై 2017లో దేశం నలుమూలల నుండి విశ్వవిద్యాలయాలు నిధుల సంఘానికి (యుజిసి) మొత్తం తొమ్మిదివందలకుపైగా ఫిర్యాదులు అందగా 2022 నాటికి అవి 1094కు చేరుకున్నట్లు సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది. చాలావరకు కేసులు వెలుగు చూడడం లేదు. ఆ తర్వాత వచ్చే ఇబ్బందులను ఎదుర్కోవడం కష్టమనే భావనతో ర్యాగింగ్ బారినపడిన విద్యార్థులు పెదవి విప్పలేకపోతున్నారు. భవిష్యత్తుపై కోటి ఆశలతో విద్యాలయాల్లోకి అడుగుపెట్టిన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ర్యాగింగ్ భూతాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాల్సిన తరుణమిది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉండేఅవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందువల్ల కోర్టుల్లో రుజువు కాదనే ధైర్యంతోనే ఇలా వ్యవహరిస్తున్నారు. పాలకులు ఈ విషయంలో న్యాయ నిపుణులతో సమగ్రంగా చర్చించి చట్టాన్ని సవరించి ఈ జాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

యుద్ధ కాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ బ్యారన్

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.



హెర్బర్ట్ హూవర్

# ప్రజావాక్కు



## పెరిగిన భారత్ ప్రతిష్ట

ఢిల్లీలో ముగిసిన జి-20 సమావేశంతో భారత దేశ ప్రతిష్ట అత్యంత ఎత్తుగా ఎదిగినందుకు ప్రతి దేశ పౌరుడు గర్వంగా పులకరించిపోతున్నాడు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ అంతర్జాతీయ కూటమి సమావేశాలు దేశానికి ఒక గొప్పవరం. కేంద్ర ప్రభుత్వం,ప్రధానమంత్రిస్వయంపర్యవేక్షణలో ఢిల్లీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది సుందరమైన భారత్ మండపంలో నిర్వహించటంతోప్రపంచదేశాల ప్రతినిధులు ముగ్ధులైమన సంస్కృతిని తెలుసుకొని ఆనందపడటం మన భారతదేశ అదృష్టం. అంతేకాకుండా ఏకాభిప్రాయంతో ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదించడం ఒక మైలురాయి. ఆఫ్రికా కూటమిని చేర్చుకోవడంతో ఆఫ్రికా దేశాల ఆనందంచెప్పలేనిది. వీటికి ప్రధానమంత్రి చొరవ హర్షించదగినది. ఏ సమావేశంలోనైనా అంతర్జాతీయ సమస్య వచ్చినప్పుడు అభిప్రాయ బేధాలు సహజం. అందుకు ఉక్రెయిన్‌పై ఆచితూచి అభిప్రాయం వెలిబుచ్చింది జి20.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

## శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

## ప్రజలే నిర్ణయిస్తారు

తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ పార్టీల్లో హడావిడి మొదలైంది. ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవటం ఖాయమనే అభిప్రాయంతో అన్నిపార్టీలవారుఉత్సాహంగా ముందుకువెళుతున్నారు. అయితే అధికారం అందుకోవటంతోనే అంతా అయిపోదు. ప్రజలకు మంచి పాలనను అందించాలి. వారిని సంతృప్తి పరచాలి. లేకుంటే తిరగబడతారు. తరిమి తరిమికొడతారు.

- దివ్యశ్రీ, హైదరాబాద్

## గ్రంథాలయ పన్ను వసూళ్లపై శ్రద్ధచూపాలి

రాష్ట్రంలో గ్రంథాలయం పన్ను వసూలుచేసిన గ్రామపంచా యతీలు, మున్సిపాలిటీలు ఆ సొమ్మును గ్రంథాలయపు సంస్థకి జమ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. అటువంటి సంస్థ బ్లాక్‌పైతగుచర్యలు తీసుకొనేలా ప్రభుత్వం జి.ఓజారీ చేయాలి. గ్రంథాయలపు పనులు ఒక్కొక్క జిల్లాలో ఎంతెంత బకాయి ఉన్నదో జిల్లా గ్రంథాలయ కార్యదర్శులు లెక్కలుగట్టి బకాయి వసూలుపై దృష్టిపెట్టాలి. బాకీఉన్న సంస్థలకు నోటీసులు ఇవ్వడంలో వెనుకడుగు వేయకూడదు. గ్రంథాలయాల అభివృద్ధికి ఆసొమ్ము ఎంతగానో దోహదపడుతుంది. బకాయి చెల్లించని వారిపై ఫైన్ కూడా వేయాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

## సమస్యను పరిష్కరించండి

డబుల్ ఇంజన్ సర్కార్‌అని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్‌లో నాలుగునెలలుగా కొనసాగుతున్న హింసా కాండను నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో వివిధ తెగల మధ్య విపరీత వైషమ్యాలు ఏర్పడి ఒకరినొకరు హింసకు ప్రేరేపించుకోవడం వలన దీర్ఘకాలంగా ఆ రాష్ట్రంలో రావణకాష్టం రగులుతోంది. అధిక సంఖ్యాకుల తెగ మైతీకు చెందిన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారంలో చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ హింసకు కారణాలు కనుగొనడానికి, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి కారణాలు చెప్పడానికి అజయ్‌లాంబ నేతృత్వంలో కమిషన్ వేసి కాలయాపన చేస్తోంది. దీంతో మణిపూర్‌లో అల్లర్లు, ఆందోళనలు జరిగి మరెంత మంది అమాయకులు చనిపోతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మణిపూర్ సంక్షోభ నివారణ కోసం రాష్ట్రాన్ని కొద్ది నెలలు రాష్ట్రపతిపాలనలో ఉంచాలి.

-జి.అశోక్, గోదూరు, జగిత్యాలజిల్లా

## నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి, ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడం జవాన్‌లపై, భూభాగంపై కానీ కయ్యానికి కాలుదువ్వుతుండడం ఎంతమాత్రం సహించేది లేదని ప్రధాన మంత్రి, రక్షణ మంత్రి ఘాటుగా స్పందించారు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'జమిలి'కి ముందుగా సంస్కరణలు అవసరం

*గతంలో దేశమంతా ఒకే పార్టీగా కొనసాగిన రోజుల్లో లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలోనే ఎన్నికలు జరిగేవి. ఇప్పుడు వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలపడిన తర్వాత ఈ పద్ధతి మారిపోయింది. ఒకవేళ మళ్లీ పాతపద్ధతి అమలులోకి వస్తే ఏ రాష్ట్రంలోనైనా ప్రజాతీర్పు ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాని స్థితిలో ఏమి చేయాలి? ఇలాంటి అనేక ధర్మ సందేహాలు ఉన్నాయి. జమిలి ఎన్నికల కంటే ముందుగా కొన్ని ఎన్నికల సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలి. అవినీతి, హత్య, బ్యాంకు రుణాల ఎగవేతదారులు, మొదలైన నేరచరిత్ర కలవారికి ఎన్ని కలలో పోటీకి అనర్హులుగా ఎన్నికల కమిషన్ ప్రకటించాలి. మద్యం, డబ్బుల పంపిణీల్లో పట్టుబడిన వారిని ఎన్నికలలో పోటీ చేయకుండా వారిని ఎన్నికల కమిషన్ తొలగించాలి. పార్టీ ఫిరాయింపుదారులను అరికట్టాలి.*

**డా.కోలాహలం రామ్‌కిశోర్**

గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పాలక పార్టీ తమ అంతర్గత పార్టీ చర్చల్లోనూ భాగస్వామ్య పక్షాలతోనూ, 'ఒకే దేశం ఒకే ఎన్నికల విధానం' అనే అంశంపై మేధోమథనం చేస్తూనే ఉంది. కానీ దాన్ని ఎలా అమలు చేయాలనే విధి, విధానాల విషయాల్లో స్పష్టత రాలేదు. ఆ సందర్భంగా లా కమిషన్ అనేక ప్రశ్నలను గతంలోనే లేవనెత్తింది. అయితే ఈ విషయంలో అన్ని వర్గాలకూ సంతృప్తి కలిగే విధంగా ముందుకు తీసుకుపోయే విషయంలో ఏ రాజకీయ పార్టీకి కూడా స్పష్టత ఇంతవరకు రాలేదు. ప్రజలకూ, అధికారులకు కూడా ఈ విషయంలో స్పష్టమైన అవగాహన లోపించింది. ఇప్పుడు ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థకూ రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి, దేశ సమైక్యతకు నష్టం కలగకుండా ఏకకాలంలో దేశ వ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా? అన్నది ప్రధాన సమస్య. ప్రస్తుత భారతీయ రాజ్యాంగ నియమాల ప్రకారం జమిలి ఎన్నికలు ఎంతవరకు సాధ్యం? రాజ్యాంగ సవరణ అవసరమా? మిగతా విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఈ ప్రతిపాదనకు అంగీకరిస్తాయా? అనే ధర్మ సందేహాలు అనేకం తలెత్తుతున్నాయి. లోక్‌సభకూ, రాష్ట్ర శాసనసభలకూ, స్థానిక సంస్థలకూ అన్నింటికి కలిపి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటే అది ఒక పెద్ద సవాలు. ఏక కాలంలో దేశం మొత్తానికి శాంతి భద్రతల పరిరక్షణకు ఎక్కువ సంఖ్యలో పోలీసు సిబ్బంది కావాలి. ఎన్నికల అధికారులు, సిబ్బంది, శిక్షణ, ఏవియంలు, మౌలిక సదుపాయాలు, సమన్వయ యంత్రాంగం, ఎన్నికల వ్యయభారం మొదలైన సమస్యల సాధ్యాసాధ్యాలపై స్పష్టమైన అంచనాలు ఉండాలి. అందుకోసమే ఈ సమస్యల అధ్యయనానికి పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో ప్రత్యేక సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించింది. 140 కోట్ల జనాభా కలిగిన ఇంత పెద్ద ప్రజాస్వామిక దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణ అంటే మాటలు కాదు. పైగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాల అవసరాలు, విధులు, సమస్యలు వేటికవే ప్రత్యేకమైనవి. ఈ వ్యవస్థలో ఎవరు బాధ్యతలు ఏమిటో ఓటర్లకు స్పష్టంగా తెలియాలి. ఎన్నికలు విడివిడిగా నిర్వహిస్తేనే ఓటర్లు ఆయా ప్రభుత్వాల పనితీరుపై స్థానిక సమస్యల ఆధారంగా ప్రజా ప్రతినిధుల పనితీరుపై తీర్పు చెప్పగలిగే అవకాశం ఉంటుంది. అలా వెలువడే ప్రజాతీర్పువల్ల నిజమైన ప్రజాస్వామ్యానికి ఊపిరినిస్తాయి. గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, మొదలుకొని లోక్‌సభ వరకు అన్నింటికీ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే, జాతీయ అంశాల ప్రచారహోరులో రాష్ట్ర, స్థానిక సమస్యలు చర్చకురాకుండా కొట్టుకుపోతాయి. మనదేశం బహుళత్వానికి ప్రతీక. ఈ సందర్భంలో ప్రజల ప్రాంతీయ స్థానిక అవసరాలు, కోరికలు ఆకాంక్షలతో జాతీయ సమస్యలపై ఏక కాలంలో ఒకేసారి తమ అభిప్రాయాన్ని ఓటుద్వారా చెప్పమని ఓటర్లను కోరటం సమంజసం కాదు. వారు గందరగోళానికి గురవుతారు. అలాగే మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం దేశం మొత్తానికి ఒకే ఎన్నికల విధానం అమలు చేస్తే, ప్రభుత్వానికి ఎన్నికల ఖర్చు, అధికారుల శ్రమ కలిసివస్తుంది అనే వాదనలో కూడా నిజం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్ పరిమాణం 7.5 శాతం అధికంగా ఉంది. ఇది సుమారు రూ. 45.30 లక్షల కోట్లకు చేరింది. మరొకవైపు 2023లో భరతదేశ




జిడిపి కూడా 3.75 లక్షల కోట్ల డాలర్ల వరకు చేరుకుంది. పైగా ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశానికి ఈ ఎన్నికల వ్యయం పెద్ద విషయం కాదు. పైగా ఐదేళ్లకు ఈ ఎన్నికల ఖర్చు 12 లక్షల కోట్లు మాత్రమేనని ఒక అంచనా. ఇక రెండవ విషయం ఏమిటంటే ఏదో ఒక రాష్ట్రంలో తరచూ ఎన్నికలు జరుగుతూ ఉండడం వల్ల ప్రజాపాలన స్తంభించిపోతుందనేది ఈ వాదనకు కూడా తర్కబద్ధమైన విలువ లేదు. పైగా ఒకే దేశం, ఒకే ఎన్నికల పద్ధతి వాస్తవ రూపం దాల్చాలంటే కొన్ని రాష్ట్రాల్లో శాసనసభలను ముందుగానే రద్దు చేయాల్సి ఉంటుంది. మరికొన్ని రాష్ట్రాల్లో వాటి కాలపరిమితిని పొడిగించాల్సి ఉంటుంది. అలా చేయాలంటే ముందుగా భారత రాజ్యాంగానికి సవరణ చేయాలి. గతంలో ఇలాంటి రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే రాజ్యాంగ సవరణలు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు కూడా చెప్పింది. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, దివంగత జస్టిస్ పి.బి.సావంత్ కూడా బలపరిచారు. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలంటే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని పార్టీల నుంచి ఏక అభిప్రాయాన్ని సాధించాలనీ కేంద్ర ప్రభుత్వమే గత జులై నెలలో రాజ్యసభలో ప్రకటించింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలతో కయ్యానికి కాలుదువ్వుతున్నది. వీటి మధ్య ఎడమొఖం, పెడ మొఖంగా ఉన్న సంబంధాల నేపథ్యంలో సంఘర్షణాత్మక వాతావరణ స్థితిలో ఏకాభిప్రాయం సాధ్యమా? అనేది డాలర్ల ప్రశ్న. గతంలో దేశమంతా ఒకే పార్టీగా కొనసాగిన రోజుల్లో లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలోనే ఎన్నికలు జరిగేవి. ఇప్పుడు వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలపడిన తర్వాత ఈ పద్ధతి మారిపోయింది. ఒకవేళ మళ్లీ పాత పద్ధతి అమలులోకి వస్తే ఏ రాష్ట్రంలోనైనా ప్రజాతీర్పు ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాని స్థితిలో ఏమి చేయాలి? ఇలాంటి అనేక ధర్మ సందేహాలు ఉన్నాయి. జమిలి ఎన్నికల కంటే ముందుగా కొన్ని ఎన్నికల సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలి. అవినీతి, హత్య, బ్యాంకు రుణాల ఎగవేతదారులు, మొదలైన నేరచరిత్ర కలవారికి ఎన్నికలలో పోటీకి అనర్హులుగా ఎన్నికల కమిషన్ ప్రకటించాలి. మద్యం, డబ్బుల పంపిణీల్లో పట్టుబడిన వారిని ఎన్నికలలో పోటీ చేయకుండా వారిని ఎన్నికల కమిషన్ తొలగించాలి. పార్టీ ఫిరాయింపుదారులను అరికట్టాలి. గత పదవికి పార్టీకి రాజీనామా చేయాలి. ఎన్నికల ముందే ఓటర్ల జాబితాను నిశిత పరిశీలన చేయాలి. లోపాలు సవరించాలి. దొంగ ఓట్లను నివారించాలి. నిష్పాక్షికంగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు తగిన రక్షణ కల్పించాలి. తగినన్ని నిధులు సమకూర్చాలి. ఎన్నికల అధికారులు కూడా అవినీతికి పాల్పడి, పట్టుబడితే ఉద్యోగం నుండి వెంటనే తొలగించాలి. ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల అవకతవకలపై విచారణ వేగవంతం చేయడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో ఫిరాయించే వారి సభ్యత్వం తక్షణం రద్దు చేయాలి. మరో ఐదు ఏళ్లపాటు తిరిగి ఎక్కడా పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు అక్రమ విరాళాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. అవసరమైతే నిధుల ప్రవాహంపై ఆంక్షలు విధించాలి. ఎన్నికలలో కుల,మత, విద్వేషాలు రెచ్చగొట్టే వారిని వెంటనే అనర్హులుగా ప్రకటించాలి. మేధావులు, సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులు మొదలైన వర్గాల ఉండి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎన్నికల కమిషన్ సూచనలు, సలహాలు స్వీకరించాలి. ఆచరణ సాధ్యమయ్యే వాటిని అమలు చేయాలి. ఇలా కొన్ని ఎన్నికల సమస్కరణలు తెచ్చి ప్రజాప్రతినిధులు నిజాయతీగా ఎన్నుకోబడే వాతావరణం సృష్టించబడితే మన ప్రజాస్వామ్యానికి విలువ, గౌరవం పెరుగుతుంది. లేకపోతే ఎన్నికలు అవినీతి ప్రహసనంగా మిగులుతాయి.

# సాంస్కృతిక సారథులకు సర్కారు సాయం!

**మోటె చిరంజీవి**

అంతరించిపోతున్న తెలంగాణ కళలను కళాకారులను కాపాడుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం. కుల మతాలకు అతీతంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియచేసేలా కళాకారులచే అనేక ప్రదర్శనలు చేసి అందరికి తెలియచేస్తుంది. తెలంగాణలో చాలా రకాల కళలున్నాయి. అందులో ఒగ్గుకథ, బుడిబుక్కల వాళ్లు, బుడగజంగాలు, భిక్షక కుంట్ల, రాజ కళాకారులు, డోలి కళాకారులు, బందారు కళాకారులు, అసాదులు, కప్పతల్లి కాటి కాపరులు, సాధనసురులు, మాయాజాల కళాకారులు, తలదొర, చిందుయక్షగానం, జానపద కళాకారులు ఇలా చెప్పుకుంటూపోతే మరెన్నో కళలు, కళాకారులు తెలంగాణలో ఉన్నారు. అంతేకాదు ఎందరో మహానుభావులు అందులో కళాకారుని మొదటిస్థానం. తెలంగాణ ఉద్యమంలో పాట ప్రాణమైంది. తెలంగాణ కళాకారులు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను గ్రామగ్రామాన తెలియపరిచేందుకుగాను ధూందాం వేదికను ఎంచుకొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ స్వరాష్ట్రం సాధించేందుకు ఆకలి కడుపులతో, తినితినక, అటుకులు బుక్కి, మంచినీళ్లతో కడుపు నింపుకొని, పాటలు పాడి ప్రజల్లో చైతన్యం తెచ్చారు. ఎన్నో అణచివేతలు, అవమానాలు, అవహేళనలు ఎదుర్కొని, పల్లెపల్లెనా, గల్లిగల్లినా పాటలు పాడారు. ఎక్కడికక్కడ ఎందరో గాయకులు,కవులు, కళాకారులను తయారు చేసింది తెలంగాణ ఉద్యమం. ఉద్యమం తమది అన్న గొంతు కలిపి ముందుకు నడిచారు. ఎంతోమంది తెలంగాణ కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు, ప్రపంచమే గర్వించే విధంగా ఎదిగారనడం అతిశేయోక్తికాదు. ప్రజల భాషలో మాట్లాడి ప్రజల్లో మమేకం కాగలిగిన శక్తి కళాకారుల సొంతం. తెలంగాణ రాష్ట్ర సాధనంలో అందరిని తట్టి లేపి తెలంగాణ ప్రజల గోస చూశారు. కన్నీళ్ల కష్టాలను పంచుతున్నారు. తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించాక కళాకారుల గొంత ఆగింది. పనులు లేవు. పాటలు లేవు. కళాకారులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. అలాంటి కళాకారులను చేరదీసిన ఘనత



ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుంది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ సాంస్కృతిక సారధులు సమైక్య పాలకుల హయాంలో దగాపడుతున్న తెలంగాణతోపాటు జరుగుతున్నటువంటి అన్యాయాలు స్వరాష్ట్ర అవశ్యకతపై కాళ్లకు గజ్జకట్టి గలం విప్పి పల్లెల్లో తిరుగుతూ పాటలను పాడుతూ చైతన్యపరిచారు. మలిదశ ఉద్యమం ఎగిసిపడడంలో కళాకారుల పాత్రకీలకమనే చెప్పవచ్చు. వారిని గుర్తించిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017లో తెలంగాణ సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి 550మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, హరితహారం, పరిశుభ్రత ఇంకా అనేక పథకాలను గ్రామాల్లో తెలియపరిచేందుకు కళాకారుల పాత్ర దోహదపడుతుందని గుర్తించి వారికి రూ. 25,514 వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పించారు. ఇలా కాలికి గజ్జకట్టి గలం విప్పి ప్రజలను చైతన్య పరుస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళాకారులకు కెసిఆర్ సర్కారు తగిన గుర్తింపునిచ్చింది. ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లి వాటిని వినియోగించేలా వారు చేస్తున్నటువంటి కృషికి వారి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం పిఆర్సీ పెంచి రూ.6354 పెంపుతో ఇప్పుడు కళాకారులు రూ.31,868 జీతం తీసుకోవడం జరుగుతుంది. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఇస్తున్నటువంటి గుర్తింపు. నాడు తెలంగాణ నేడు బంగారు తెలంగాణ కోసం కృషి చేస్తున్నటువంటి సాంస్కృతిక సారధులకు ఇస్తున్న గౌరవం. సమైక్య రాష్ట్రంలో పూటగడవని కళాకారులు నేడు స్వరాష్ట్రంలో దర్జాగా బతుకుతున్నారు. వేతనాలు పెంచి కళాకారులకు మరోమారు పెద్దదిక్కయ్యారు. ఒక సందర్భంలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ మాట మన కళాకారుల పాట పవర్ఫుల్‌గా పేలాయి అని అన్నారు. తెలంగాణలో కొన్ని వందలు, వేల మంది కవులు, కళాకారులు రచయితలు ఉన్నారు. వారికి ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు లేదు. ఒకప్పుడు తెలంగాణ యాసలో మాట్లాడాలంటే ఆలోచించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు తెలంగాణ యాసలో మాట్లాడుతుంటే ఇష్టపడేవాళ్లు ఎక్కువ ఉన్నారు. ఇదే కదా తెలంగాణ రాష్ట్రం కోరుకున్నది. ఇదే కదా తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులకు ఇచ్చేటువంటి ఆత్మగౌరవం. ●

# వసుధైక కుటుంబంతో పుడమి పులకించాలి

**డాక్టర్ తిరునహరి శేషు**

గ్లోబలైజేషన్ ప్రపంచం మొత్తాన్ని ఒక కుగ్రామంగా (గ్లోబల్ విలేజ్‌గా) మార్చాలని భావిస్తే ఇండియన్ నేషనలైజేషన్ మాత్రం ప్రపంచం మొత్తాన్ని ఒక వసుధైక కుటుంబంగా మార్చాలనే భావంతో భారతదేశం జి-20 దేశాల సమావేశాన్ని న్యూఢిల్లీలో నిర్వహించింది. ప్రపంచంలోని ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా భావించడమే వసుధైక కుటుంబ భావన. వసుధైక కుటుంబ భావనకి భారతదేశం పుట్టినిల్లుగానే భావించాలి. ఒకే భూమి ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తు అనే థీమ్‌తో జి-20 దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించిన భారతదేశం వసుధైక కుటుంబ భావనను విశ్వవ్యాప్తం చేయడానికి చేస్తున్న ప్రయత్నం విశ్వవిపణిలో భారతదేశ గౌరవాన్ని కీర్తిని మరింత పెంచిందనే చెప్పాలి. వసుధైక కుటుంబ భావన చాలా విస్తృతమైనది. పుడమి కేవలం మానవజాతికి మాత్రమే సంబంధించినది కాదు. మానవ జాతి జంతుజాలం సూక్ష్మజీవుల సమాహార సమన్వయమే వసుధైక కుటుంబం. జి-20 సదస్సు ద్వారా వసుధైక కుటుంబ భావనను విశ్వవ్యాప్తం చేయడం ద్వారా మరొకసారి భారతదేశం మానవ శాంతి సౌభాగ్యాల కోసం చిత్తశుద్ధితో పనిచేసే దేశంగా నిరూపితమైంది. ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన కూటమిగా పేరు పొందిన జి-20కి భారతదేశం అధ్యక్షత వహించడమే కాదు. శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా రూపొందించిన న్యూఢిల్లీ డిక్లరేషన్‌ని ఏకగ్రీవంగా ఆమోదింప చేయడంలో భారత ఖ్యాతి మరింత పెరిగిందనే చెప్పాలి. శిఖరాగ్ర సమావేశానికి ముందు డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం సాధించడం అంత తేలికైన విషయం కాదనే అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ డిక్లరేషన్ ఏకగ్రీవ ఆమోదం పొందడానికి భారత్ చూపిన చొరవని సభ్యదేశాలు ప్రశంసించినాయి. ప్రపంచ శాంతి సౌభాగ్యమే ధ్యేయంగా సమస్యలకు యుద్ధం పరిష్కారం కాదని నేటి యుగం యుద్ధాల యుగం కాదని శాంతియుత చర్చలు దౌత్యమార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవడం బెదిరింపులకు దిగటం సరికాదని డిక్లరేషన్‌లో పొందుపరుస్తూ సభ్యదేశాల మధ్య స్వేచ్ఛాయుత పారదర్శక వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని విద్యానైపుణ్య శిక్షణ ద్వారా మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ పునరుత్పాదక శుద్ధ ఇంధనాల వాడకాన్ని పెంచుతూ పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గించాలని ఆర్థిక స్థిరత్వం ఆర్థిక వృద్ధిలో దేశాలమధ్య అసమానతలను తగ్గించడానికి పరస్పరం సహకరించుకోవాలని శిఖరాగ్ర సదస్సులో తీర్మానించా




రు. ఒక బలమైన అజెండాను జి-20 దేశాల ముందు పెట్టి ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదింప చేయడంలో భారత్ చొరవ ప్రశంసనీయం. 2008లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోవటంలో జి-8 దేశాలు విఫలం తరువాత ప్రపంచంలో ఏర్పడే ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కోవడానికి ఒక విస్తృతమైన వేదిక ఏర్పాటు చేయాలనే ఆలోచనల నుండి పుట్టినదే జి-20 దేశాల కూటమి. ఇప్పుడు తన పరిధిని విస్తరిస్తూ భారతదేశ ప్రతిపాదనల మేరకు న్యూఢిల్లీ శిఖరాగ్ర సమావేశంలో 55 దేశాల ఆఫ్రికా కూటమిని కూడా చేర్చుకోవాలని నిర్ణయించుకోవడంతో కూటమి పరిధి విస్తృతమవుటమే కాదు. ప్రపంచ చిత్రపటంపై మరొక బలమైన కూటమి ఏర్పడటానికి అంకురార్పణ జరిగిందనే చెప్పాలి. ఇప్పటికే ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 85 శాతం ప్రపంచ వాణిజ్యంలో 75 శాతం ప్రపంచ జనాభాలో రెండు బై మూడు వంతు కలిగి ఉన్న జి-20 దేశాల కూటమి ఆఫ్రికా దేశాల కూటమి కలయికతో మరింత బలోపేతం అవుతుంది. అమెరికన్ ప్రెసిడెంట్ బైడెన్ ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనిస్, బ్రిటన్ ప్రధాని రిషిసునాక్, ఇటలీ ప్రధాని మెలోని, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడు అజాలి సదస్సుకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కానీ సదస్సుల్లో చేసే తీర్మానాలు తమకు ఆమోదయోగ్యంగా ఉండవనే ఉద్దేశంతో ఉక్రెయిన్‌లో నెలకొన్న పరిస్థితులపై శిఖరాగ్ర సదస్సు ఆందోళన వ్యక్తం చేస్తే తమకి ఇబ్బంది అని రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత సరిహద్దుల ఆక్రమణ వివాదాల నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సదస్సుకి హాజరు కాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శిలాజ ఇంధనాల వాడకంపై నియంత్రణ ఉండాలని అగ్రదేశాల వాదనలను సమర్థవంతంగా తిప్పికొడుతూ శిలాజ ఇంధన వ్యవస్థ నుండి పునరుత్పాదక ఇంధన వ్యవస్థలుగా మారడానికి 2009లో కోపెన్‌హెగెన్‌లో ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల చర్చల సందర్భంగా అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధులు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని సదస్సు అభిప్రాయపడింది. ద్వైపాక్షిక సంబంధాలు స్వేచ్ఛాయుత వ్యాపార వాణిజ్యం పర్యావరణం సంతులిత వృద్ధి లక్ష్యాల సాధనతో ఒకే కుటుంబం ఒకే భవిష్యత్తుగా జి-20 న్యూఢిల్లీ సమావేశం ఒక కొత్త దిశని ప్రపంచానికి నిర్దేశించిందనటంలో సందేహం లేదు. సమావేశాలను దిగ్విజయంగా నిర్వహించడంలో భారతదేశం విజయవంతమైన తరువాత భారత్ విశ్వవేదికపై నవభారత నిర్మాణం వైపు అడుగులు వేస్తూ 2047 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని ఆశిద్దాం. భారత కలల సాధం ప్రపంచం వసుధైక కుటుంబంగా వర్ధిల్లాలని కోరుకుందాం. ●

## ఉదయనిధి స్టాలిన్‌పై పళనిసామి పరువు నష్టం కేసు



### తనప్రతిష్టకు భంగం కలిగించారని రూ.1.10 కోట్లకు పరిహారం డిమాండ్

**చెన్నై, సెప్టెంబరు 12:** సనాతన ధర్మంపై వ్యాఖ్యలు చేసి దుమారం రేపిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై మాజీ సీఎం ఎడప్పాడి పళనిస్వామి క్రిమినల్‌పరువునష్టం కేసు దాఖలు చేసారు. ఈనెల ఏడవతేదీ ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను మాజీ ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా అదే సమయంలో తనపై కోడనాడు హత్యకేసుకు సంబంధించి తన ప్రతిష్టకు భంగం కలిగించే వ్యాఖ్యలుచేసారని పరువునష్టం కేసు దాఖలుచేసారు. ఇందుకు సంబంధించి పరిహారంగా తనకు 1.10 కోట్లు చెల్లించాలని, అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆంక్షలు విధించాలని మాజీ సిఎం ఇపిఎస్ కోరారు. సనాతన ధర్మంపై తానుచేసిన వ్యాఖ్యలపై ఇప్పటికీ అదేవైఖరిని స్పష్టంచేస్తూ ఉదయనిధి ఈనెల 7వ తేదీ ఒక ప్రకటనచేసారు. అదే ప్రకటనలో ఉదయనిధి ఇపిఎస్ పేరును ప్రస్తావిస్తూ కోడనాడు దోపిడీ హత్యకేసునుంచి తప్పించుకోలేరని వ్యాఖ్యానించారు.

అంతేకాకుండా ఏదో ఒకరోజు బయటపడుతుందని ఇపిఎస్ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగిందని వ్యాఖ్యానించిన ఇపిఎస్ 1.10 కోట్లకు పరువునష్టం దావాను దాఖలుచేసారు.

## ప్రపంచంలోనే ఎత్తయిన ప్రాంతంలో రక్షణశాఖ ఎయిర్‌ఫీల్డ్



**తూర్పులడక్‌లో భూమి పూజ నిర్వహించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్**

**లేహ్,సెప్టెంబరు 12:** కేంద్రపాలిత ప్రాంతం తూర్పులడక్‌లో అత్యంత ఎత్తైన ప్రాంతంలో కేంద్ర రక్షణశాఖ ఎయిర్‌ఫీల్డ్‌ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం భూమిపూజనిర్వహించారు. న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రాంతంలో నిర్మిస్తున్న ఎయిర్‌పీల్డ్‌గా ఆయన పేర్కొన్నారు. 200 కోట్ల ఖర్చుతో ఈ ఎయిర్‌ఫీల్డ్ నిర్మిస్తున్నారు. తూర్పులడక్ సెక్టార్‌లోని వాస్తవాధీనరేఖకు 35 కిలోమీటర్ల దూరంలోనే ఈ ఎయిర్‌ఫీల్డ్ ఉంది. ఈసందర్భంగా రక్షణమంత్రి సరిహద్దు రోడ్లనిర్మాణసంస్థ (బిఆర్‌ఒ) చేపట్టిన ఏడు కీలకప్రాజెక్టులను ప్రారంభించారు. 2900 కోట్లవిలువైన ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లోని నెచిపూ సొరంగం, పశ్చిమబెంగాల్‌లో రెండు ఎయిర్‌పీల్డ్‌లు, రెండు హెలిపాడ్‌లు, 22 రోడ్లు, 63 వంతెనలు ఉన్నాయి. మొత్తం 90 ప్రాజెక్టుల్లో 36 అరుణాచల్‌ప్రదేశ్‌లోనే ఉన్నాయి. 26 లడక్‌లో ఉంటే 11 జమ్ముకాశ్మీర్‌లోను, ఐదు మిజోరమ్‌లోను, మూడు హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్‌లలో రెండేసి చొప్పున ఉంటే రాజస్థాన్, నాగాలాండ్, అండమాన్ నికోబార్ దీవుల్లో ఒక్కొక్కప్రాజెక్టుచొప్పున అమలుచేస్తున్నారు. అంతేకాకుండా బిఆర్వోసంస్థ ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ప్రాంతంలో సొరంగం నిర్మిస్తోంది. 15,855 అడుగుల ఎత్తులో షింకున్‌లా టన్నెల్‌ను నిర్మిస్తున్నట్లు రక్షణ మంత్రి వివరించారు. హిమాచల్‌లోని లాహౌల్ స్పిటినుంచి లడక్‌లోని జన్స్కర్ లోయకు ఈ టన్నెల్ లింకవుతున్నది. అన్ని వాతావరణాల్లోను ఈ సొరంగం నిరాటంకంగా రాకపోకలు సాగించవచ్చని మంత్రి వెల్లడించారు. సరిహద్దుప్రాంతాల్లో మౌలికవనరులను మరింతగా మెరుగుపరుచుకుంటున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. దేశభద్రతకు అవసరమైన అన్ని సౌకర్యాలను సరిహద్దుల్లో విస్తరిస్తామని రాజ్‌నాథ్ స్పష్టంచేసారు.

## ఇడి సమన్లపై సుప్రీంలో సవాల్ చేసిన జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్

**రాంచి,సెప్టెంబరు 12:** భూకుంభకోణంజరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనకు జారీచేసిన సమన్లపై జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ పిటిషన్‌పై ఈనెల 15వ తేదీ విచారణచేయవచ్చని సీఎం సన్నిహితులు చెపుతున్నారు. సోరెన్ టాప్ కోర్టులో తనకు సమన్లు జారీచేయడాన్ని సవాల్‌చేస్తూ రిట్‌పిటిషన్ దాఖలుచేసారు. రెండోపర్యాయం మళ్లీ తనకు గతనెల 19వ తేదీ జారీచేసారని, రాంచిలోని ఇడి జోనల్ కార్యాలయంలో హాజరుకావాలని అందులో ఉందని తెలిపారు. మరోసారి సెప్టెంబరు ఒకటవ తేదీ మూడోసారి ఇడి అధికారులు తనకు సమన్లుజారీచేసారని దీనిపై దర్యాప్తుసంస్థకు లేఖరాసినట్లు తెలిపారు. ఇదే విషయమై తాను దాఖలుచేసిన పిటిషన్ సుప్రీంలో పెండింగ్‌లోఉందని, అందువల్ల తనకు మళ్లీసమన్లు జారీచేయవద్దని వివరించారు. తొమ్మిదవ తేదీ జారీచేసిన సమన్లకు ఇడి ముందు హాజరుకాకుండా సీఎం సోరెన్ రాష్ట్రపతి భవన్‌లో జి20 సదస్సు నేతలందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. అయితే ఈడీ సోరెన్ దాఖలుచేసిన పిటిషన్‌పై కేవియట్ దాఖలుచేసింది. ఈకేసు ఇంకా విచారణచేయాల్సి ఉంది. తమవైపు వాదనలు వినకుండా ఉత్తర్వులు జారీచేసేందుకు వీలుకాకుండా ఈ కేవియట్ దాఖలుచేసింది.



## లిబియా వరదల్లో పదివేలమంది ఆచూకీ గల్లంతు

**ట్రిపోలి, సెప్టెంబరు 12:** లిబియాలో సంభవిస్తున్న వరదల కారణంగా ఇప్పటికీ అనేక మంది ఆచూకీ గల్లంతయింది. ఇప్పటివరకూ పదివేలమందికిపైగా వరదల కారణంగా ఆచూకీ తెలియడంలేదని రెడ్‌క్రాస్ వెల్లడించింది. తూర్పుప్రాంతం కేంద్రంగా ఉన్న ఒస్సామా హామద్ ప్రభుత్వం వరదలకారణంగా రెండువేలమందికిపైగా చనిపోయినట్లు ప్రకటించింది. వేలాదిమంది డెర్నా ప్రాంతంలో అదృశ్యం అయ్యారని, వారి ఆచూకీ ఇప్పటికీ తెలియడంలేదన్నారు. టర్కీ, బల్గేరియా, గ్రీస్ దేశాల్లో సంభవించిన డేనియల్ తుపాను అటుగా లిబియాపైకి రావడంతో 150మందివరకూచనిపోయినట్లు అధికారులు చెపుతున్నారు. రెడఖ్‌క్రాస్ అంచనాలప్రకారం చూస్తే లెక్కకుమించి మరణాలున్నట్లు తెలుస్తోంది. పదివేలమందికిపైగా అదృశ్యం అయినట్లు క్షేత్రస్థాయినుంచి అందుతున్న సమాచారం తెలుపసుతున్నదని రెడ్‌క్రాస్‌ప్రతినిధులు చెపుతున్నారు.

తూర్పుప్రాంత ప్రభుత్వ ప్రధాని ఔస్సామా హామద్ మాట్లాడుతూ రెండువేలమందికిపైగా చనిపోయారని, ఒక్క డెర్నాలోనే వేలాదిమంది కనిపించడంలేదని చెప్పారు. అయితే ఈగణాంకాలను ఎలాంటి అధికారిక సంస్థలు ధృవీకరించడంలేదన్నారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్‌క్రాస్ ఇప్పటికే ఈ విపత్కర ప్రకృతి వైపరీత్యంలో చిక్కుకున్న లిబియాకు సాయంచేసేందుకు ఉదారంగాముందుకురావాలని అంతర్జాతీయంగా పిలుపునిచ్చింది.

## ' రాజద్రోహం' పై పిటిషన్లు రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** వలసపాలన నాటి రాజద్రోహం రాజ్యాంబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు మంగళవారం రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. కనీసం ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మసనం ఈ కేసులను విచారిస్తుందని తెలిపింది. ప్రస్తుతం శిక్షాస్మృతి నిబంధనల్లో మార్పులు చేర్పులు చేపడుతున్న నేపథ్యంలో విస్తృత ధర్మాసనానికి సిఫార్సు చేయడాన్ని వాయిదా వేయలన్న కేంద్రం అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సంబంధిత పత్రాలను సిజెఐ ఎదుట ఉంచాలని, తద్వారా రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుపై తదుపరి చర్యలు తీసుకుంటారని రిజిస్ట్రీని ఆదేశించింది. భారత శిక్షాస్మృతిని పునఃపరిశీలించడంపై సంప్రదింపులు కీలకదశలో ఉన్నాయని కేంద్రం చెప్పడంతో మే 1న ఈ పిటిషన్లపై విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. ఈ క్రమంలోనే ఆగస్టు 11న ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ చట్టాలను వేరే కొత్త చట్టాలతో భర్తీ చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభలో మూడు బిల్లులను ప్రవేశపెట్టారు. రాజద్రోహ సెక్షన్‌ను పూర్తిగా రద్దు చేస్తూ బిల్లులో ప్రతిపాదనలు చేశారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు తాజా నిర్ణయం వెలువరించింది. ఇదిలా ఉండగా, రాజద్రోహం సెక్షన్‌ను సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ 16 నెలల క్రితమే నిలుపుదల చేసిన విషయం విదితమే. ఐపిసిలోని సెక్షన్ 124ఏ కింద ఎలాంటి కేసులూ నమోదు చేయొద్దని, వలస పాలకులు తెచ్చిన ఆ చట్టాన్ని సమీక్షించాలని ఆయన గతేడాది మే 11న కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీచేసింది.

## ఇలా అయితే యుద్ధ సమయంలో కష్టమే స్టార్‌లింక్ ఉదంతంపై అమెరికా ఆందోళన!

**నేషనల్ హార్బర్, సెప్టెంబరు 12:** ఉక్రెయిన్‌లో గత ఏడాది స్టార్‌లింక్ సేవలను వినియోగించుకునేందుకు స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్‌మస్క్ అనుమతినివ్వకపోవడం అమెరికా రక్షణ వర్గాలను సందేహంలో పడేశాయి. ప్రైవేటు సంస్థలు, వ్యక్తులపై ఆధారపడితే యుద్ధం వంటి కీలక సమయాల్లో ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయో ఈ ఉదంతం వెలుగులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో సైనికపరమైన ఒప్పందాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సంఘటన గుర్తుచేసిందని అమెరికా ఎయిర్‌ఫోర్స్ కార్యదర్శి ఫ్రాంక్ కెండల్ సోమవారం తెలిపారు. ప్రముఖ రచయిత వాల్టర్ ఐజాక్సన్ రాసిన ఎలాన్ మస్క్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకంలో పలు ఆసక్తికర విషయాలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. ఈ పుస్తకం నేడు అమెరికాలో విడుదల కానుంది. దీంట్లో ఉక్రెయిన్‌కు స్టార్‌లింక్ సేవలను అందించడంపై కూడా పలు ఆసక్తికర విషయాలు ఉన్నాయి. గత ఏడాది సెప్టెంబరులో సెవెస్టొపోల్ పోర్ట్‌లోని రష్యానావికా దళానికి చెందిన నౌకలను ధ్వంసం చేసేందుకు ఉక్రెయిన్ ఎలాన్ మస్క్ సాయం కోరింది. దాడికి వీలుగా క్రిమియాలో స్టార్‌లింక్ సేవలను అందించాలని అడిగింది. దీనిని మస్క్ తిరస్కరించారు. ఈ విషయాన్ని ఇటీవల ఆయన స్వయంగా అంగీకరించారు. ప్రతిదాడిగా రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించే ప్రమాదం ఉందనే ఆందోళనతోనే తాను ఆ నిర్ణయం తీసుకున్నానని వివరించారు. ఇది జరిగిన సమయంలో ఉక్రెయిన్‌తో స్టార్‌లింక్‌కు ఎలాంటి ఒప్పందం కుదరలేదు. అప్పటికి మస్క్ ఉచితంగానే తమ సేవలను



వినియోగించుకునేందుకు ఉక్రెయిన్ సైన్యానికి అనుమతి ఇచ్చాడు. 2014లో రష్యా క్రిమియాను తమ ఆధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. తర్వాత కొన్ని నెలల్లో అమెరికా ఈ విషయంలో జోక్యం చేసుకుంది. ఉక్రెయిన్‌కు నిరంతర సేవలు అందించేలా స్టార్‌లింక్‌తో ఒప్పందం కుదుర్చుకొంది. అయితే ఇరుపక్షాల మధ్య కుదిరిన ఒప్పంద షరతులను, స్టార్‌లింక్‌కు చెల్లించే మొత్తాన్ని మాత్రం అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ బయటకు వెల్లడించలేదు. కేవలం ఉక్రెయిన్ విషయంలోనే కాకుండా అమెరికా ఇతర విషయాల్లోనూ స్పేస్‌ఎక్స్‌పై ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో కీలక సమయాల్లో ఇలా వాణిజ్య సేవలు అందించేవారు తిరస్కరిస్తే పరిస్థితి ఏంటనేదానిపై ఆందోళన నెలకొందని కెండల్ తాజాగా వెల్లడించారు. ఫలితంగా రాబోయే రోజుల్లో సైనికపరమైన ఒప్పందాల విషయంలో ఎలా వ్యవహరించాలో చర్చిస్తున్నామని తెలిపారు. ఇలా ఏదైనా సైనిక కార్యాచరణను అమలు చేసే సమయంలో వాణిజ్యపరంగా సేవలందించే సంస్థలు, వ్యవస్థలపై ఆధారపడాలంటే వారి నుంచి ఖచ్చితంగా కొన్ని హామీలు తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే వారు వారిష్టానికి వ్యవహరించే అవకాశం ఉంది. శాంతిని నెలకొల్పాల్సిన సమయంలో ఆర్థికపరమైన డిమాండ్లు తలెత్తొచ్చు. యుద్ధంలాంటి సమయంలో ఇలాంటి సేవలపై ఆధారపడడం ఏ మాత్రం మంచిదికాదు అని కెండల్ అన్నారు.

కేవలం ఉక్రెయిన్ విషయంలోనే కాకుండా అమెరికా సైనిక వర్గాలు స్పేస్‌ఎక్స్‌తో ఇతర ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

యుద్ధం, విపత్తుల వంటి అత్యవసర సమయాల్లో తమ సామగ్రిని అత్యంత వేగంగా తరలించేలా ఓ రాకెట్ షిప్‌ను అభివృద్ధి చేసే నిమిత్తం అమెరికా వాయుసేనకు చెందిన ఎయిర్ మొబిలిటీ కమాండ్ స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

## కలవరపెడుతున్న నిఫా వైరస్

**కేరళలో ఇద్దరు మృతి**

**తిరువనంతపురం, సెప్టెంబరు 12:** దేశంలో మరోసారి నిపా వైరస్ ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కేరళలో నిపా వైరస్ సోకి ఇద్దరు మృతి చెందడం కలకలం రేపుతోంది. దీంతో కేరళలోని వైద్యారోగ్యశాఖ అప్రమత్తమైంది. వైరస్ వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబసభ్యులను వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లోకి చేర్చారు. ఇక వివరాల్లోకి వెళితే, గతంలో అందరిని వణికించిన నిపా వైరస్ సోకడం వల్ల ఇన్‌ఫెక్షన్ రావడంతో కోజికోడ్ జిల్లాలోని ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు. దేశంలో మరోసారి నిపా వైరస్ ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కేరళలోని నిపా వైరస్ సోకి ఇద్దరు మృతి చెందడం కలకలం రేపుతోంది. దీంతో కేరళలోని వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. వైరస్ వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులను వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లోకి చేర్చారు. గతంలో అందరిని వణికించిన నిపా వైరస్‌సోకడం వల్ల ఇన్‌ఫెక్షన్ రావడంతో కోజికోడ్ జిల్లాలోని ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ఉన్నతస్థాయి అధికారుల సమావేశం నిర్వహించి, ప్రస్తుతం ఉన్న పరిస్థితిపై సమీక్ష చేశారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలోని నిపా వైరస్ వల్ల ఇద్దరు మృతి చెందినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, 2008, 2021లో కూడా కోజికోడ్ జిల్లాలోనే నిపా వైరస్ వల్ల పలువురు మృతి చెందారు. ఈ నిపా వైరస్ అనేది భారత్‌లో 2001లో మొదటిసారిగా, బెంగాల్‌లోని సిలిగురి అనే ప్రాంతంలో బయటపడింది. ఆ తర్వాత మళ్లీ 2007వ సంవత్సరంలో కేరలలో కనిపించింది. వాస్తవానికి ఈ నిపా వైరస్ ముందుగా మెదడుకు ఇన్ఫెక్షన్‌ను కలిగిస్తుంది. ఆ తర్వాత మెదడువాపునకు కారణమవుతుంది. అందుకోసమే. దీన్ని ఒకరకం మెదడువాపుగా కూడా భావించారు. సగటున తొమ్మిది రోజుల్లో నిర్దిష్టంగా చెప్పాలంటే 5 నుంచి 14 రోజుల్లో లక్షణాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత మెదడువాపు కారణంగా తలనొప్పి వస్తుంది. దీంతో తీవ్రమైన తలనొప్పి వల్ల కొంతమందిలో 24 గంటల నుంచి 48 గంటల్లో కోమాలోకి దారితీయవచ్చు.

## రష్యా సరిహద్దు నగరంలో ఉత్తరకొరియా కిమ్ ఆయుధ ఒప్పందం కోసం పుతిన్‌తో చర్చలు

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 12:** ఉత్తరకొరియా నియంత కిమ్‌జోంగ్‌ఉన్ భారీ సాయుధ రైల్లో దాదాపు 20 గంటలకుపైగా ప్రయాణించి రష్యాలోకి ప్రవేశించారు. ఆయన ప్యాంగ్యాంగ్ నుంచి బయల్దేరి రష్యా సరిహద్దు నగరంలోకి ప్రవేశించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీలో ప్రత్యేకించి తమ దేశంనుంచి రష్యాకు ఆయుధసరఫరాకోసమేనని తెలుస్తోంది. ఆయన రాకను ఈ మేరకు ఓ వీడియోను రష్యా మీడియా సంస్థలు షేర్ చేశాయి. ఉక్రెయిన్ యుద్ధం కోసం రష్యాకు భారీస్థాయిలో శతఘ్ని గుండ్లు, ఇతర మందుగుండు సామగ్రి అవసర ంఉంది. ఇప్పుడు ఇందుకు సంబంధించి కిమ్‌తో ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉంది. మరోవైపు కిమ్‌తో పుతిన్ భేటీపై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ స్పందించారు. తాము అమెరికా హెచ్చరికలను పట్టించుకోమన్నారు. మరోవైపు అంతర్జాతీయంగా ఏకాకి కావడంతోనే రష్యా, ఉత్తరకొరియాలు జట్టు కట్టాయని అమెరికా విదేశాంగ శాఖ ఎద్దేవా చేసింది. ఉత్తరకొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ నప్రయాణించిన రైలు ప్రిమోర్‌స్కై రీజియన్‌ద్వారా రష్యా లోకిప్రవేశించింది. ఆయన ప్రయాణించిన రైలుకుచాలా ప్రత్యేకత లున్నాయి. ఈ రైలు కేవలం గంటకు 50 కిలోమీటర్ల వేగంతోనే ప్రయాణిస్తుంది. ఎందుకంటే దీనికి భారీగా సాయుధ కవచాలు అమర్చి ఉండటంతో ఆ బరువును వేగంగా వెళ్లలేదు. ఈ రైలు పేరు తయాంఘో అంటే కొరియా భాషలో సూర్యుడు అని అర్థం. ఉత్తర కొరియా వ్యవస్థాపకుడు కిమ్ ఇల్‌సంగ్‌కు గుర్తుగా ఈ పేరు పెట్టారు. ఆయన కాలం నుంచే ఉత్తరకొరియా నేతలు సుదూర ప్రయాణాలు రైల్లోనే చేయడం మొదలు పెట్టారు. ఆయన వియత్నాం, తూర్పు ఐరోపా ఖండంలో రైలు యాత్రలు చేశారు.కాగా రష్యాలోప్రవేశించిన కిమ్ ఉత్తరకొరియా రష్యా సరిహద్దుల్లో ఉన్న రష్యానగరం వ్లాదివోస్టోక్‌లో భేటీ అవుతారని నిర్దిష్టంగా తెలిసినా ఆయన పర్యటన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచారు. ఈసారి కూడా పుతిన్ అక్కడ పర్యటన నిమిత్తం రావడంతో కిమ్‌కోసమే అక్కడ వేచి ఉన్నారు. ఈ భేటీలో మొత్తం ఉత్తర కొరియాల నుంచి ఆయుధ సరఫరా మాత్రమే చర్చించినట్లు పొరుగుననే ఉన్న దక్షిణకొరియా వేగులు వెల్లడించారు.



## అమెరికా యాపిల్స్‌పై సుంకం తగ్గింపు సిమ్లా రైతులకు చేటు హిమాచల్ పర్యటనలో ప్రియాంక గాంధీ



**మండి (హిమాచల్), సెప్టెంబరు 12:** అమెరికా నుంచి దిగుమతి అవుతున్న యాపిల్స్‌పై దిగుమతి సుంకం తగ్గించడంపై కాశ్మీరీ యాపిల్ రైతులకు అన్యాయం చేయడమేనని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శిప్రియాంక గాంధీ వాద్రా ధ్వజమెత్తారు. కేంద్రం అమలుచేస్తున్న ఈనిర్ణయంపై జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీలు కూడా విమర్శలు సంధించారు. ఎవరికోసం ఈ సుంకం తగ్గించారని, హిమాచల్ రైతులు అమెరికాలో నివసిస్తున్నారనుకుంటున్నారా అని ప్రియాంక ప్రశ్నించారు. కేంద్రం చేపట్టిన ఈచర్య వల్ల ఇపుడు అమెరికా యాపిల్స్ సులువుగా భారత్‌మార్కెట్‌లోకి ప్రవేశిస్తాయని దీనివవల్ల సిమ్లాలోని యాపిల్ పండించే రైతులకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ప్రస్తుతంప్రియాంక వర్షాలకు దెబ్బతిన్న హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఈ అకాల వర్షాలకు విపరీత నష్టం వాటిల్లిందని అన్నారు. పారిశ్రామికవేత్తల నిర్ణయాలపై హిమాచల్‌రైతులు నష్టపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఇపుడు దిగుమతి సుంకం తగ్గింపు వల్ల దిగుమతి దారులకు మేలు జరుగుతుందేకానీ హిమాచల్‌రైతులకు కాదని విదేశీ యాపిల్స్‌వల్ల సిమ్లా యాపిల్స్‌కు తీవ్రనష్టం కలుగుతుందని అన్నారు. పెద్దపారిశ్రామికవేత్తలు ఇప్పటికే సిమ్లాయాపిల్‌కొనుగోళ్ల ధరలను విపరీతంగా తగ్గించారని ఆమె చెపుతూ కేంద్రం నిర్ణయం హిమాచల్ యాపిల్ రైతులకు అపారనష్టం కలిగిస్తున్నదన్నారు. అంతర్జాతీ యంగా ఉనన ప్రపంచ వాణిజ్యసంస్థ వద్ద ఉన్న వివాదాలను అమెరికా, భారత్‌లు పరిష్కరించుకోగా వాటికి ప్రతిగా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు భారత్ అంగీకరించింది. చికెన్‌కాళ్లు, ఇతర అమెరికా ఉత్పత్తులు, బాదం, వాల్‌నట్స్,

యాపిల్స్, బోరిక్ యాసిడ్; దయాగ్నస్టిక్‌ఉత్పత్తులపై అమెరికాకు సుంకం మినహాయింపులు, తగ్గింపు వంటివి ఇచ్చిందని ఆమె విమర్శించారు. 2019లో అమెరికాయాపిల్స్‌పై అదనంగా 20శాతం సుంకం విధించారని, దీనితో ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా సుంకాలను పెంచిందని అన్నారు. అంతేకాకుండా అత్యంత వాణిజ్యమిత్రదేశం హోదాలో సుంకాలను మాత్రం తగ్గించలేదు. ఇప్పటికీ దిగుమతియాపిల్స్‌పై సుంకాలు అమలవుతున్నాయి. అలాగే భారత్ ఉత్పత్తులపై ఇప్పటికీ అమెరికాలో 50శాతం వరకూ సుంకాలున్నాయి.

## చిల్లర వర్తకుని కుమారుడు యుపిలో జడ్జి

### ఉత్తరప్రదేశ్ న్యాయశాఖ పరీక్షల్లో ర్యాంకు సాధించిన యువ హీరో



**లక్నో, సెప్టెంబరు 12:** ఉత్తరప్రదేశంలో ఒక వీధివ్యాపారుడి కుమారుడు జడ్జి పోస్టులకోసం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణుడయి ఇపుడు నెట్టింట వైరల్ అవుతున్నాడు. వాయవ్య ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌ప్రాంతంలో హాలీమ్ విక్రేత చిన్న స్టాల్ నడుపుకుంటుంటాడు. ఆతని కుమారుడు మహ్మద్ ఖాసిమయ్ ఇపుడు యుపి ప్రొవిన్షియల్ సివిల్ సర్వీస్ జుడిషియల్ పరీక్షలో ఉత్తీర్ణుయ్యాడు. కాసిమ్‌కు 135వ ర్యాంకు లభించింది. ఆతని స్నేహితులు ఈసమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ఇప్పటికే మరికొందరు ఆతని మిత్రులు న్యాయశాఖలోపనిచేస్తున్నారు. వారుసైతం ఖాసిమ్ ఉత్తీర్ణతను స్వాగతిస్తున్నారు. ఖాసిమ్ ఆలిఘర్ ముస్లిమ్ యూనివర్సిటీలో చేరి బిఎ ఎల్‌ఎల్‌బీ పూర్తిచేసాడు. ఆ తర్వాత ఢిల్లీ యూనివర్సిటీలోచేరి ఎల్‌ఎల్‌ఎం కూడా పూర్తిచేసాడు. వ్యక్తిగత ఇంటర్వ్యూలోనే తనకు కొత్త అనుభవం ఎదురయిందన్నాడు. ఈ ప్యానెల్‌ను ఒక హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో కొనసాగిస్తారని, ఆ ఇంటర్వ్యూలో కూడా తనను ప్రశంసించినట్లు చెప్పారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ త్వరలోనే భారత్‌లో కలుస్తుంది: కేంద్రమంత్రి వికెసింగ్

జైపూర్, సెప్టెంబరు 12: పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో తప్పకుండా కలుస్తుందంటూ కేంద్ర సహాయ మంత్రి వికెసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే అందుకు కొంత సమయం పడుతుందని తెలిపారు. రాజస్థాన్‌లోని దౌసాలో జరిగిన పరివర్తన్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పిఒకె ప్రజలు భారత్‌లో కలవాలనుకోవడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. పిఒకే తనంతట తానే భారత్‌లో విలీనం అవుతుంది. అయితే దానికి కొంతకాలం పట్టవచ్చు అని అన్నారు.

అదేవిధంగా భారత్ అధ్యక్షతన జి20 సదస్సు విసయం సాధించిందని అన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస - ముగ్గురు కుకీ గిరిజనుల హత్య

**ఇంపాల్, సెప్టెంబరు 12:** కుకీజో తెగకు చెందిన ముగ్గురిని గుర్తుతెలియని దుండులు హతమార్చిన సంఘటనపై మళ్లీ మణిపూర్ అట్టుడికిపోతోంది. మణిపూర్‌లోని కాంగ్పోక్పి జిల్లాలో మంగళవారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇరెంగ్, కరమ్, వైఫేయి గ్రామాల్లో కన్‌గ్యూయి ప్రాంతంలో మిలిటెంట్లు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. కమిటీ ఆన్ ట్రైబల్‌యూనిటీ (కోటు) కంగ్పోక్పిప్రాంతంలోని పౌరహక్కుల సంస్థ ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండించింది. ఓపక్క కేంద్ర ప్రభుత్వం మణిపూర్‌లోస ఆధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు తీవ్రస్థాయిలో కృషిచేస్తుంటే కొండలోయల్లోని జిల్లాల్లో మాత్రం అక్కడక్కడా ఇప్పటికీ మిలిటెంట్ల అలజడి ఎక్కువ ఉంది. అంతేకాకుండా ఈ ప్రాంతంలో సాయుధదళాల ప్రత్యేక చట్టం 1948ని ప్రయోగించాలన్న డిమాండ్‌కూడాపెరిగింది. పల్లేల్ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పుల్లో ముగ్గురుచనిపోగా 50 మంది గాయపడ్డారు. గడచిన రెండునెలలుగా కొనసాగుతున్న ఈహింసలో



ఇప్పటివరకూ 180 మందికిపైగా చనిపోగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. మైయిటీ తెగకు చెందినప్రజలు తమను ఎస్టీజాబితాలో చేర్చాలన్న డిమాండే ఈ హింసకు కారణంగా నిలిచింది. మణిపూర్‌జనాభాలో 53శాతం ఉన్న మైయిటీలు ఎక్కువగా ఇంపాల్ లోయల్లో నివసిస్తారు. ఇకకుకీలు, నాగాలు కుకీజో తెగ ప్రజలు ఎక్కువగా కొండప్రాంతాల్లోనే ఉంటారు. రాష్ట్ర జనాభాలో 40శాతం వీరిదే.

# కెసిఆర్ కుటుంబపాలన అంతానికి కంకణబద్ధులు కావాలి

## బిజెవైఎం రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



అవుశాపూర్‌లో జరిగిన బిజెవైఎం రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేయడానికి బీజేవైఎం కార్యకర్తలు కంకణబద్ధులై పార్టీ బలోపేతం కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని పీపీఆర్ గార్డెన్‌లో మంగళవారం బీజేవైయం రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది. బీజేవైయం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయి కొత్త పథకాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని అన్నారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించడంతో లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పి వారిని మోసగించాడని ఆరోపించారు. నిరుద్యోగులకు మూడు వేల పదహారు రూపాయలు నిరుద్యోగభృతి ఇస్తామని ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. దళిత బంధు, బీసీ బంధు అంటూ పథకాలు సక్రమంగా అమలు చేయకవారిని మోసపుచ్చుతున్నాడని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారం చేపట్టిన కేసీఆర్ వారి కుటుంబంతో పాటు కుటుంబ సభ్యుల ఆస్తులు పెరిగాయి తప్పితే తెలంగాణ అభివృద్ధి సాధించలేదని అన్నారు. కేసీఆర్‌కు ఓటు వేస్తే వారి కుటుంబ సభ్యులు కూతురు, అల్లుడు, కొడుకు కుటుంబ బంధుమిత్రులు బాగుపడాటానికి కృషి చేస్తాడు తప్పితే తెలంగాణ ప్రజల కొరకు ఆలోచించడని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సోనియగాంధీ కుటుంబం బాగుపడుతాది తప్పితే తెలంగాణ కాదని అన్నారు. బీజేపీకి ఓటేస్తే తెలంగాణ ప్రజలు బాగుపడుతారని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. నేడు రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిగితేనే జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. రైతులకు ఎరువులపై భారీ సబ్సిడీ అందించిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు. లక్షలాది మందికి ముద్ర రుణాలు అందించామని అన్నారు. ఎన్నికలకు 80 రోజుల సమయం ఉందని అంతలోగా బీజేవైయం కార్యకర్తలు ప్రభుత్వవైఖరిపై సమస్యలపై పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు.

### దళితులంటే కెసిఆర్‌కు చిన్నచూపు..

**మన్సూరాబాద్:** తెలంగాణలో దళితులంటే సిఎం కేసిఆర్‌కు తొలి నుండి చులకనభావన అని, ముందుగా తొలి ముఖ్యమంత్రి దళితుడేనని చెప్పడంతో పాటు దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం ఏనాడు వారి జయంతిలు, వర్థంతిలు చేయని కేసిఆర్ హుజురాబాద్ ఎన్నికలు రాగానే దళితబంధు పేరుతో మరోమోసానికి కుట్రలేపాడని కేంద్రమంత్రి, రాష్ట్ర బిజెపి అద్యక్షులు కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుల రాష్ట్ర స్థాయి సమ్మెళనం ఎల్‌బినగర్‌లోని మన్సూరాబాద్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దళితులకు మంజూరు చేస్తున్న స్కాలర్‌షిప్‌లను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమన్నారు. బిజెపి రాష్ట్ర ప్రచార కమిటి చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలో యువత కన్నీరు పెడుతుందని, నియంత పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ గెలిస్తే కుటుంబపాలన కొనసాగుతుందని, అందుకే బిఆర్‌ఎస్‌ను ఇంటికి పంపించడానికి ప్రతి దళితుడు నడుం బిగించాలన్నారు. సమావేశంలో తమిళనాడు ఎంపి, తెలంగాణ పార్టీ ఇంచార్జీ మునుస్వామి, బిజెపి ఎస్సీ మోర్చా జాయతీ కన్వీనర్ కుమార్, రాష్ట్ర అద్యక్షులు కొప్పు భాషా, శృతి, మనోహార్, సాంబమూర్తి, రంగారెడ్డి జిల్లా అద్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు వంగఆ మదుసూదన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, జీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మట్టిని సేకరిస్తున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

# కేంద్రంలో సుపరిపాలన అందిస్తోన్న పిఎం మోడీ

## పుల్లూరులో మట్టి సేకరణ

## కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ సుపరిపాలనను అందిస్తున్నారని కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు మంగళవారం జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఇంటింటికి తిరుగుతూ మట్టి సేకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించేందుకు పార్టీ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జాతీయ భావంతోనే మట్టిని సేకరిస్తున్నామని తెలిపారు. దేశంలో ప్రజలు బలంగా ఉంటే దేశం కూడా బలంగా ఉంటుందన్న సద్భావనతో బిజెపి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మోడీ నేతృత్వంలో దేశం బలమైన దేశంగా మారిందని ఇది దేశానికే గర్వకారణమన్నారు. కరోనా సమయం నుంచి నేటీ వరకు ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు 90 శాతం కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌గౌడ్, మోహన్‌రెడ్డి, వంగ రామచంద్రారెడ్డి, ఉపేందర్‌రావు, తోడుపు నూరి వెంకటేశం, శ్రీనివాస్, ఉడుత మల్లేశంయాదవ్, మహిపాల్‌రెడ్డి, యోగి, భూపాల్‌రెడ్డి, కృష్ణ, శ్రీకాంత్,పద్మ, సుగుణ, లతారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాగుదారుల చట్టాన్ని అమలుచేయకపోవడం సిగ్గుచేటు

## జాతీయ రైతు ఉద్యమ నాయకుడు యోగేంద్రయాదవ్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 2011 లైసెన్స్ పొంది, సాగుదారుల చటాన్ని అమలు చేయకపోవడం సిగ్గుచేటని జాతీయ రైతు ఉద్యమ నాయకుడు యోగేంద్రయాదవ్ విమర్శించారు. రైతు బంధు ద్వారా సాగుచేయని భూ యాజమానులకు వేల కోట్ల రూపాయలు బదలాయించడం ప్రజాధనంతో చేస్తున్న ఒక పెద్ద కుంభకోణమని, అసలు సాగు చేస్తున్న కౌలు రైతులకు ఏమి దోరకడం లేదన్నారు. రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర ్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రముఖుల ప్రజా జ్యూరీ ముంగిట తెలంగాణ కౌలు రైతుల రాష్ట్ర స్థాయి పబ్లిక్ హియిరింగ్ జరిగింది. ఈ పబ్లిక్ హియిరింగ్‌కు 13 జిల్లాల నుంచి 120 మంది కౌలు రైతులు బహిరంగ విచారణలో పాల్గొన్నారు. 12 మంది కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ కోణాల్లో పీపుల్స్ జ్యూరీ ముందు వివరించడం జరిగింది. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కౌలు రైతుల గురించి పట్టించుకోవడం లేదని, అందువల్లనే ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం చేపే ్పది ఒక్కటి చేసేది మరొకటని ఆరోపించారు. రైతుల హక్కుల కార్యకర్త ప్రతినిధి కురుగంటి కవిత మాట్లాడుతూ కౌలు రైతులలో ప్రాధానంగా పేదలు ఉన్నారని, వారి బాధలు చెప్పటానికి వీలుగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కె.సజయ మాట్లాడుతూ దాదాపుగా ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందినవారే కౌలు రైతులుగా ఉన్నారని కాని ప్రభుత్వం వ్యవసాయం యొక్క ఈ మారుతున్న సామాజికి లక్షణాలను గుర్తించడం లేదన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండ రామ్, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ, సిపిఎం నాయకుడు డి.జి.నర్సింగ్‌రావు, సిపిఐ నాయకురాలు పశ్యపద్మ, సిపిఐ ఎంఎల్ ప్రజా ఫందా నాయకుడు రాయల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం సాధిస్తేనే దళితులకు న్యాయం

## లిడ్‌క్యాప్ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలి

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్



మాదిగ చర్మకారుల రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న దళితులకు రాజకీయ అధికారం దక్కితేనే విముక్తి లభిస్తుందని అందుకు ఓటే మన వజ్రాయుధమని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మా భూములు మాకేనని తెలంగాణ రాష్ట్ర చర్మ పరిశ్రమల (లిడ్‌క్యాప్) భూములను రక్షించాలని కోరుతూ దళిత అసైన్డ్‌భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన మాదిగ చర్మకారుల రాష్ట్ర సదస్సును నిర్వహించారు. దీనికి బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, రిటైర్డ్ ఐపిఎస్ తెన్నేటి కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌పి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లిడ్‌క్యాప్‌కోసం కేటాయించిన వందల ఎకరాల భూములను బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆక్రమించుకుంటుందని ఆరోపించారు.

చెప్పుల పరిశ్రమల కోసం ఏర్పాటు చేసిన భూముల్లో లిడ్‌క్యాప్ ద్వారా చర్మకారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి, లెదర్ ఇండస్ట్రీ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో బిఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే వందల ఎకరాల్లో దళితులు బతికేలా పరిశ్రమలు ఏర్పాటు చేసిందని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఉమ్మడి ఏపీ లిప్‌క్యాప్ ఎండీ, మాజీ ఐఏఎస్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా దళితుల తలరాతలు మారడటం లేదన్నారు. దళిత చర్మకారులకు కేటాయించిన భూమిని ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుని అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాండ్ర వెంకటేశ్వర్లు, గడ్డం బాపిరాజు, గొల్లపల్లి దయానంద్, జేబి శౌరి, మూరపాక రమేష్, డి.ఇమానియల్, గుండా రమేష్, గురజాల వెంకటేశ్వర్లులతోపాటు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై దౌర్జన్యం తగదు

## మోసానికి బ్రాండ్ అంబాసిడర్ కెసిఆర్

## 'ఎక్స్' వేదికపై టిపిసిసి ఛీఫ్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సమ్మెచేస్తుంటూ సెంటర్ తాళాలు పగలగొట్టి దౌర్జన్యం చేయడం కెసిఆర్ నిరంకుశత్వానికి నిదర్శనమని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి 'ఎక్స్'వేదికపై ట్వీట్ చేశారు. మోసానికి బ్రాండ్ అంబాసిడర్ కెసిఆర్ సర్కార్ అని ఆరోపించారు. అంగన్‌వాడీల నుంచి బలవంతంగా అధికారులు తాళాలు లాక్కుని ప్రత్యామ్నాయంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సిబ్బందికి ఇస్తున్నారని రేవంత్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో కోట్ల రూపాయల కందిపప్పును అమ్ముకొన్న అధికారులను 'కాగ్' దొరకపట్టినా సదరు అధికారులపై చర్యలు తీసుకోలేదని, చిరు ఉద్యోగులపై దౌర్జన్యం చేస్తున్నదని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణలోనే అంగన్‌వాడీ టీచర్లకు అత్యధిక వేతనాలు

## ● గిరిజన, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో అంగన్‌వాడీలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం వెంగళరావునగర్‌లోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను యూనియన్ సభ్యులకు అందజేశారు. సర్వీసులో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు దురదృష్టవశాత్తు మరణిస్తే తక్షణ సాయం కింద రూ.20 వేలు, హెల్పర్లకు రూ.10 వేలు సాయం అందజేయడం జరుగు తుందని తెలిపారు. ప్రతి నెల 14వతేదీలోపు జీతాలు చెల్లిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు పదవీవిరమణ తర్వాత రూ.1లక్ష, హెల్పర్లకు రూ.50వేలు మంజూరుచేస్తూ జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో అంగన్‌వాడీలు చేస్తున్న సేవలకు గుర్తింపు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అనీ మంత్రి తెలిపారు. కొవిడ్ సమయంలో అంగన్‌వాడీల సేవలను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు అందజేశామని గుర్తించారు. అంగన్‌వాడీలు సమ్మె విరమింపచేయాలని కోరారు. అంగన్‌వాడీలు కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న డిమాండ్‌లతో సమ్మె చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న డిమాండ్‌లను నెరవేర్చామన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం తరపున సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3989 మిని అంగన్‌వాడి కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీ టీచర్లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక సిఎమ్ కేసీఆర్ మాత్రమే అనీ మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లకు రూ.13,650, మిని అంగన్‌వాడీ టీచర్లకు 7,800, హెల్పర్లకు రూ.7,800చొప్పున వేతనాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 70వేలమంది అంగన్‌వాడీలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. మహిళలు శిశువుల ఆరోగ్యం కోసం తల్లి తరువాత తల్లిగా సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలను అంతే గౌరవంగా చూస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అన్ని విధాల ప్రధాన్యత ఇస్తు న్నారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మహిళల సాధికారత సమగ్ర సేవల, రక్షణ, భూషన, ఆరోగ్యం కోసం, దేశంలోనే అత్యుత్తమంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య లక్ష్మీ పథకం అమలు చేస్తూ మహిళ గర్భం దాల్చినప్పటినుంచి ప్రసవించిన తర్వాత కూడా వారి సంక్షేమం కోసం తల్లితండ్రి లాగా ఈప్రభుత్వం పాటు పడుతుం దన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్‌వాడి వేతనాలలో కేంద్రం వాట 90శాతం, రాష్ట్ర ప్రభుత్వాల వాట 10 శాతం ఉండేదని గుర్తుచేశారు. మోదీ సర్కార్ వాటాను 90శాతం నుంచి 60శాతానికి తగ్గించింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను 10శాతం నుంచి 60శాతానికి పెంచి కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో పెరిగిన వేతనాల ప్రకారం కేంద్రం వాట 60శాతం ఉండాల్సి ఉండగా అంగన్‌వాడీ టీచర్ల వేతనాలలో 19శాతం హెల్పర్ల వేతనాలలో 17శాతం మాత్రమే ఇస్తున్నదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ వేతనాలకు తన వాట కింద 40 శాతం ఇవ్వాల్సి ఉండగా 80శాతం, హెల్పర్ల వేతనాలలో 82శాతం ఉండటం సిఎంకేసీఆర్ ఔదార్యానికి, అంగన్‌వాడీలపై ఆయనకు ఉన్న ప్రేమకు నిదర్శమని పేర్కొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి సత్యవతి రాథోడ్‌కు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హోళీకెరీ, జేడీలు లక్ష్మీదేవి సునంద, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు యూనియన్ అధ్యక్షురాలు నల్లా భారతి, మిని అంగన్‌వాడీ టీచర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, టీఎన్జీవో నిర్మలతోపాటు పెద్ద ఎత్తున యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు నూతనంగా ఏర్పాటు చేసిన జిఒను అందజేస్తున్న రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

# పెన్షనర్లకుసకాలంలో పెన్షన్లు చెల్లించాలి

## పెన్షనర్ల యునైటెడ్ సమన్వయ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల పెన్షన్‌ను సకాలంలో చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యునైటెడ్ పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్, కోశాధికారి యం.హన్మంత్‌రెడ్డి, కోచైర్మన్ వి.రాజమల్లయ్య, పి.వెంకటయ్యలు సంయుక్త ప్రకటన విడుదలు చేశారు. పెన్షన్లు ప్రతినెలా ఒకటోతేదీన చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు చెల్లింపులు జరపకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా కుటుంబ పెన్షనర్లు ఎప్పుడు వేస్తారో తెలియక ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పలుమార్లు ప్రభుత్వం ఉన్నతాధికారులకు, సంబంధిత మంత్రికి సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇకనైనా కనీసం ప్రతినెలా 5వతేదీలోగా రాష్ట్రమంతా ఒకేరోజు లేదా ఏజిల్లాకు ఏనాడు చెల్లిస్తారో నిర్ణయించి పెన్షన్లు విడుదల చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

# సర్కార్‌కు కర్రు కాల్చివాత పెట్టండి

## మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** తెలంగాణ సర్కార్‌కు ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టాని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వమంటే ప్రజలకు కేవలం సంక్షేమ పథకాలను పంపిణీ చేయడమే కాదని అభి వృద్ధితోపాటు ప్రజల బాగోగులు చూసుకోవాలని ప్రభుత్వానికి హితవు చెప్పారు. హుస్నాబాద్ ప్రాంతానికి గౌరవెల్లి ప్రాజెక్టు గుండెకాయలాంటిదని ఇక్కడి శాసనసభ్యులు ఇది గమనించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ అసెంబ్లీ బరిలో ఉంటున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తన నివాసంతోపాటు ఓటు హక్కును సైతం ఇక్కడికి మార్చుకున్నానని తెలిపారు. గడిచిన పదేళ్ల కాలంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఈ ప్రాంత శాసనసభ్యులు ఒడతల సతీష్‌కుమార్ ఏంచేశారో ప్రజలకు సమాదానం చెప్పాలని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో ఆ పార్టీ కార్యకర్తలే నిర్లక్ష్యానికి గురౌతున్నారన్నారు.

### గౌరవెల్లి హుస్నాబాద్‌కు గుండెకాయ..

గౌరవెల్లి ప్రాజెక్టు హుస్నాబాద్ ప్రాంతానికి గుండెకాయ అని ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్టు పనులు ప్రారంభించడంతో పాటు ప్రారంభించిన పనులను దాదాపు 70శాతం వరకు పూర్తి చేసినప్పటికి గడిచిన పది సంవత్సరాల కాలంలో ప్రాజెక్టుపై నిర్లక్ష్యం వహించి ఇప్పటి వరకు పూర్తి చేయ కుండా ఈ ప్రాంత రైతాంగం ఉసురుబోసుకుంటున్నారని మండిపడ్డారు.



రాజీవ్ రహదారిపై జరిగిన ఘోర రోడ్డుప్రమాద దృశ్యం

# అనంతసాగర్‌లో రోడ్డుప్రమాదం

## ముగ్గురు విద్యార్థులు దుర్మరణం..

## మరో 8 మందికి తీవ్రగాయాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అనంతసాగర్ వద్ద రాజీవ్ రహదారిపై మంగళవారం జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో సిద్దిపేట ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు బిటెక్ విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందగా మరో 8 మంది తీవ్ర గాయాలకు గురయ్యారు. ఘటనలో ముగ్గురు విద్యార్థులు చనిపోవడంతో మూడు కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. సిద్దిపేట జిలా ప్రభుత్వ అసుపత్రి ప్రాంతం మృతుల కుటుంబాల, బంధువుల రోదనలతో దద్దరిల్లింది. అర్ధగంటలో ఇంటికి చేరాల్సిన విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చూపరులను కలిచివేసింది. అసుపత్రి ప్రాంతంలో ఎటు చూసిన మృతుల కుటుంబాల రోదనలు, అర్తనాదాలు చూపరులను కన్నీరు పెట్టించాయి. రోడ్డు ప్రమాదం ముగ్గురు విద్యార్థులను బలిగొన్నది. కళ్ళు మూసి తెరిచేందలోనే ప్రమాదం జరిగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటన హృదయాలను కలిచివేసేలా దృశ్యాలు ఉన్నాయి. రాజీవ్ రహదారిపై అగిఉన్న లారీనీ క్వాలిస్ ఢీ కొట్టడంతో క్వాలిస్‌లో ప్రయా ణిస్తున్న విద్యార్థులు విపిన్‌చంద్ర(19), గ్రీష్మ(18) నాగరాజు(22)లు మృతి చెందారు. సాయికిరణ్, దేవనందు, రాజు, చైతన్య, నమ్రాత, ప్రవళికరెడ్డి, రోహిత్‌రెడ్డి, సాయికిరణ్‌లు తీవ్రగాయలకు గురికాగా నలుగురు పరిస్దితి విషమంగా ఉండడంతో మెరుగైనచికిత్స నిమిత్తం హైదారాబాద్‌కు తరలించారు.

### క్షతగాత్రులకు పరామర్శ

చిన్నకోడూరు మండల అనంతసాగర్ వద్ద రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలోని క్షతగాత్రులను సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించగా మంత్రి తన్నీరు హారీష్‌రావు అదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు ప్రభుత్వ అసుపత్రిలో క్షతగ్రాతులను అయన పరామర్శించారు. క్షతగాత్రులకు, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

# సిద్దిపేట మున్సిపాలిటీలో యునిసెఫ్ బృందం పర్యటన

## స్వచ్ఛబడి, అభివృద్ధిని చూసి మురిసిపోయిన బృందం సభ్యులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో మంగళవారం ప్రపంచ ప్రతినిధుల(యూనిసెఫ్ బృందం) పర్యటించింది. యూనిసెఫ్ బృందం సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజన్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్‌లు స్వచ్ఛబడిలో స్వాగతం పలికారు. మొదటగా బృందం సభ్యులు పట్టణ మున్సిపల్‌ని స్వచ్ఛబడిని సందర్శించి స్వచ్ఛబడిలో ఉన్న క్లాత్ బ్యాంకును పరిశీలించారు. మున్సిపాలిటీలో మంత్రి తన్నీరు హారీష్‌రావు సహకారంతో ప్లాస్టిక్ రహిత పట్టంగా తీర్చిదిద్దాడానికి ప్లాస్టిక్‌ను పూర్తిగా అరికట్టడం జరిగిందని బృందం సభ్యులకు వివరించారు. క్లాత్, జూట్ బ్యాగ్‌లను వినియోగం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజన్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్‌లు వివరించారు. మంత్రి హారీష్‌రావు పట్టణంలో ప్రజలకు జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ఏ శుభాకార్యాలు జరిగిన ప్లాస్టిక్ సామాగ్రి వినియోగించకుండా స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం చెత్తతో తయారు చేసే సేంద్రీయ ఎరువు(వర్మికంపోస్టు) తయారు విధానాన్ని వారు పరిశీలించారు. తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందిస్తారని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా రుతు ప్రేమ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రుతు ప్రేమ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మహిళలకు ఉచితంగా కప్పులు, బట్ట ప్యాడ్‌లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

సిద్దిపేట మున్సిపాలిటీలో అభివృద్ధిని ప్రజల కోసం చేపడుతున్న కార్యక్రమాల పట్ల వారు ప్రపంచ ప్రతినిధుల బృందం సంతోషం వ్యక్తంచేశారు. విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజన్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్‌లు గొల్లభామ శాలువాలతో సత్కరించారు. జర్మనీ, థాయిలాండ్, వర్జీనియా, వర్షియా, లండన్, అర్జెంటీనా, సౌత్ అఫ్రికా, కెన్యా, జైన్, బ్రెజిల్, టర్కీ, స్పెన్, బంగ్లాదేశ్, మలేషియా, కొలంబియా, మెక్సికో, జెనావా తదితర దేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా స్వచ్ఛబడి పరిసరా ప్రాంతాలను విదేశీ బృందం సభ్యులకు కౌన్సిలర్ దీప్తినాగరాజు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో ఇండియా యూనిసెఫ్ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, డాక్టర్ ప్రబాద్, ఫణి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ప్రపంచ ప్రతినిధుల బృందం

# గంజాయి సాగుకు హిమాచల్‌ప్రదేశ్ సర్కారు అనుమతి!

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఉత్తరాది రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ గంజాయి సాగుకు రైతులకు అనుమతిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రం ఇ ప్పటి వరకు యాపిల్ సాగుకు ప్రసిద్ధి చెందడం తెలిసిందే. అయితే కొన్నేళ్లుగా యాపిల్ ధరలు పతనం కావడం, ఇదే సమయంలో అమెరికా నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే యాపిల్స్‌పై కేంద్రం సుంకాలను తగ్గించడంతో దాని ప్రభావం హిమాచల్ ప్రదేశ్ యాపిల్ ధరలను మరింత పతనమయ్యేలా చేశాయి. దీంతో ఆ రాష్ట్రంలో రై తులు యాపిల్ చెట్లను అనేకచోట్ల నరికివేసి ప్రత్యామ్నాయ పంటల వైపు చూడసాగారు. ఇదే పరిస్థితి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోనూ నెలకొంది. ఈ నేపథ్యంలో హిమాచ ల్ ప్రదేశ్ ప్రభుత్వం తమ రాష్ట్ర రైతులు పరిమితంగా గంజాయి సాగు చేసుకునేందుకు అనుమతించింది. అయితే గంజాయిని కేవలం వైద్య అవసరాలు, సైంటిఫిక్, పారి శ్రామిక అవసరాల కోసమే వాడాలని ఆ రాష్ట్రం నిర్ణయించింది. అయితే గంజాయి సాగు నార్కోటిక్ డ్రగ్ కిందకు రావడంతో ఈ విషయంలో కేంద్రం కూడా అనుమతిం చాల్సి వుందని నిపుణులు చెబుతున్నారు. హిమాచల్ రాష్ట్రం గంజాయి సాగుకు అనుమతించిన విషయమై కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

గంజాయి పంట గురించి అందరికి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో దొంచాటుగా సాగవుతున్న మాదకద్రవ్యాల్లో గంజాయి మొదటి స్థానంలో వుంటుంద నేది విదితమే. అయితే ఇదే సమయంలో కొన్ని దేశాలు మినహాయించి అనేక దేశాలు దీనిపై నిషేధం

## యాపిల్ ధరల పతనం, అమెరికా యాపిల్ దిగుమతులపై సుంకాల తగ్గింపు ప్రభావం

## కేంద్రం నిర్ణయం ఎలా ఉంటుందో?

విధించాయి. భారత్‌లో కూడా గంజాయి సాగు, వినియోగంపై ని షేధం వుంది. దేశ వ్యాప్తంగా నిత్యం వేల కిలోల గంజాయిని ఆయా ప్రాంతాల పోలీసులు పట్టుకుంటూనే వున్నారు. ఈ క్రమంలో వందల సంఖ్యలో నేరగాళ్ల అరెస్ట వుతూనే వున్నారు. అయినా కూడా గంజాయి సాగు, రవాణా ఆగడం లేదు. ఇక ఇదంతా ఒక ఎత్తయితే ఉత్తరాది రాష్ట్రం యాపిల్ పంట ఎక్కువగా సాగయ్యే రెండవ రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ తమ రాష్ట్ర రైతులు పరిమితంగా గంజాయి సాగు చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పంటను ఎవరు సాగు చేయాలి,.? ఎంత మేరకు సా గు చేయాలి, దీనికి అనుసరించాల్సి న విధి విధానాలపై ఆ రాష్ట్రం కసరత్తులు చేయసాగింది. తమ రాష్ట్రంలో పండే యాపిల్ పళ్లకు ధరలు లేకపోవడం, అమెరికా సహా ఇతర విదేశాల నుంచి వచ్చే యాపిల్స్‌పై కేంద్రం సుంకాలు తగ్గించడంతో హిమాచల్ ప్రదేశ్ సర్కారు తమ రైతులను ఆదుకునేందుకు గంజాయి సాగుకు అనుమతినివ్వా లని నిర్ణయించింది. దేశంలో ఒక రాష్ట్రం గంజాయి సాగుకు అనుమతివ్వడం ఇదే తొలిసారిగా చెప్పాలి. గంజాయి పంట సాగును చట్టబద్దం చేస్తే రైతులకు కొంత మే లుజరిగే వీలుందని ఆ రాష్ట్ర సర్కారు నిర్ణయించినట్లుగా తెలిసింది. పొగాకు సాగు తరహాలో ఎంపిక చేసిన జిల్లాలు, ప్రాంతాలలో గంజాయి సాగును ప్రోత్స హించేందు కు హిమాచల్ రాష్ట్రం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. కాగా రైతులు సాగుచేసే గంజాయి పంటను రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కొనేందుకు నిర్ణయించినట్లుగా సమాచారం . పొగాకును ఐటిసి ఎలా అయితే కొంటుందో...? గంజాయిని రాష్ట్ర సర్కారు కొని వాటిని వైద్య, సైంటిఫిక్, పారి శ్రామిక అవసరాల కోసమే వాడాలని ఆ రాష్ట్ర సర్కా రు నిర్ణయంగా తెలుస్తోంది. అయితే ఈ విషయంలో కేంద్రం వైఖరి ఎలా వుంటుందనేది తెలియడం లేదు. ఒకవేళ ఈ విషయంలో కేంద్రం నో...అంటే హిమాచల్ స ర్కారు తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సి వుంటుంది. ఇప్పటికే ఉత్తరాది రాష్ట్రం పంజాబ్‌లో గంజాయితో పాటు అనేకరకాల మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువ గా వుండడం తెలిసిందే. పొరుగునే వున్న పాకిస్తాన్ నుంచి పంజాబ్‌కు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతుండడం తెలిసిందే. ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్‌లో గంజాయి సాగును చట్టబద్దం చేస్తే దాని ప్రభావం పొరుగునే వున్న పంజాబ్‌తో పాటు అన్ని ఉత్తరాది రాష్ట్రాలపై పడే వీలుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్

### 100 మంది విద్యార్థినులకు అస్వస్థత

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా భీంగల్ కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సుమారు 100 మంది విద్యార్థినలకు ఫుడ్ పాయిజన్ అయినట్లు హైదరాబాద్‌లోని సంబంధిత శాఖకు సమాచారం అందింది. సోమవారం రాత్రి ఫుడ్ పాయిజన్ జరగడంతో హుటాహుటిన చికిత్స కోసం 80 మంది విద్యార్థినులను నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. 15 మందికి ఐసీయూలో, మిగిలిన వారంతా ఎమర్జెన్సీ వార్డుల్లో వైద్యులు చికిత్స అందించారు. కాగా భీంగల్ కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్ సంఘటనలో బాధితుల సంఖ్య పెరుగుతోంది. వీరికి చికిత్స కొనసాగుతుండగానే, మరో 30 మంది విద్యార్థినులు అనార్యాగ్యం బారినపడ్డారు. అంబులెన్స్‌లో వారిని కూడా నిజామాబాద్‌కు తరలించారు.

## నేడు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల సీనియారిటీ జాబితా ప్రకటన

### 14న ఎడిట్ ఆప్షన్.. 15న ప్రధానోపాధ్యాయుల బదలీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీల కోసం 81,069 దరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల నేపథ్యంలో కొత్తగా దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయ సంఘాలకు బదలీలు, పదోన్నతులకు అదనపు పాయింట్లు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కోర్టు సంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వొద్దని నిర్ధారించిన నేపథ్యంలో కొత్తగా దరఖాస్తులను స్వీకరించారు. అయితే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ చేసుకుంటే సరిపోతుందని.. ఇపుడు అదనంగా అవకాశం వచ్చిన వారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. నిన్న, మొన్న అభ్యంతరాలను స్వీకరించారు. మంగళవారంతోపాటు నేడు(బుధవారం) సీనియారిటీ జాబితాను ప్రకటిస్తారు. 14న ఎడిట్ ఆప్షన్‌ను కల్పించారు. సెప్టెంబర్ 15న ఆన్‌లైన్‌లో ప్రధానోపాధ్యాయుల బదలీలు జరుపుతారు.

## జర్నలిస్టుల రైల్వేపాస్ పునరుద్ధరణకు కృషి చేస్తా: చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్దరణకు తనవంతు కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి రంజిత్‌రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. మంగళవారం తన నివాసంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే) ప్రతినిధులు జర్నలిస్టులకు రైల్వే పాసు పునరుద్దరణ జరిగేలా చూడాలని కోరారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్తానని ఎంపీ రంజిత్ రెడ్డి హామీ ఇచ్చారని యూనియన్ నేతలు తెలిపారు. రైల్వే పాసులు పునరుద్దరించాలంటూ లేఖ కూడా రాస్తానని చెప్పారని నాయకులు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విష యంపై యూనియన్ నేతలు కోరగా.. ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని ఈ విషయంలో సీఎం కేసీఆర్ సాను కూలంగా ఉన్నారని ఎంపీ చెప్పారని యూనియన్ నేతలు అరుణ్‌కుమార్, గండ్ర నవీన్, రాజశేఖర్, సాగర్, భయ్యా దామోదర్, రమేష్ తెలిపారు.

## బిసి గురుకుల వ్యవసాయ మహిళా కాలేజీల్లో దరఖాస్తులు ఆహ్వానం

### 30 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో బీఎస్సీ(హానర్స్) అగ్రికల్చర్ కోర్సులో 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్వహించిన అగ్రిసెట్-2023 ప్రవేశ పరీక్షలో అర్హులైన విద్యార్థినులు మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు సూచించారు. వనపర్తి మరియు కరీంనగర్‌లో ఉన్న మహిళా కాలేజీల్లో కోర్సులను అందిస్తున్నట్టు తెలిపారు. మహిళా వ్యవసాయ కాలేజీల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినులు ఈ నెల 30వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని మల్లయ్య భట్టు సూచించారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు రిటైర్మెంట్ 65కు పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ఉద్యోగ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచుతూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా వివిధ సౌకర్యాలను కల్పించింది. ఈ మేరకు వీటికి సంబంధించి మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్రంలో ఉన్న మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్పు చేసింది. అలాగే అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు పదవీ విరమణ వయసు పెంచింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు నాటికి 65 ఏళ్ల రిటైర్మెంట్ వయస్సును నిర్దేశించింది.

## చీకోటి ప్రవీణ్‌కు చేదు అనుభవం.. బిజెపిలో చేరిక వాయిదా?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** బిజెపిలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్న క్యాసినో నిర్వాహకుడు చికోటి ప్రవీణ్‌కు చుక్కెదురైంది. బిజెపిలో చేరడానికి పెద్ద ఎత్తున తన అనుచరులతో కలిసి సంతోష్‌నగర్ నుంచి ర్యాలీగా... నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చీకోటి వచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోసం చీకోటి,తన అనుచరులు పడిగాపులు కాశారు. చీకోటి రాకముందే పార్టీ కార్యాలయం నుంచి కిషన్‌రెడ్డి వెళ్లిపోయారు. దీంతో హంగు ఆర్భాటాలతో వచ్చిన చీకటి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసేది లేమీ లేక పార్టీ కార్యాలయం నుంచి చీకోటి వెనుదిరిగి వెళ్లిపోయారు.

## చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానం సరికాదు: బండి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ఎపీ ప్రభుత్వం అరెస్ట్ చేసిన విధానం సరైంది కాదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిని, ప్రతిపక్షనేతను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ఏ మాత్రం సమంజసం కాదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమిత్‌షా తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఒక్కరోజు ముందే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హైదరాబాద్‌కు రానున్నారు. ఈనెల 16న రాత్రి 7.55 గంటలకు ఔరంగాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా సిఆర్పిఎఫ్ సెక్టార్స్ ఆఫీసర్స్ మెస్‌కు చేరుకుని ఆ రోజు రాత్రి అక్కడే బస చేస్తారు. 17న ఉదయం సికింద్రాబాద్ పరేడ్ మైదాన్‌కు చేరుకుని తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు.

# బిసి వర్గాల్లో రాజ్యాధికారం సాధించుకోవాలనే ఆకాంక్ష లేదు

- ఇక సమరమే, పోరాటమే అజెండాగా ముందుకు సాగుతాం: ఎమ్మెల్యే ఈటల రాజేందర్



మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వడ్డెర సంఘం సదస్సులో మాట్లాడుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీవర్గాలు అడ్డుక్కునే స్థితిలో ఉన్నారే తప్ప పోరాడి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలనే ఆకాంక్షతో లేరని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 52 యేళ్ల చరిత్రలో ఒక్కరన్న బీసీ జాతి నుంచి ముఖ్యమంత్రి అయ్యారా, మనకు తెలివి లేదా, తెలివి ఎవరి అబ్బసొత్తుకాదని, ఇన్నాళ్లు ఏ ఒక్క సిఎం పదవి వైపు కన్నెత్తి కూడా చూడలేదని, ఇప్పుడు అడ్డుకోవడానికి సిద్ధంగా లేమని, పోరాటమే ఎజెండాగాముందుకు సాగుతామని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్యారంగుల నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు సమయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు శివరాత్రి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి గండికోట కృష్ణ, కోశాధికారి బొంత నాగరాజు, గోగుల రమేశ్, ఉపాధ్యక్షుడు పల్లపు రవీందర్, ఎం.సతీష్, రాపోలు సమ్మయ్య, ఒర్సు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సదస్సులో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆకలికి పరిష్కారం చూపే బాధ్యత మాదేనని అన్నారు. పెన్షనర్లకు డబ్బులు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఈ జాతులను మోసం చేసిన వ్యక్తి కెసిఆర్ అని, వృత్తులున్నా టెక్నాలజీ పరిశ్రమను తగ్గించాలే తప్ప జీవనోపాధిని పోగొట్టుకోవద్దని, వృత్తిలో కొనసాగుతున్న వారు కేవలం జీవనోపాధి కోసమే ఉన్నారని, గుట్టను గ్రానైట్ కంపెనీలు కనుమరుగు చేస్తున్నాయని, గుట్టల కేటాయింపులో వృత్తి చేసుకునే వడ్డెరలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చాలని, బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పని చేస్తుందని అన్నారు. ఓటుని అంతరాత్మ, నీ ఆత్మగౌరవ ప్రతీక అని, ఓటు కొనుక్కుంటే దొరికేది కాదు, అడ్డుక్కుంటే వచ్చేది కాదని, మనం నిర్ణయించుకుంటే మనలల్ని ఎవరు కొనలేరని, అలా జరిగి ఉంటే హుజురాబాద్‌లో నేను గెలిచేవాన్నికాదని అన్నారు. ఇప్పటికైనా అగ్రకులాల కుట్రలను గ్రహించి బీసీలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలనకు చరమగీతం పాడినప్పుడే బహుజనులకు సముచిత గౌరవం దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 52 బీసీ కులాలు ఉన్నప్పటికీ అనేక కులాలు అసెంబ్లీ, పార్లమెంట్‌లో అడుగుపెట్టలేదని, కనీసం సర్పంచ్‌లు కూడా కాలేదని అన్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వడ్డెరులకు చట్టసభలో ప్రాతినిధ్యం కల్పించడంలో గత ఆధిపత్య పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.

# శ్రీలంకపై టీమిండియా విక్టరీ

### 41 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి

**కొలంబో, సెప్టెంబరు 12 :** ఆసియాకప్ టోర్నీలో టీమిండియా శ్రీలంక జట్లమధ్య జరిగిన సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. శ్రీలంక లోయర్ ఆర్డర్ బ్యాటర్లు పోరాడినా కీలక సమయాల్లో వికెట్లు తీసిన భారత బౌలర్లు జట్టును గెలిపించారు. 214 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 41.3 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌట్ అయింది. దాంతో భారత్ 41 పరుగుల తేడాతో శ్రీలంకపై విజయం సాధించింది. సూపర్‌ఫోర్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారత్ చివరి మ్యాచ్ ఆడకుండానే ఫైనల్‌కు చేరుకుంది. దునిత్ వెల్లాలగె 46 బంతుల్లో 42 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మూడుఫోర్లు ఒకసిక్స్ కూడా సాధించాడు. ధనంజయ డిసిల్వా 66 బంతుల్లో 41 పరుగులుచేసాడు. ఐదుఫోర్లుసాధించాడు. ఈపోరాటం వృధా అయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్‌నాలుగు వికెట్లు సాధించాడు. రవీంద్రజడేజా బుమ్రా చెరో రెండు వికెట్లు తీసారు. టీమిండియా తన చివరి మ్యాచ్‌ను ఈనెల 15న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. సెప్టెంబరు 14న పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్య జరిగే మ్యాచ్‌లో గెలిచే జట్టు సెప్టెంబరు 17న జరిగే ఫైనల్లో భారత్‌తో తలపడుతుంది. 214 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను భారత బౌలర్లు కట్టడిచేసారు. దాంతో శ్రీలంక 99 పరుగులకే ఆరువికెట్లను కోల్పోయింది. ఈ దశలో భారత్ విజయం నల్లేరుమీద నడకే అనిపించింది. అయితే ఇక్కడే శ్రీలంక నుంచి ఊహించనిప్రతిఘటన ఎదురయింది. బౌలింగ్‌లో ఐదు వికెట్లతో మెరిసిన వెల్లాలగె ధనంజయ డిసిల్వాలు పోరాటంచేసారు.




ఒక్కోపరుగునుచేరుస్తూ లక్ష్యంవైపు నడిచారు. ఆరో వికెట్‌కు 63 పరుగులు జోడించారు. అయితే బౌలింగ్‌కు వచ్చిన జడేజా డిసిల్వాను ఔట్‌చేసాడు. ఆ తర్వాత శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎంతోసమయం పట్టలేదు. వెల్లాలగె నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన దాంతో భారత్ 49.1 ఓవర్లలో 213 పరుగులకుఆలౌట్ అయింది. రోహిత్‌శర్మ 48 బంతుల్లో 53పరుగులుచేసాడు. ఏడు ఫోర్లు,రెండు సిక్సర్లు అర్ధసెంచరీతోరాణించాడు. ఇషాన్‌కిషన్ 33, కెఎల్‌రాహుల్ 39 ఫర్వాలేదనిపించారు. వీరు మినహా మిగిలిన వారు చతికిలపడ్డారు. వెల్లాలగె ఐదు వికెట్లు తీసాడు చరిత్ అసలంక నాలుగు వికెట్లతో మెరిసాడు.

# సైబరాబాద్ పోలీసులకు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి ముఠాలు

- ఆయుధాలు, రూ.3 కోట్ల విలువైన గంజాయి జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్ పరిధిలో గంజాయి రవాణా ఆగడం లేదు. ఎపిలోని మారుమూల ప్రాంతాలలో సాగవుతున్న గంజాయిని ప శ్చిమ, ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన స్మగ్లర్లు తక్కువ ధరకు ఖరీదుచేసి వాటిని తమ రాష్ట్రాలకు వాహనాలలో తరలిస్తుండడం కొనసాగుతూనే వుంది. ఈ క్రమంలో సైబరాబాద్ పోలీసులు రెండు అంతర్రాష్ట్ర గంజాయి ముఠాలను పట్టుకుని తుపాకి,తూటాలతో పాటు మూడు కోట్ల రూపాయల విలువచేసే గంజాయిని జప్తు చేశారు. వివరాలను సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర మంగళవారం మీడియాకు వెల్లడించారు. మొదటి ముఠాను మేడ్చల్ ఎస్‌ఒటి, దుండిగల్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకోగా రెండో ముఠాను రాజేంద్రనగర్ ఎస్‌ఒటి, నార్సింగి పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. మొదటి ముఠా వివరాలు.. ఉత్తరప్రదేశ్ లోని దక్షిణ కాలాపూర్‌కు చెందిన మహమ్మద్ ఇనాం (30), ముజఫర్‌నగర్‌కు చెందిన మహమ్మద్‌సాద్ (21), హరియాణా పానిపట్‌కు చెందిన బంటి కశ్యప్ (26), లలిత్ కుమార్ కశ్యప్ రాజ్‌పుత్ (20) ముఠాగా ఏర్పడి యుపిలో దొంగతనాలు, నేరాలకు సంబంధించి 11 కేసులున్నాయి. ఈ ముఠా ఎపిలోని అరకులోయ నుంచి గంజాయిని స్మగ్లింగ్ చేస్తూ మహారాష్ట్రకు తరలిస్తూ అక్కడి స్మగ్లర్లకు అమ్మసాగింది. వీరికి అరకులోయకు చెందిన సుభాష్ గంజాయిని అమ్ముతుండగా వీరు దీనిని మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన బబ్లూ షిండేకి ఈ సరుకును అందిస్తున్నారు. కాగా తమ కార్యకలాపాల కోసం ఈ ముఠా ఒక తుపాకిని, 14 తూటాలను, రెండు మ్యాగజైన్లను ఆస్ మహమ్మద్ అనే వ్యక్తి నుంచి ఖరీదు చేసింది. గంజాయి వున్న వాహనాన్ని ఇనాం, సాద్‌లు తీసుకురాగా ఈ వాహనానికి ఎస్కార్ట్‌గా బంటి కశ్యప్, లలిత్ కుమార్ మారుతి స్విఫ్ట్ కారులో ముందుగా వచ్చారు. కాగా ఈ ముఠాకు సంబంధించి పక్కా సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్‌ఒటి, దుండిగల్ పోలీసులు ఓఆర్ఆర్‌పై నిఘా వుంచి మంగళవారం పట్టుబడింది. రెండు వాహనాలలో వున్న నలుగురు నేరగాళ్లు, మొదటి వాహనంలో వున్న 508 కిలోల గంజాయి, అందులోనే వున్న తుపాకి, 14 తూటాలు, మ్యాగజైన్లు, ఏడు సెల్‌ఫోన్లు, 10,500 రూపాయల నగదు జప్తు చేశారు. దీని విలువ కోటీ 49 లక్షల రూపాయలకు పైగా వుందని తేలింది. కాగా రెండవ ముఠాలో మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చెందిన విశాల్ చంద్రకాంత్ షిండే, సాగర్ బబన్ దేశ్ ముఖ్‌లు నేరగాళ్లుగా వున్నారు. ఈ ముఠాలో ప్రధాన నేరగాడు రాజమండ్రికి చెందిన రహమాన్. ఇతను ఎపిలోని తనకు తెలిసిన లోకల్ నేరగాళ్ల నుంచి తక్కువ ధరకు గంజాయి ఖరీదు చేసి దానిని విశాల్ చంద్రకాంత్, సా గర్ బబన్‌కు అమ్ముతుంటాడు. దీనిని రహమాన్ ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని మరోనేరగాడికి వీరిద్దరు ఇచ్చేవారు. ఈ వాహనంలో కూరగాయలు వుంచే ఖాళీ డబ్బాలు వుంచాడు. అనంతరం గంజాయి వున్న వాహనాన్ని విశాల్ చంద్రకాంత్, సాగర్‌బబన్‌లు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో రహమాన్ సూచించిన నేరగాడికి ఇచ్చేందుకు తరలిస్తుండగా మంగళవారం ఓఆర్ఆర్‌పై రాజేంద్రనగర్ ఎస్‌ఒటి, నార్సింగి పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా విశాల్ చంద్రకాంత్, సాగర్‌బబన్‌లు మూడు సెల్‌ఫోన్లతోపాటు గంజాయివున్న డిసిఎంలో దొరికిపోయారు.



అంతర్రాష్ట్ర గంజాయి ముఠాల నుంచి జప్తు చేసిన గంజాయి ప్యాకెట్లను పరిశీలిస్తున్న కొత్వాల్ స్టీపెన్‌రవీంద్ర తదితరులు

## మేడ్చల్ మేనా ఎక్కేదెవరో!

≫ ఉంటూ అసంతృప్తిలోనే ఉన్నట్లు తెలుస్తుంది. పోటీ చేయాలన్నా పార్టీ మారాలా..? లేక ఒక వేళ కాంగ్రెస్ టికెట్ లభిస్తే వెళ్లాలా అనే అలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం మాత్రం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సైలెంట్‌గా ఉంటున్నారు. మరీ ఈ సారి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ జనరల్‌కు దక్కుతుందా లేక బిసికి దక్కుతుందా అనే విషయం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగ మారింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు మాత్రం జనరల్‌కు వచ్చినా, బిసికి టికెట్ వచ్చినా కలిసి పని చేస్తామని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్)లు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఇరువురు కూడ విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ జనరల్‌కు కేటాయిస్తే హరివర్ధన్‌రెడ్డికి, బిసికి కేటాయిస్తే వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్)కు దక్కుతుందన్న విశ్వాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం ఉన్నారు. అయితే మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ టికెట్ కోసం వీరితో పాటు మరో నలుగురు కాంగ్రెస్ నాయకులు ఆర్.మల్లేశ్‌గౌడ్, పి.మహిపాల్‌రెడ్డి, పి.బాలేశ్, జి.రవిలు కూడ టిపిసిసి గాంధీభవన్‌లో ధరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇదీ ఇలా ఉండగ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి సన్నిహితుడు మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ (స్థానికుడు) కూడ బిఆర్ఎస్‌లో గుర్తింపు లేకుండ పోతుందని ఎలాంటి అవకాశాలు దక్కటం లేదని భావించి కాంగ్రెస్‌లో చేరి మేడ్చల్ నుంచి కాంగ్రెస్ టికెట్ పొందటానికి ప్రయత్నిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందనే విషయం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగ మారింది. వీరితో పాటు మేడ్చల్ నుంచి ఇతరులలో తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ కోదండరామ్‌లు కూడ పోటీ చేయటానికి ఆసక్తిని చూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే మేడ్చల్ కాంగ్రెస్ జనరల్ కేటగిరికి అవకాశం ఇస్తుందని హరివర్ధన్‌రెడ్డి ధీమాలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి గతంలో ఓ సారి మేడ్చల్ నుంచి కాంగ్రెస్ టికెట్ హరివర్ధన్‌రెడ్డి పోటీ చేసి ఓటమిని చవిచూడటం జరిగింది. ఈ సారి కాంగ్రెస్ టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాలో హరివర్ధన్‌రెడ్డి ఉన్నారు. అదే విధంగ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఈ సారి బిసిలకు దక్కుతుందని, తనకే దక్కుతుందన్న నమ్మకంలో తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఉన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ బిసిలకు 34శాతం టికెట్లు ఖరారు చేస్తుందని తనకే దక్కుతుందన్న విశ్వాసంలో వజ్రేశ్‌యాదవ్ ధీమాలో ఉన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్) గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఓ పర్యాయం, మరో పర్యాయంలో తెలుగుదేశం పార్టీ నుంచి మేడ్చల్ టికెట్‌లు పొంది పోటీ చేసి ఓటమిని చవిచూడటం జరిగింది. అయితే వీరు ఇద్దరు కూడ స్థానికులుగా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన వారు కావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ ప్రజల్లో హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు ఉంటున్నారు. వీరు ఇద్దరు కూడ మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగ ఉంటూ పార్టీ క్యాడర్‌లో, ప్రజల్లో ఉంటూ వస్తున్నారు. ఇక ఈ సారి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ మాత్రం మంత్రి మల్లారెడ్డిని అన్ని విధాలుగ ఎదుర్కొనటానికి ధీటైన నాయకునికి, గెలిచే సత్తా ఉన్న నాయకునికి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తుంది. తనకే దక్కుతుందన్న ధీమాలో ఆ ఇరువురు నాయకులు ఉండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఏది ఏమైనా మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఇరువురిలో ఏ ఒక్కరికైనా దక్కవచ్చుని, ఒకవేళ రాజకీయ పరిణామాల మధ్య లేదా కొత్త వారికి ఏమైనా ఇస్తారా అనేది కూడ వేచి చూసే పరిస్థితి కూడ రానుందా అనేది ప్రశ్నార్థకంగ మారింది. ఇక అందరి దృష్టి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందోనని ఎదురుచూపుల్లో పార్టీ నాయకులు పడ్డారు. మేడ్చల్ నుంచి నక్క ప్రభాకర్‌గౌడ్ గతంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తక్కువ ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడటం జరిగింది. మరో సారి మేడ్చల్ నుంచి పోటీ చేయాలన్న ఆలోచనలో నక్క ప్రభాకర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ఓ కీలక నాయకుని ద్వారా చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతుంది. ఆయన గత ఎన్నికల్లో మేడ్చల్ నుంచి బిఎస్‌పి అభ్యర్థిగా కూడ పోటీ చేసిన సంగతి తెలిసిందే. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఈ సారి ఉత్కంఠత భరితంగ మారుతుంది. మరీ ఇంతకీ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందోనన్న విషయం చర్చనీయాంశంగ మారింది. ఇది ఇలా ఉండగ మేడ్చల్ నుంచి పలు సార్లు బిజెపి అభ్యర్థిగ కొంపల్లి మోహన్‌రెడ్డి పోటీ చేసి ఓటమిని చవిచూడటం జరిగిన సంగతి తెలిసిందే. ఈ సారి మళ్లీ ఆయనకే ఇస్తారా కొత్త వారికి ఇస్తారా అనేది తేలాల్సి ఉంది. మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి కూడ మేడ్చల్ బిజెపి టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. మరీ మేడ్చల్ నుంచి పాతవారికే ఇస్తారా కొత్త వారికి ఇస్తారా అనేది తేలాల్సి ఉంది. మేడ్చల్ నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు వారితో పాటు బిజెపి టికెట్ కోసం ధరఖాస్తులు చేసుకోవటం కూడ జరిగిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మేడ్చల్ బరిలో మంత్రి మల్లారెడ్డిని ధీటుగా ఎదుర్కొనే నాయకులను పార్టీ ఖరారు చేస్తుందా అనేది వేచి చూడాల్సిందే మరీ..

## కిలో టమాటా 80 పైసలు

### భారీగా పెరిగిన సాగు విస్తీర్ణం, దిగుబడి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఇటీవల కిలో 300 రూపాయలు వరకూ పలికిన టమాటా ధరలు ఇప్పుడు దారుణంగా పడిపోయాయి. కర్నాటక, మహారాష్ట్రల నుండి తెలంగాణకు టమాటాలు ప్రతీ రోజూ దిగుమతి కావడం సర్వసాధారణమైన నేపథ్యంలో ఇప్పుడు ఆ రాష్ట్రంలో వాటి ధరలు భారీగా పడిపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. మహారాష్ట్రలోని లాతూర్‌లో టమాటా పంటను కిలో 80 పైసలకే విక్రయించాల్సి న పరిస్థితి నెలకొంది. హోల్‌సేల్ మార్కెట్‌లో టమాటా ధరలు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో టమాటా పంటను పండించిన రైతులు వాటిని కోసిన కూలీలకు కూడా సొమ్ము రాని పరిస్థితి ఉత్పన్నమైంది. దీంతో టమాటాలను కోయకుండా పశులకు మేతగా ఉపయోగిస్తున్నారు. అధిక ఉత్పత్తి కారణంగా టమాటా దిగుబడి భారీగా పెరిగి సరఫరా ఇబ్బడిముబ్బడిగా అవుతోంది. మార్కెట్లకు పెద్ద ఎత్తున టమాటాలు దిగుమతి అవుతుండటంతో టమాటా ధర భారీగా పతనమైంది.

# ఆదరిస్తున్న అందరికీ థాంక్స్

నవీన్ పోలిశెట్టి, అనుష్క జోడీగా నటించిన చిత్రం 'మిస్‌శెట్టి–మిస్టర్ పోలిశెట్టి'. రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. సినీప్రముఖుల ప్రశంసలుకూడ అందుకుంది.. తెలుగు రాష్ట్రాల్లో మంచి కలెక్షన్లు రాబడుతోంది. యుఎస్‌లో వన్ మిలియన్ మార్క్



అందుకుంది.. ఈ సినిమాను ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు, అభిమానులకు అనుష్క థాంక్స్ తెలిపారు. కాగా ఈ గురువారం మహిళల కోసం ఈచిత్రం స్పెషల్‌షోను ప్రదర్శించబోతున్నారు. ఈ నేపథ్యంలో అనుష్క మాట్లాడారు. మా చిత్రాన్ని ఇంతలా ఆదరిస్తున్నందుకు థాంక్స్ అన్నారు. మీ సందేశాలు, ట్వీట్స్, ప్రేమ చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈ గురువారం ఎపి, తెలంగాణలోని థియేటర్లలో లేడీస్ కోసం మా చిత్రం స్పెషల్‌షో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. మీ స్పందన కోసం వేచి చూస్తుంటామని అన్నారు.

# నిఖిల్ 'స్వయంభూ' విశేషాలు

హీరో నిఖిల్, భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలోతన ల్యాండ్ మార్క్ 20వ సినిమా స్వయంభూ కోసం నెలరోజులపాటు కఠోర శిక్షణ కోసం ఇటీవల వియత్నాం వెళ్లారు.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ పాన్‌ఇండియా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. నిఖిల్ లెజడరీయోధుడు పాత్రలో నటించేందుకు ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపుస్వారీలో శిక్షణ తీసుకుంటున్నారు.. అద్భుతమైన వార్ సీక్వెన్సులు ఉండే ఈసినిమాలో నిఖిల్ ఎక్స్‌టార్డినరీ స్టం



ట్స్ చేయబోతున్నారు. తాజా సమాచారం ఏంటంటే అందం, అభినయంతో బ్యాక్‌టు బ్యాక్ బ్లాక్‌బస్టర్స్‌తో దూసుకుపోతున్న సంయుక్త ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంద.. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పెద్ద కోట ముందు నిండైన ఆభరణాలతో విగ్రహం రూపంలో యువరాణిలా సంయుక్త కన్పిస్తోంది. ఆమె చేతిలో ఒక పక్షి కూడ ఉంది. సంయుక్త పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. స్వయంభూ హైబడ్జెట్ మూవీ.

# 'తంతిరం' టీజర్‌కు అనూహ్య స్పందన

సినిమా బండి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ గుర్రం, ప్రియాంక శర్మ జంటగా నటించిన చిత్రం తంతిరం... ముత్యాల మెహర్ దీపక్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రానికి శ్రీకాంత్ కండ్రగుల



నిర్మాత. షూటింగ్ పూర్తిచేసుకుంది. త్వరలో విడుదలకు సిద్ధమైంది.. తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. హారర్ అంశాలతోకూడిన కుటుంబ కథా చిత్రమన్నారు.. భార్యభర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే, వారి దాంపత్య జీవితం ఎలా ఉంటుందో ఆసక్తిరేకెత్తించేలా టీజర్ ఉంది. 82సెకన్ల టీజర్ వీడియోకు మంచి స్పందన వస్తోంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# సిల్వెస్టర్ స్టాలోన్ 'ఎక్స్‌పెండబుల్స్–4'

యాక్షన్ స్టార్ సిల్వెస్టర్ స్టాలోన్ మెయిన్ లీడ్‌రోల్‌లో నటించిన ఎక్స్‌పెండబుల్స్–4 విడుదలకు సిద్ధమైంది. ఈచిత్రం సిరీస్ డేవిడ్ కల్లాహం సృష్టించిన పాత్రల ఆధారంగా రూపొందించబడింది. ఎక్స్‌పెన్‌డబుల్స్ అనేది స్పెన్సర్ కోహెన్. విమ్మర్, డాగర్ హార్ట్ కథ ఆధారం గా



కర్ట్ విమ్మర్, టాడ్ డాగర్‌హార్ట్, మాక్స్ ఆడమ్స్ స్క్రీన్‌ప్లే నుంచి స్కాల్‌వా దర్శకత్వం వహించిన రాబోయే అమెరికన్ యాక్షన్ చిత్రం.. ఇది ది ఎక్స్‌పెండబు ల్స్3కి సీక్వెల్.. ఈ సినిమా ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ, భాషల్లో సెప్టెంబర్ 22న విడుదల కానుందని పివిఆర్ పిక్చర్స్ తెలియజేసింది. మల్టీవిజన్ మల్టీమీడియా ఇండియా ప్రై.లి. సమర్పిస్తోంది. యుఎస్‌ఎ రష్యామధ్య యుద్ధాన్ని నివారించటానికి, డేర్ డెవిల్ ది ఎక్స్‌పెండబుల్స్‌జట్టు, నిరో ధించే అద్భుతమైన మిషన్‌తో ఈచిత్రం సాగుతుంది.




న్యూ ఫొటోషూట్: నోరా ఫతేహి

# 'రూల్స్ రంజన్' రిలీజ్ డేట్

ఎఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతా కంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం రూల్స్ రంజన్.కిరణ్ అబ్బవరం నేహాశెట్టి జంటగా నటిస్తున్నారు. రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తు న్నారు. రింకు కుక్రెజ నిర్మాత... అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్న ఈసినిమా నుంచి ఇప్పటికే విడు దలైన పాటలకు, ప్రచార చిత్రాలకు అద్భుత



మైన స్పందన వచ్చింది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ వినోదంలో ముంచెత్తింది. వినోద భరితంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 6న థియేటర్లలో భారీస్థాయిలో విడుదల కానుంది. ఈమేరకు మేకర్స్ తెలిపారు. దీంతోపాటు ఆకట్టుకునేలా నూతన ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.

# ఈ సినిమా చేయటం నా అదృష్టం

రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్ వర్క్స్‌లో మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం చాంగురే బంగారు రాజా.. సెప్టెంబర్ 15న విడుదల కానుంది. సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ



చిత్రాన్ని ఫ్రైమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మించారు.. కార్తీక్ రత్నం హీరోగా నటిస్తుండగా, గోల్డీ నిస్సీ హీరోయిన్.. రవిబాబు, సత్య ఈచిత్రంలో ఇతర ప్రధాన తారాగణం. శ్వేత కాకర్లపూడి, షాలిని సంబు ఈచిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్లు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి స్పందనతో సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. సెప్టెంబర్ 15న వినాయక చవితి సందర్భంగా విడుదల కానుంది.. హీరో కార్తీక్ రత్నం మీడియాతో మాట్లా డారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. కామెడీ, థ్రిల్ యాక్షన్ అన్నీ ఉంటాయి. కుటుంబం కలిసి ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా చూడదగ్గ మూవీ. రంగురాళ్ల నేపథ్యంలో ఈ కథ ఉంటుంది. ఇందులో నాలుగు గ్యాంగ్‌లు ఉంటాయి. దాదాపు సినిమా అంతా గ్యాంగ్‌ల చేజింగ్ ఉంటుంది. రవితేజగారికి సినిమా చాలా బాగా నచ్చింది. సత్య నిత్య ట్రాక్‌ను హిలేరియస్‌గా ఎంజాయ్ చేశారు. రవితేజగారి నిర్మాణంలో నటించటమే క్రేజీగా అన్పిస్తుంది. ఇందులో అందరూ కొత్తవాళ్లే. నేనుచేసిన శ్రీరంగనీతులు చిత్రం రిలీజ్‌కు రెడీగా ఉంది.

# 'కోట బొమ్మాళి పిఎస్' సాంగ్ రిలీజ్

తెలుగులో అనేక సినిమాలు నిర్మించ సూపర్‌హిట్లు అదుకుంది గీతా ఆర్ట్స్2 సంస్థ. జిఎ2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా అనేక చిత్రాలు వచ్చాయి కూడ. అంతేకాదు ఇతర భాషా చిత్రాలను కూడ తెలుగులో రిలీజ్ చేసి మంచి సక్సెస్‌లు అందుకున్నారు. తాజాగా మలయాళంలోని నాయాట్టు కి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్ పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకు బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలోనటిస్తున్న ఈసినిమాలో వరలక్ష్మిశరత్ కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది.. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక



పాత్రలు పోషిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.. ఇపుడు ప్రమోషన్స్‌ను ప్రారంభించారు.. సోమవారం ఇందులోని మొదటిపాటను విడుదల చేశారు.. ఇప్పటికే హుక్‌స్టెప్ ద్వారా విడుదలచేసినపాట ప్రోమోకు మంచి స్పందన వచ్చింది..లింగి లింగి లింగిడి .అంటూ శ్రీకాకుళం మాస్ జానపద పాటకు రేలారే ఫేమ్ రఘు సాహిత్యం అందించారు. స్వయంగా ఆలపించారు. అందరినీ ఆకట్టుకుంటోంది..కలర్‌ఫుల్ సెట్‌లో రాహుల్ విజయ్ శివానితో కలిసి శ్రీకాంత్‌చేసిన డాన్స్ ఆకట్టుకుంది. హీరోయిన్ శ్రీలీల విడుదల చేసిన ఈ పాటకు యూత్‌లో మంచి క్రేజ్ వచ్చింది.. దీంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. తేజ మార్ని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

# ఆడియెన్స్ న్యూటేస్ట్

హీరోయిన్ అవంతిక... మాయ, వైశాఖం, మీకు మాత్రమే చెప్తా వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్... ఇపుడు ఆమె కీలకపాత్రలో నటిస్తున్న వెబ్‌సిరీస్ 'అతిథి'. వేణు తొట్టెంపూడి హీరోగా నటిస్తున్నారు. ఈ వెబ్‌సిరీస్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌స్పెషల్స్‌గా రాబోతోంది.. రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై దర్శకుడు భరత్ వైజీ రూపొందిం చారు. ప్రవీణ్ సత్తారు షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది.. ఈ నేపథ్యంలో అవంతిక మిశ్రా మీడియాతో మాట్లాడింది. ఆమె మాటల్లోనే.. నీలకంఠ 'మాయన సినిమా ద్వారా నేను తెలుగు వారికి పరిచయం అయ్యా



ను... దాని తర్వాత బెంగళూరులో పైలట్ కోర్సులో జాయిన్ అయ్యాను.. వైశాఖం మూవీ తర్వాత తెలుగులో స్టార్స్ నటించిన రెండు మూడు చిత్రాలో ఆఫర్లు వచ్చాయి.. అయితే ఆ సినిమాలు లాక్‌డౌన్ వల్ల అలస్యం అవుతూ వచ్చాయి. కొన్ని ఆగా యి.. దీంతో తెలుగులో కొంత గ్యాప్ వచ్చింది. తమిళంలో రెగ్యులర్‌గా మూవీస్ చేస్తున్నాను... అతిథిలో క్యారెక్టర్‌కు కాంటాక్ట్ అయ్యారు.. నాకు కెరీర్‌లో విభిన్నమైన క్యారెక్టర్లు ప్రయత్నించాలని ఉంటుంది.. నేను తెలుగులోకి మళ్లీ వస్తున్నాను.. అన్న పుడు కొత్తగా కన్పించాలని అనుకున్నా... అతిథిలో నాకు అలాంటి అవకాశం దొరికింది. తెలుగు ప్రేక్షకుల మనసులో ప్లేస్ సంపాదించు కోవాలని నాకెపుడూ ఉంటుంది. ఈ వెబ్‌సిరీస్‌లో మాయ అనే క్యారెక్టర్ చేశాను. మాయ ఒక అందమైన అమ్మాయిగా కన్పిస్తాను.. ఆ తర్వాత దెయ్యంగా కన్పిస్తా... ఆమె ఒక మిస్టీరియస్ ఉమెన్... అయితే మీరు ట్రైలర్ చూసింది కొంతే... నా క్యారెక్టర్‌లో చాలా డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. వేణు గారితో నటించటం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది... ఆయన ఇచ్చిన సలహాలతో నేనుమరింత బాగా నటించగలిగాను. నటుడిగా ఆయన హ్యూమర్ ఎంత బాగుంటుందో మీ అందరికీ తెలుసు.. ఆయనది మంచి వ్యక్తిత్వం.మాయ క్యారె క్టర్ గా మారిపోయేందుకు నా బాడీ లాంగ్వేజ్‌ను మార్చుకున్నాను. నేను బయట చాలా హైపర్ యాక్టివ్‌గా ఉంటా.మాయ చాలా కామ్‌గా ఉంటుంది. రియల్ లైఫ్‌లో ఈ క్యారెక్టర్‌కు ఆపోజిట్‌గా ఉంటా. ఇవాళ ఆడియెన్స్ కొత్తదనం కోరుకుంటున్నారు. అలాంటి కొత్తదనంతోపాటు సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ అతిథిలో ఉంటాయి. డైరక్టర్ భరత్ టాలెంటెడ్ పర్సన్.. ఈసినిమాతో ఆయకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రస్తుతం గోలీసోడా అనే వెబ్‌సిరీస్ చేస్తున్నాను. మూడు తమిళ చిత్రాలు రిలీజ్‌కు రెడీగా ఉన్నాయి.

# 'రామన్న యూత్' ప్రీరిలీజ్ ఈవెంట్

యువ హీరో అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శక త్వం వహించిన చిత్రం 'రామన్న యూత్'. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది. ఈసినిమా ఈనెల 15న విడుదలకు రెడీ అవుతోంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా జరిపా రు. .హీరో విశ్వక్‌సేన్, ప్రియదర్శి, తిరువీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో, దర్శకుడు అభయ్ నవీన్ మాట్లా డుతూ, సినిమా తీయాలనేది




నా కల అన్నారు. స్నేహితులు, పేరెంట్స్ సపోర్ట్‌తో ఈసినిమా చేయగలిగినట్టు తెలిపారు. నాటీం నాకు పెద్దబలం అన్నారు. విశ్వక్‌సేన్‌కు థాంక్స్ అని అన్నారు. మంచి కథ ఉంటే పేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. ఈనెల 15న నాలైఫ్‌లో స్పెషల్‌డే అన్నారు. ఆ రోజును మా నాన్నకు అంకితమిస్తా అని అన్నారు. కార్యక్రమంలో అనిల్ గీల, యాదమ్మరాజు, తాగుబోతు రమేష్, అమూల్యరెడ్డి, సిల్లీ మాంక్స్, కోప్రొడ్యూసర్ శివ, తిరువీర్, ప్రియదర్శి మాట్లాడారు.

మేని మెరుపును సొంతం చేసుకోవడానికి మీరు చేయని ప్రయత్నమంటూ లేదా? జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి రకరకాల సబ్బులు వాడుతున్నారా? మొటిమల్ని నివారించుకోవడానికి పలు రకాల క్రీమ్‌లు రాసుకుంటున్నారా? అయితే మీ వంటగదినే బ్యూటీపార్లర్‌లా మార్చుకుంటే ఈ

# వంటగదే బ్యూటీ పార్లర్..



సమస్యలన్నింటినీ ఇట్టే అధిగమించవచ్చు. అవును.. వంటగదిలో లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఫేస్‌ప్యాక్స్ వాడితే ఇలాంటి చర్మ సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే..

**గుమ్మడితో గుబాళించే అందం..** కావల్సినవి: బాగా పండిన గుమ్మడి పండు గుజ్జు-2 చెంచాలు,ర తేనె- అరచెచా, పాలు - అర చెంచా, దాల్చిన చెక్క పొడి- పావు చెంచా. **తయారీ :** ముందుగా గుమ్మడి పండు గుజ్జును ఒక పాత్రలో తీసుకోవాలి. దీనిలో తేనె, పాలు దాల్చిన చెక్క, పొడి వేసి ముద్దగా కలుపుకోవాలి.



**షేషియల్ ఇలా...** ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకొని కొద్దిసేపు ఆరనివ్వాలి. తర్వాత తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 15 నుంచి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకొని మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలి. ఈ విధంగా 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే మీ ముఖం కాంతివంతమవుతుంది. గుమ్మడి పండులో విటమిన్'ఎ' ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కంటికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖంపై మొటిమలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**ఈస్ట్ పౌడర్‌తో ఇలా...**

కావాల్సినవి : కోడిగుడ్డు - ఒకటి, ఈస్ట్ పౌడర్- రెండు చెంచాలు, కలబంద గుజ్జు-ఒక చెంచా.
**తయారీ :** ముందుగా కోడిగుడ్డు తెల్లసొనను ఒక పాత్రలో తీసుకోవాలి. దానిలో ఈస్ట్ పౌడర్, కలబంద గుజ్జు వేసి ముద్దగా కలుపుకోవాలి.
**షేషియల్ ఇలా ...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఒ అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది.



**ఓట్స్‌తో...** కావాల్సినవి : ఓట్స్ - ఒక చెంచా, మీగడ లేని పెరుగు-మూడు చెంచాలు, తేనె-ఒక చెంచా.
**తయారీ :** మెత్తగా పొడి చేసిన ఓట్స్‌లో పెరుగు, తేనె వేసి ముద్దగా అయ్యేంత వరకు బాగా కలుపుకోవాలి.
**ఫేషియల్ ఇలా!...** ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేషియల్ వల్ల చర్మానికి మృదుత్వం, తాజాదనం వస్తాయి.

**కోడిగుడ్డుతో కోమలంగా...** కావాల్సినవి : కోడిగుడ్డు-ఒకటి, నిమ్మరసం-ఒక చెంచా, పెరుగు-ఒక చెంచా,
**తయారీ :** ముందుగా కోడిగుడ్డులోని తెల్ల సొనను వేరు చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిలో నిమ్మరసం, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.
**ఫేషియల్ ఇలా...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి పట్టించి దాదాపు 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత



గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కనీసం వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ చర్మంపై ఉండే జిడ్డు తొలగిపోయి కోమలంగా తయారవుతుంది. ❑

# చిరు ఆశే కోట్ల వ్యాపారమైంది..



**29 ఏళ్ల వయసులో ప్రేమ ఇల్లు వదిలేలా చేసింది. ఐదేళ్ల గడవకుండానే.. విధి ఒంటరి తల్లిగా పోరాడే పరిస్థితిని తెచ్చింది. ఆ సమయంలో ఆదుకున్న అమ్మానాన్నలను కొన్నాళ్లకే దూరం చేసి మరోసారి విషాదాన్ని తెచ్చిపెట్టింది. ఇలా అడుగడుగునా ఎన్నో ఆటుపోట్లు ఆమెతో సాహసం చేశాయి. అయినా సరే నాలుగు పదుల వయసులో వ్యాపారాన్ని ఆరంభించి.. రూ.1290 కోట్ల సామ్రాజ్యానికి అధినేత్రి అయ్యారు.. మీరా కులకర్ణి.**

లక్ష్యం బలంగా ఉంటే గడ్డిపరకను కూడా బ్రహ్మాస్త్రంగా మలచుకోవచ్చు' అనడానికి మీరా కులకర్ణి ఓ ఉదాహరణ. ఢిల్లీకి చెందిన మీరా.. చెన్నైలోని స్టెల్లా మేరీ కాలేజీ నుంచి ఫైన్ ఆర్ట్స్‌లో పట్టా తీసుకున్నారు. ఇరవై ఏళ్లప్పుడు ప్రేమించిన వ్యక్తి కోసం ఇల్లు వదిలారు. ఆ కాపురం ఇద్దరు పిల్లలు పుట్టేవరకూ సంతోషంగానే సాగింది. తర్వాత వ్యాపారంలో నష్టాలు అతడిని మద్యానికి బానిసయ్యేలా చేయడంతో నిత్యం నరకం చూశారామె. దాంతో పిల్లల జీవితాలైనా బాగుండాలని భావించి వారిని తీసుకుని పుట్టింటికి చేరారు. అయితే, వారి ఆదరణ లభించిందన్న సంతోషం మీరాకు ఎక్కువ రోజులు లేదు. కొన్నాళ్లకే తల్లిదండ్రులిద్దరూ మరణించడంతో మళ్లీ కష్టాలు తప్పలేదు. ఆ బాధ నుంచి బయటకు రావడానికి చాలా రోజులే పట్టాయి. ఉండటానికి ఇల్లు తప్ప చేతిలో చిల్లిగవ్వలేకపోవడంతో అందులోని ఓ భాగాన్ని అద్దెకిచ్చి ఆ డబ్బులతో పిల్లల్ని పోషించారు. రూపాయి రూపాయి పొదుపు చేసి ఒక్కో సమస్యనూ దాటి గట్టెక్కారు. పిల్లల్ని స్థిరపడేట్టు చేశారు.

**విద్యుత్ కోతలు ఉపాయాన్నిచ్చాయి....** కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదనీ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటే. కష్టాలతోనే కాపురం చేయక్కర్లేదని నాలుగు పదుల వయసులో అర్థమైంది మీరాకి. అప్పటికే అమ్మాయి దివ్యకు పెళ్లైంది. బాబు విదేశాల్లో చదువుకుంటున్నాడు. తరచూ విద్యుత్ కోతలతో అసహనానికి గురై సొంతంగా కొవ్వొత్తుల తయారీతో వ్యాపార ప్రయాణం ఆరంభించారు మీరా. ఆమెకు ఆయుర్వేద ఉత్పత్తులంటే ఇష్టం. మన మూలికలూ, ఎసెన్షియల్ నూనెలతో స్వయంగా సబ్బుల్ని తయారు చేసి వాడేవారు. బంధువులూ, స్నేహితులకు కానుకలుగా ఇచ్చేవారు. ఓసారి వాళ్లబ్బాయిని చూడటానికి అమెరికా వెళ్తే అక్కడికీ తీసుకెళ్లారు. వాటిని చూసిన వారు కొవ్వొత్తులతో పాటూ వీటినీ విక్రయిస్తే బాగుంటుందనడంతో ఆ ప్రయత్నం చేశారు. చేసినవన్నీ హాట్‌కేకుల్లా అమ్ముడుపోయేవి. దాంతో మరిన్ని చర్మ, కేశసంరక్షణ ఉత్పత్తులు తీసుకురావాలనుకున్నారు. కానీ ఇవి ఆధునికతరం ఉపయోగించేలా లేకపోవడంతోనే మర్కెట్‌లో అంతరం ఏర్పడిందని గుర్తించారామె. ఇందుకోసం ఆయుర్వేదం, సహజ ఉత్పత్తులపై తనకున్న జ్ఞానాన్ని ఉపయోగించి కొన్ని, బయోకెమిస్ట్‌ల సాయంతో మరికొన్ని ప్రయోగాలు చేశారు. మన మూలికలకు ఉన్న స్వాభావిక లక్షణాలు చెక్కుచెదరనివ్వకుండా, సహజ సువాసనను కోల్పోనివ్వకుండా ఈతరం అనువుగా వాడే ఉత్పత్తులెన్నో తెచ్చారు. అప్పటికి మీరా వయసు నలభై ఐదేళ్లు. ఈ వ్యాపారానికి ప్రారంభ పెట్టుబడి రెండు లక్షల రూపాయలు. ఇద్దరు ఉద్యోగులతో 'ఫారెస్ట్ ఎసెన్షియల్స్' కార్యకలాపాలు మొదలయ్యాయి. తర్వాత హరిద్వార్, లోఢ్సీల్లో కర్మాగారాలను ఏర్పాటు చేశారు.

**ప్రముఖ సంస్థలెన్నో...** ఈ వయసులో వ్యాపారం అవసరమా! పిల్లలు స్థిరపడ్డారు.. నువ్వు హాయిగా ఉండు' అంటూ మీరాకి చాలామందే సలహా ఇచ్చారు. ఆవిడ మాత్రం వెనుతిరిగి చూడాలనుకోలేదు. మొదట ఆయా ఉత్పత్తులను స్థానిక దుకాణాల్లో పెట్టి అమ్మేవారు. తర్వాత ఢిల్లీలోని హోటల్ హయత్ రీజెన్సీ సుబ్బుల్ని ఆర్డర్ చేశాక వీటికి ఆదరణ మరింతగా పెరిగింది. ఈ బ్రాండ్ ప్రత్యేకత తెలుసుకున్న అంతర్జాతీయ బ్యూటీ బ్రాండ్ ఎస్టీలాడర్ కంపెనీ ఛైర్మన్ లియోనార్డ్ లాడర్.. మీరాను అభినదించడానికి స్వయంగా వచ్చారు. ఆ సమయంలోనే భాగస్వామ్యంపై ఆసక్తి చూపించి 20 శాతం వాటాను కొనుగోలు చేశారు. తర్వాత కాలంలో ఈ సంస్థ దేశవ్యాప్తంగా 115 స్టోర్‌లు ప్రారంభించింది. తాజ్‌గ్రూప్, ది ఒబెరాయ్ వంటి 190కి పైగా ప్రముఖ హోటల్లువీళ్ల వినియోగదారులు. 120 దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంస్థ నికర విలువ రూ.1,290 కోట్లు అలా భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల్లో ఒకరిగా గుర్తింపు పొందారు మీరా. ❑




# అనుమానం ఏర్పడితే..

దంపతుల మధ్య అనుమానం ఏర్పడితే ఆ బంధం ఎంతోకాలం నిలవదు. ఆత్మన్యూనత చోటు చేసుకున్నప్పుడు ఎదుటి వారిపై అనుమానం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో చెబుతున్నారిలా..

అన్యోన్యంగా సాగే దాంపత్యాన్ని కూడా బీటలువార్చే శక్తి అనుమానానికి ఉంది. ఏ ఆధారమూ లేకుండా ప్రతీ క్షణం అనుమానించే భాగస్వామితో సంతోషంగా కలిసి జీవించలేరు. అనుమానం ఇరువురి మధ్య దూరాన్ని పెంచి, సాగుతుంది. సమస్య వచ్చినప్పుడు దంపతుల్దిరూ కూర్చొని మాట్లాడుకోవాలి. అవతలి వారితో ఏర్పడుతున్న సమస్యను ధైర్యంగా వారెదుటే చెప్పగలగాలి. అందులో ఎంత నిజం ఉందోఅడిగి తెలుసుకోవాలి. అనుమానానికి గురైన వారు తమపై ఏర్పడిన అభిప్రాయం తప్పు అయితే, దాన్ని వివరంగా చెప్పడానికి ప్రయత్నించాలి.

**మూడోవ్యక్తికి..** ఇతరులను అనుమానించేముందు దానికి కారణాలను ఆలోచించాలి. ఎవరో ఏదో చెబితే అనుమానిస్తున్నామా అనేది గుర్తించాలి. అలాగైతే మూడో వ్యక్తికి మాట్లాడే అవకాశం దంపతులివ్వకూడదు. నిజమేంటో తెలుసుకోకుండా తీవ్ర పదజాలంతో అవతలి వ్యక్తిని బాధ పెట్టకూడదు. ఇది భార్యాభర్తల బంధాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. ఏ సమస్య అయినా కలిసి చర్చించుకుంటే చాలు. పరిష్కారం దొరుకుతుంది.

**ఆత్మవిశ్వాసం..** అనుమానానికి గురైనవారు లేదా అనుమానించేవారు.. ఇద్దరూ తమ ఆత్మ విశ్వాసాన్ని పంపొందించుకోవడానికి ప్రయత్నించాలి. అపార్థం చోటు చేసుకున్నప్పుడు ఇరువురి మానసికారోగ్యాన్ని ప్రభావితం చేసి, మనసు, మెదడు సరైనరీతిలో ఆలోచించే గుణాన్ని కోల్పోయేలా చేస్తుంది. అటువంటి సమయంలో తీసుకునే నిర్ణయాలు సరైనవి కావు. అనుమానం పెను భూతమని గ్రహించి, దానికి దూరంగా ఉండటానికి కృషి చేయాలి. మనసు నిడా ఎదుటివారిపై అనుమానాన్ని నింపుకోకుండా, అవతలివారు చెప్పేది పూర్తిగా విని దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలి. లేదంటే మనసు సానుకూల ఆలోచనలతో నిండిపోయే ప్రమాదం ఉంది. ❑



# మార్కులే కాదు నైపుణ్యం ఉండాలి



**ప్రతి సంస్థకీ దరఖాస్తు చేస్తున్నా ఉద్యోగం రావట్లేదు! ఛీ అదృష్టం బాలేదు అనేసుకుంటున్నారా? సరైన దారి వెతక్కపోవడం.. నైపుణ్యాలు తగ్గడమూ కారణమే అంటున్నారు నిపుణులు.**

- ఏటా లక్షల్లో నిరుద్యోగులు జాబ్ మార్కెట్‌లోకి వస్తున్నారు. తక్కువ పోస్టులు.. దరఖాస్తు చేసేవారేమో వేలు. లక్ష్యల్లో, కాబట్టి, అర్హతలు మాత్రమే ఉంటే సరిపోదు. సంస్థ చూస్తున్న నైపుణ్యాలను చెక్ చేసుకొని.. అవి మీలో ఎంతవరకూ ఉన్నాయో సరిచూసుకోండి.
- సంస్థలు కొత్తవారిని తీసుకొని మొదట్నుంచీ శిక్షణ ఇవ్వడం కంటే.. అనుభవం ఉన్న వారిని ఎంచుకోవడం మేలనుకుంటాయి. తొలి ఉద్యోగం అనుభవమోలా అంటారా? ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే ఇంటర్న్‌షిప్, సంబంధిత ఆన్‌లైన్ కోర్సులు చేయండి. మార్కులు ...న్నాయి. ఇంటర్వ్యూకు బాగా కష్టపడుతున్నారు. కనిపించిన రెజ్యూమెకు అదనపు విలువచూకూరుతుంది.
- అవకాశాలు తెలియాలంటే సంబంధిత సంస్థల వెబ్‌సైట్‌లకు వెళ్లడం, ఉద్యోగావకాశాలు చూపే వెబ్‌సైట్లలో నమోదు చేసుకుంటే సరిపోదు. ప్రొఫెషనల్స్‌తో పరిచయాలు చేసుకోండి. సోషల్ మీడియాలోనూ దీనికి సంబంధించిన గ్రూపులు ఉంటున్నాయి. వాటిల్లో చేరినా ఖాళీల వివరాలు తెలుస్తాయి.
- రెజ్యూమె సరిగానే ఉందా? ఆకర్షనీయంగా లేని కవర్ లెటర్, వివరాలు పొందుపరిచే విధానం కూడా స్క్రీనింగ్ దశను దాటలేవు. ఇవన్నీ దాటినా.. ఇంటర్వ్యూలో పోతోందా? అతిగా భయపడటం.. కంగారు.. మధ్యలోనే ఆగిపోవడం.. ఇవన్నీ మీరు సిద్ధంగా లేరనే సంకేతాలిస్తాయి. అలాంటప్పుడూ ఉద్యోగం ఇవ్వరు. ఇవన్నీ సరిచూసుకొని ప్రయత్నించండి. కొలువులో సులువుగా కుదురుకోగలుగుతారు. ❑

**చెలి చిట్కా**

బాదంలో విటమిన్-ఇ, మాంసకృతులు సమృద్ధిగా ఉంటాయి. ఇతర పోషకాలు కూడా ఎక్కువే. బరువు తగ్గాలను కు నేవారు రోజుకు నాలుగైదు బాదం నానబెట్టి పొట్టు తీసి తినాలి. ఇవి నాలుగు తిన్నా. పొట్ట నిండిన భావన కలుగుతుంది. శక్తి కూడా ❑

# అరటి పూరీ



**కావలసినవి :** అరటిపండ్లు : రెండు, పంచదార: 4 టేబుల్‌స్పూన్లు, జీలకర్రపొడి: అరటీస్పూను, గోధుమపిండి : ఒకటిన్నర కప్పులు, పెరుగు : టేబుల్ స్పూను, బేకింగ్‌సోడా : పావుటీస్పూను, ఉప్పు : చిటికెడు, నెయ్యి : టేబుల్ స్పూను, నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :**

- ఓ గిన్నెలో అరటిపండ్ల గుజ్జు వేయాలి. అందులోనే పంచదార, జీలకర్రపొడి, ఉప్పువేసి కలపాలి. ఇప్పుడు దీన్ని ఓ గరిటెతో మెత్తగా అయ్యేలా కలపాలి. అందులోనే గోధుమపిండి, పెరుగు, నెయ్యి బేకింగ్‌సోడా వేసి కలపాలి. పిండిముద్ద మరి గట్టిగా ఉంటే మరికాస్త పెరుగువేసి కలపాలి. చేతులకి కాస్త నెయ్యి రాసుకుని పిండిని మెత్తగా కలిపి మూతపెట్టి సుమారు ఎనిమిది గంటలపాటు నాననివ్వాలి. ఇందులో నీళ్లు అసలు పోయకూడదు.
- తరువాత ముద్దను చిన్న ఉండల్లా చేసి మందపాటి పూర్లీల్లా చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి. వేడిగానేకాదు, చల్లారినా కూడా

# ఈ టిప్స్‌తో మరింత అందం

**వివాహ వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించాలంటే.. ముఖానికి కాస్త మెరుగులద్దాల్సిందే. అందుకోసమే ఈ సింపుల్ మేకప్ టిప్స్.**

- ప్రత్యేక సందర్భాల్లో కళ్లను మెరిపించాలనుకున్నప్పుడు కేవలం మస్కారా వేసుకుంటే సరిపోదు. పసిడి రంగుతో కళ్లను తీర్చిదిద్దాల్సిందే. అలంకరణ పరిభాషలో దీన్నే స్మోకీ ఐస్ అంటారు. మన భారతీయుల చర్మతత్వానికి ఈ పసిడిరంగుతో చేసే అలంకరణ చక్కగా నప్పుతుంది.
- ముందుగా కళ్ల అడుగున కన్సీలర్ రాసుకోవాలి. దీనివల్ల నల్లని వలయాలు కనిపించకుండా ఉంటాయి. ఆపై ప్రైమర్ రాసి.. ఐషాడో వేస్తే ఎక్కువ సేపు కళ్లు తాజాగా ఉంటాయి.
- కొన్ని రకాల ఐషాడోలు అంటే గ్రే, ముదురు రంగులు కళ్లని అలసిపోయినట్టు కనిపించేలా చేస్తాయి. దాంతో వయసు మరీ ఎక్కువగా కనిపిస్తుంది. బదులుగా లేత రంగులు వేస్తే చిన్నవయసువారిలా కనిపిస్తారు.




- ద్రవరూపంలో ఉన్న లైనర్ కన్నా జెల్ రకాన్ని వాడితే మంచిది. మస్కారాని కూడా ఎంత తక్కువ వేసుకుంటే అంత బాగుంటుంది. కనురెప్పల పైభాగంలో ఏ మస్కారాని వేయాలి తప్పించి.. అడుగున భాగంలో కాదు. ముఖంపై ముడతలని దాచిపెట్టేందుకు షిమ్మర్‌ని వాడుతుంటారు. కానీ దానివల్ల అవి మరింత స్పష్టంగా కనిపిస్తాయి. బదులుగా మ్యాటీ పౌడర్ వాడితే. అలంకరణ సహజంగా కనిసి స్తుంది.
- ద్రవరూపంలో ఉన్న లైనర్ కన్నా జెల్ రకాన్ని వాడితే మంచిది. మస్కారాని కూడా ఎంత తక్కువ వేసుకుంటే అంత బాగుం టుంది. కనుర్పెల పైభాగం లోనే మస్కారాని వేయాలి తప్పించి. అడుగున భాగంలో కాదు.
- ముఖం పై ముడతలని దాచిపెట్టేందుకు షిమ్మర్‌ని వాడుతుంటారు.కానీ దానివల్ల అవి మరింత స్పష్టంగా కనిపి స్తాయి. బదులుగా మ్యాటీ పౌడర్ వాడితే. అలంకరణ సహజంగా కనిపిస్తుంది. ❑

# శ్రీలక్ష్మీదేవి కటాక్షం

ఆధ్యాత్మికం

లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్టతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు.



ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళకరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది.

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**




## ఆసియాకప్‌టోర్నీలో రోహిత్ రికార్డ్

**కొలంబో:** ఆసియాకప్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తనఫామ్ చూపిస్తున్నాడు. లీగ్‌దశలో తొలిమ్యాచ్‌లో మినహా టోర్నీలో సత్తా చూపిస్తున్నాడు. నేపాల్‌తో 74 నాటౌట్, పాకిస్థాన్‌తో 56పరుగులుచేసాడు. తాజాగా శ్రీలంకతో జరుగుతున్న మ్యాచ్‌లోకూడా అర్థశతకం పూర్తిచేసాడు. ఈ క్రమంలోనే టీమిండియా కెప్టెన్ అరుదైన ఘనత సాధించాడు. వన్డేక్రికెట్‌లో పదివేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. తనదైనశైలిలో హిట్‌మ్యాన్ సిక్స్‌బాది ఈఫీట్‌చేరాడు. వన్డేకెరీర్‌లో 241వ ఇన్నింగ్స్‌లో రోహిత్ ఈ ఘనత సాధించాడు. టీమిండియా క్రికెటర్లలో ఈమార్కు చేరిన భారతీయ బ్యాటర్లలో ఆరో బ్యాటర్ రోహిత్‌శర్మ. అత్యధికంగా సచిన్ టెండూల్కర్ 18,426పరుగులుచేస్తే విరాట్‌కోహ్లీ 13,024, సౌరభ్‌గంగూలీ 11,363, రాహుల్‌ద్రవిడ్ 10,889, మహేంద్రసింగ్‌ధోని 10,773పరుగులుచేసారు. ప్రపంచ వ్యాప్తంగాచూస్తే 15వ బ్యాటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. విరాట్‌కోహ్లీ 205 వన్డే ఇన్నింగ్స్‌లో పదివేల పరుగులుమార్కును అందుకున్నాడు. తర్వాత స్థానంలో రోహిత్ నిలిచాడు. తర్వాత వరుసగా సచిన్ టెండూల్కర్ 259, గంగూలీ 263, రికీపాంటింగ్ 266 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించారు.

## భారత్‌ను వణికించిన యువ స్పిన్నర్ వెల్లలాగే!

**కొలంబో:** క్రికెట్‌ప్రపంచంలో ఇపుడు 20 ఏళ్ల శ్రీలంక యువ స్పిన్నర్ దునిత్ వెల్లలాగే పేరు మారుమోగుతోంది. ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌తోజరిగిన సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో 40 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసాడు. ఈ ఐదు వికెట్లు కూడా టీమిండియా కీలక బ్యాటర్లే. శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్; హార్దిక్ పాండ్యాలను పెవిలియన్‌చేర్చి భారత్ పతనాన్ని శాసించాడు. 80 పరుగుల తొలివికెట్ భాగస్వామ్యంతోక్రీజులో సెట్ అయిన టీమిండియాను వెల్లలాగే విడదీశాడు. 11వ ఓవర్‌లో బౌలింగ్‌కు దిగిన ఆతడు ముందు గిల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. 14వ ఓవర్‌లో హీరో కోహ్లీని క్యాచౌట్‌గా పెవిలియన్ పంపించాడు. 16వ ఓవర్‌లో అర్థసెంచరీతో క్రీజులో సెట్ అయిన రోహిత్‌శర్మను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. 11 పరుగుల వ్యవధిలోనే టీమిండియా మూడు వికెట్లు నష్టపోయింది. ఆ తర్వాత ఇషాన్ రాహుల్ జోడీని విడదీశాడు. కెఎల్‌రాహుల్‌ను క్యాచౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. భారత్‌లోని టాప్-4 బ్యాటర్లను పెవిలియన్‌చేర్చిన తొలిబౌలర్‌గా రికార్డుసాధించాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే హార్దిక్ పాండ్యాను ఔట్‌చేసి ఐదువికెట్ల పతనాన్ని శాసించాడు. ఇపుడు సోషల్‌మీడియా వేదికగా దునిత్ వెల్లలాగే పేరు మారుమోగుతోంది. 2003లో కొలంబోలో పుట్టిన వెల్లలాగే కళాశాల విద్యపూర్తిచేసి పల్లెకేలే వేదికగా ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. ఇప్పటివరకూ ఒకే ఒక్కటెస్ట్ పాక్‌తో ఆడిన వెల్లలాగే మూడు ఫార్మాట్లలోను 16 వికెట్లుతీసాడు.





## వరల్డ్ కప్ జట్టును వెల్లడించిన కివీస్ బోర్డు

**ఆక్లాండ్:** వన్డే ప్రపంచకప్‌కోసం న్యూజిలాండ్ తమ జట్టు ప్రకటించింది. ఆటగాళ్ల కుటుంబసభ్యులే వారిపేర్లను సోషల్‌మీడియాలోప్రకటించారు. ఈసారి న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు ఈ వినూత్న పద్ధతిని ఎంచుకుంది. మా 2023 ప్రపంచకప్ జట్టు సభ్యులను వారి నంబర్‌వన్ ఫ్యాన్స్ పరిచయం చేస్తారు అన్న వ్యాఖ్యతోన్యూజిలాండ్‌క్రికెట్ ఎక్స్‌లో ఒక విడియోపోస్టుచేసింది. విలియమ్సన్ కుటుంబం, ట్రెంట్ బౌల్ట్‌కుమారులు, రచిన్‌రవీంద్ర తల్లితండ్రులు, జిమ్మీ నీషమ్ నానమ్మ తమవాళ్లకు వారి జెర్సీ నంబర్లతో శుభాకాంక్షలు చెపుతున్న విడియోను విడుదలచేసింద.ఇ ప్రతి ఆటగాడిగురించి వారికుటుంబసభ్యులు చెపుతారు. న్యూజిలాండ్ జట్టుకు విలియమ్సన్ నాయకత్వం వహిస్తున్నాడు. న్యూజిలాండ్‌ప్రపంచకప్ జట్టులో విలియమ్సన్‌తోపాటు బౌల్ట్, చాప్‌మాన్ కాన్వే,ఫెర్గుసన్, హెన్రీలేథమ్; మిచెల్, నీషమ్, ఫిలిప్స్, రచీన్‌రవీంద్ర, శాంట్నర్, ఇష్‌సోధి, సౌధీ, విల్‌యంగ్‌లున్నారు.

## నెదర్లాండ్స్ ఎంపి హత్యకు పాక్‌క్రికెటర్ నజరానా!

### ఖలీద్‌ల తీఫ్‌పై నెదర్లాండ్స్‌లో కేసు

**కరాచి:** రిటైర్ అయ్యాక క్రికెటర్లు రకరకాల వృత్తులు ఎంచుకుంటారు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మాత్రం గూండాగిరి, ఉగ్రవాదాన్ని ఎంచుకున్నాడు. డబ్బులిచ్చి ఒక ఎంపినీ చంపించేందుకు కుట్రపన్నాడు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఖలీద్‌లతీఫ్ నెదర్లాండ్స్‌లో ఇస్లాంకు వ్యతిరేకంగా ఉన్న ఎంపీ గీర్ట్ వైల్డర్స్‌ను హతమార్చేందుకు ఖలీద్‌నజారానా ప్రకటించాడు. మహ్మద్‌ప్రవక్తపై కార్టూన్ల పెటీ నిర్వహించాలని గీర్ట్ భావించాడు. యఅఇతే నెదర్లాండ్స్‌తోపాటు పాకిస్థాన్‌లోకూడా దీనిపై అల్లర్లుచెలరేగాయి. దీనితో ఆపోటీని గీర్ట్ రద్దు చేసాడు. కానీ ఆతడిని చంపేందుకు పలువురు ఇప్పటికీ రెడీగా ఉన్నారు. 2004నుంచి నెదర్లాండ్స్ ప్రభుత్వం ఆతడికి భద్రత కల్పిస్తోంది. 2019లో ఒకముస్లిం వ్యక్తి గీర్ట్‌ను హత్యచేసే ప్లాన్‌వేస్తే బయటపడి జైలుకు పోయాడు. ఈ క్రమంలోనే పాక్ మాజీ క్రికెటర్ ఖలీద్ లతీఫ్‌గీర్ట్ తలతీసిన వారికి 21 వేల యూరోలు అంటే 22,500 డారల్లునజరానా ఇస్తానని ప్రకటించాడు. ఈవ్యాఖ్యలపై నెదర్లాండ్స్‌లో కేసు నమోదయింది. ఖలీద్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణలో కోర్టుకు రాకపోవడంతో ఖలీద్‌ను అరెస్టుచేసి నెదర్లాండ్స్‌కుపంపించాలని ఎంపి గీర్ట్ కోరారు.

## ఈ విక్టరీ నా ఆప్తమిత్రుడు కోబీకే అంకితం: జకోవిచ్



**న్యూయార్క్:** టెన్నిస్‌కు ఇప్పట్లో వీడ్కోలు పలికే ఆలోచన లేదని, 24గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గెలిచినసెర్బియా స్టార్ జకోవిచ్ అన్నాడు. ఈ24వ విజయాన్ని తన ఆప్తమిత్రుడు హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన బాస్కెట్‌బాల్ దిగ్గజం కోబి బ్రియాంట్‌కు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించాడు. యుఎస్ ఓపెన్ గెలిస్తే కోబి బ్రయాంట్ ఫోటో ఉన్న టీషర్ట్‌ను ట్రోఫీప్రధానోత్సవంలో ధరించాలని భావించానని సెర్బియా దిగ్గజం అన్నాడు. యుఎస్ ఓపెన్‌లో పురుషుల సింగిల్స్‌విభాగంలో విజేతగా నిలిచిన నొవాక్ జకోవిచ్ కెరీర్‌లో 24వ గ్రాండ్‌స్లామ్ గెలిచి రికార్డుసాధించిన సంగతి తెలిసిందే. ఎటిపి ర్యాంకింగ్స్‌లో మళ్లీ వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచిన జొకోవిచ్ భావోద్వేగానికి లోనయ్యాడు. తన స్నేహితుడు కోబిబ్రియాంట్‌ను గుర్తుచేసుకున్నాడు. ఆతడి ఫోటో ఉన్న టీషర్ట్‌ధరించి నివాళి అర్పించాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. మిలియన్లకొద్దీ వ్యూస్ నమోదుచేసింది.

## పాక్ ప్లేయర్‌పట్ల కెఎల్ రాహుల్ మంచి మనసు!

**కొలంబో:** ఆసియాకప్ టోర్నీలో పాకిస్థాన్‌తోజరిగిన పోరులో దాయాది క్రికెటర్‌పట్ల కెఎల్‌రాహుల్‌చూపించిన తీరు నెటిజన్లమనసు దోచుకుంది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా వేసిన బంతి బౌన్స్ అయి పాకిస్థాన్ బ్యాటర్ అఘా సల్మాన్ ముఖానికి తాకింది. దీనితో ఆతడి కంటికింద గాయమై రక్తం కారింది.వెంటనే ఈసంఘటన గమనించిన కెఎల్‌రాహుల్ ఆఘావద్దకు వచ్చి పరామర్శించాడు. ఆతడిపరిస్థితిని గమనించి వెంటనే సిబ్బందికి సమాచారం ఇచ్చేలాచేసాడు.

దీనితో ఆఘా పట్ల రాహుల్‌ప్రవర్తించిన తీరును నెటిజన్లు ఆకట్టుకోవడంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. క్రికెట్ అభిమానులు, రాహుల్‌ఫ్యాన్స్ రాహుల్ మంచి మనసుకు ఫిదా అయి ప్రశంసలు కురిపించారు. కేయెల్ నిన్నటి మ్యాచ్‌తో మా అందరి హృదయాలు గెలిచావ్.మరోసారి మాకు నీ గొప్ప మనసు అర్థం యింది అంటూ ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో పోస్టులు వెల్లువెత్తించారు. సల్మాన్ గాయంనుంచి త్వరమే కోలుకోవాలని అభిలషించారు.



## డీజిల్ వాహనాలపై 10% అదనపు జీఎస్‌టీ: నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** డీజిల్ వాహనాలపై అదనంగా 'పొల్యూషన్ టాక్స్' వేయబోతున్నారంటూ వస్తున్న వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ క్లారిటీ ఇచ్చారు. అలాంటి ప్రతిపాదనేదీ ప్రస్తుతానికి పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. అయితే సున్నా కర్బన ఉద్గారాల లక్ష్యం దిశగా స్వచ్ఛ ఇంధనాలను ప్రోత్సహించాల్సిన అవసరం మాత్రం ఉందని తెలిపారు. డీజిల్ వాహనాల విక్రయాలను నిరుత్సాహపరచాలనే ఉద్దేశంతో వాటి అమ్మకాలపై 10 శాతం అదనంగా జీఎస్‌టి విధించాలని కేంద్రం ప్రతిపాదించబోతున్నట్లు మీడియాతో మంగళవారం ఉదయం వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ నేపథ్యంలో గడ్కరీ స్పందించి అలాంటి ఆలోచనైతే ప్రస్తుతానికి లేదని తేల్చి చెప్పారు. ఈ వార్తల నేపథ్యంలో ఆటోమొబైల్ కంపెనీల షేర్లు కూడా మంగళవారం ఒడుదుడుకుల్లో చలించడం విశేషం. మరోవైపు ప్రయాణికుల వాహన విభాగంలో మారుతి సుజుకీ, హోండా వంటి కంపెనీలు డీజిల్ కార్ల తయారీని ఇప్పటికే నిలిపివేశాయి. అదే సమయంలో దేశంలో కమర్షియల్ వాహనాలన్నీ డీజిల్‌తోనే నడుస్తున్నాయి. ప్రస్తుతం వాహనాలకు 28 శాతం జీఎస్‌టి వర్తిస్తుంది. వాహన రకం బట్టి 1-22 శాతం వరకు అదనపు సెస్సు విధిస్తున్నారు. ఎస్‌యువిలకు గరిష్టంగా 28శాతం జీఎస్‌టి, 22 శాతం సెస్సు వసూలు చేస్తున్నారు. జీవ ఇంధనం, ప్రత్యామ్నాయ ఇంధనాలపై పెరుగుతున్న దృష్టిని కూడా మంత్రి నొక్కి చెప్పారు. జీ20 సమ్మిట్ సందర్భంగా భారతదేశం గ్లోబల్ బయో ఫ్యూయల్స్ అలయన్స్‌లో చేరినందున మార్పు అనివార్యంగా తెలుస్తోంది. అలాగే చమురు దిగుమతి ఖర్చులను తగ్గించి, విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి తాజా చర్యలు దోహదపడనున్నాయని తెలుస్తోంది. ఇథనాల్ ఆధారిత బస్సులు, ట్రక్కులను ఎందుకు నడపకూడదంటూ ఆటో పరిశ్రమను నితిన్ గడ్కరీ ప్రశ్నించారు. ఈ వార్తల నేపథ్యంలో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్వరాజ్ ఇంజిన్స్, అశోక్ లేలాండ్ వంటి కంపెనీల షేర్లు నష్టపోయాయి.



## ఇండియాలో మస్క్ స్టార్ లింక్ సేవలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** ముఖేష్ అంబానీ తన టెలికం వ్యాపారాన్ని చాలా వేగంగా విస్తరించిన విషయం విదితమే. ఉచితాలను ఎరవేసి ప్రత్యర్థి కంపెనీలను నామరూపాలు లేకుండా చేసిన అంబానీకి ఎలాన్ మస్క్ స్టార్ లింక్ భయం మొదలైంది. అనేక అడ్డంకుల తర్వాత అమెరికా వ్యాపార దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తన శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ స్టాక్ లింక్ సేవలను ఇండియాలో ప్రవేశపెట్టేందుకు చూస్తున్నారు. దీనికి సంబంధించి భారత టెలికం వ్యాపారంలో కొనసాగుతున్న జియో ఆధిపత్యానికి కళ్లెం పడుతుందని తెలుస్తోంది. అందుకే మస్క్ ఎంట్రీని ప్రభుత్వ లాబీయింగ్ ద్వారా అంబానీ అడ్డుకుంటున్నారని గతంలోనూ వార్తలు వచ్చాయి. శాటిలైట్ (జీఎంపిసిఎస్) సేవల లైసెన్స్ ద్వారా గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ కోసం స్టార్‌లింక్ ప్రతిపాదన ఈ నెలాఖరులో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించబడనుంది. దీనికి సంబంధించి అంతరిక్ష శాఖతో పాటు అనేక డిపార్టుమెంట్ల నుంచి గ్రీన్ సిగ్నల్ పొందాల్సి ఉంటుంది. భద్రతాపరమైన కారణాలను చూపుతూ దాదాపు యేడాదిగా దేశంలో స్టార్‌లింక్ సేవల ప్రారంభాన్ని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిలిపివేసింది. లైసెన్స్ లేకుండా సేవల కోసం చందాదారుల నుంచి అడ్వాన్స్ డబ్బు తీసుకున్నందుకు కంపెనీ 2021 చివరలో టెలికం మంత్రిత్వ శాఖ నుంచి విమర్శలను ఎదుర్కొంది. అలాగే దేశంలో దాని పరికరాల కోసం 5వేల కంటే ఎక్కువ ప్రీ-ఆర్డర్ల కోసం ఒక్కొక్కరి నుంచి 99 డాలర్లను వసూలు చేసింది. ప్రస్తుతం సునీల్ మిట్టల్-మద్దతుగల వన్‌వెబ్, రిలయన్స్ జియో, లక్సెంబర్గ్-ఆధారిత సెస్ ఇప్పటికే దేశంలో జీఎంపిసిఎస్ లైసెన్స్‌లను పొందాయి. అయితే అమెజాన్ తన 'ప్రాజెక్ట్ కైపర్'ను ఇంకా ఇండియాకు తీసుకురాలేదు.


## స్టాక్ సూచీల్లో అనిశ్చితి

**ముంబై, సెప్టెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిసాయి. ఉదయం భారీ లాభాలతో ప్రారంభమైన మార్కెట్లకు గరిష్టాల వద్ద అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. గత కొన్ని రోజుల లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో సెన్సెక్స్ లాభాల్లో నిఫ్టీ ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ముగించాయి. మార్కెట్ల ముగింపు తర్వాత వెలువడనున్న రిటైల్ ద్రవ్యోల్బణం, పారిశ్రామికోత్పత్తి గణాంకాల నేపథ్యంలోనూ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఉదయం సెన్సెక్స్ 67,506.88 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 67,539.10 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 66,948.18 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 94.05 పాయింట్ల లాభంతో 67,221.13 పాయింట్ల స్థిరపడింది. నిఫ్టీ కూడాప 20,110.15 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 20,110.35-19,914.65 మధ్య ట్రేడయింది. చివరికి 3.15 పాయింట్లు క్షీణించి 19,993.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.82.92 వద్ద నిలిచింది. టిసిఎస్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, ఐటిసి, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కళానిధి మారనకు స్పైస్‌జెట్ రూ.100 కోట్లు చెల్లించేసింది. దీంతో కంపెనీ షేరు 1.13 శాతంపెరిగి రూ.40.45 వద్ద నిలిచింది. ఎన్ఎండిసికి చెందిన దాదాపు 12 లక్షల షేర్లు మంగళవారం చేతులు మారాయి. కంపెనీ షేరు 5.51 శాతం క్షీణించి రూ.136.45 వద్ద స్థిరపడింది. డీజిల్ వాహన విక్రయాలపై 10శాతం పొల్యూషన్ టాక్స్ విధించే ప్రతిపాదను తీసుకొస్తానంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హెచ్చరించిన నేపథ్యంలో వాహన రంగ షేర్లు నష్టపోయాయి.



## రుణాల చెల్లింపునకు బైజూస్ కిల్లర్ ప్లాన్..

**ముంబై, సెప్టెంబరు 12:** భారీ అప్పుల్లో కూరుకుపోయిన దేశీయ ఎడ్ టెక్ సంస్థ బైజూస్, రుణదాతలతో కొన్ని నెలలుగా చర్చలు జరుపుతుంది. కంపెనీ ఈ నెలాఖరులో ఫలితాలు రిలీజ్ చేయనుండగా, నిధుల సమీకరణకు దిగాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే 6 నెలల్లో రుణాలు తిరిగి చెల్లింపుకు ప్లాన్ రెడీ చేస్తోంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బైజూస్, మరో 6 నెలల్లో 1.2 బిలియన్ డాలర్ల టర్మ్ లోన్ తిరిగి చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. తాను 2021లో చేజిక్కించుకున్న గ్రేట్ లెర్నింగ్ సహా ఎపిక్‌లను విక్రయించనున్నట్లు మీడియాకు తెలిపింది. ఈ రెండు కంపెనీల నుంచి దాదాపు ఒక బిలియన్ డాలర్లను బైజూస్ సమీకరించవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. వీటి విక్రయాలకు సంబంధించి ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్లకు కట్టబెట్టాలని కంపెనీ చూస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎస్‌బిఐ మాజీ ఛైర్మన్ రజనీష్ కుమార్, ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్‌ఒ టివి మోహన్ దాస్ పాయ్‌తో కూడిన ఓ సలహా మండలిని బైజూస్ ఏర్పాటు చేసింది. ఎడ్ టెక్ బోర్డుతో పాటు సిఇఒ రవీంద్రన్‌కు ఈ కౌన్సిల్ సలహాలు ఇస్తూ, దిశానిర్దేశం చేస్తుంది. మండలి సలహాతోనే గ్రేట్ లెర్నింగ్, ఎపిక్‌ల విక్రయానికి కంపెనీ నిర్ణయం తీసుకుని ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## వాణిజ్యం

## అదానీ స్టాక్ అక్రమాల్లో నిజాలు దాచిన సెబి

**ముంబై, సెప్టెంబరు 12:** అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారం ప్రస్తుతం అత్యున్నత న్యాయ స్థానంలో నానుతోంది. ఇందులో కీలకమైన అంశాలను కావాలనే పక్కన పెట్టారంటూ వస్తున్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మార్కెట్ రెగ్యులేటర్ సెబి అత్యున్నత న్యాయ స్థానం ముందు ఉంచాల్సిన ముఖ్యమైన అంశాలను దాచిపెట్టిందని, వాటిని అటకెక్కించిందని పిటిషన్ సుప్రీంకోర్టులో ఆరోపించారు. ఈ క్రమంలో స్టాక్ మానిప్యులేషన్‌పై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ లేఖ గురించి కోర్టుకు తెలిపారు. ఓవర్ ఇన్వాయిస్ కేసులో అదానీ గ్రూప్‌పై విచారణ జరుగుతుండగా, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్‌ఐ) 2014లో అప్పటి సెబి ఛైర్‌పర్సన్‌కు లేఖ పంపిందని పిటిషనర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పవర్ ఎక్విప్‌మెంట్ దిగుమతిలో ఓవర్ వాల్యుయేషన్ పద్ధతిని ఉపయోగించి, తద్వారా వచ్చిన డబ్బును ఉపయోగించి అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్ మానిప్యులేషన్‌కు పాల్పడి ఉండొచ్చని సెబీని అప్రమత్తం చేసిన విషయాన్ని కోర్టుకు వెల్లడించారు. ఈ పద్ధతిలో అదానీ గ్రూప్ మొత్తంగా రూ.2,323 కోట్లను స్వాహా చేసినట్లు ఆధారాలతో డిఆర్‌ఐ దర్యాప్తు చేస్తున్న సంగతి గురించి అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ముఖ్యమైన వాస్తవాలు, ఆధారాలను సెబి కోర్టు ముందు కావాలనే అణచివేసిందని పేర్కొన్నారు. ముఖ్యమైన వాస్తవాలు, ఆధారాలను సెబి కోర్టు ముందు కావాలనే అణచి వేసిందని పేర్కొన్నారు. డిఆర్‌ఐ హెచ్చరించినప్పటికీ, చర్యలు తీసుకోకుండా అప్పట్లో సెబి నిద్రపోయిందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల సెబి అదానీ గ్రూప్‌పై రెండు ఆరోపణలు మినహా అన్నింటిలోనూ విచారణను పూర్తి చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలియచేసింది.



## సిబ్బందిని కుదిస్తున్న స్విస్ బ్యాంకు

**స్విట్జర్లాండ్, సెప్టెంబరు 12:** ఓ వైపు భారతీయ బ్యాంకులు మంచి లాభాలతో దూసుకుపోతున్నాయి. ఇదే సమయంలో అంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగం నేలచూపులు చూస్తోంది. మొన్నటికి మొన్న ఖర్చుల తగ్గింపు చర్యల్లో భాగంగా బ్రిటిష్ బ్యాంకింగ్ దిగ్గజం బార్ల్కేస్ ఉద్యోగుల తొలగింపు చేపట్టింది. తాజాగా మరో ప్రముఖ స్విస్ బ్యాంకు అదే బాటలో నడుస్తోంది. క్రెడిట్ సూయిస్ సంక్షోభంలోకి జారుకునే క్రమంలో ప్రధాన పోటీదారు యుబిఎస్ దానిని ఇటీవల కొనుగోలు చేసింది. తద్వారా స్విట్జర్లాండ్‌లోని అతిపెద్ద బ్యాంకుగా అవతరించింది. అయితే బలహీన కస్టమర్ డిమాండ్, చైనా ఆర్థిక వ్యవస్థ క్షీణతతో పాటు రియల్‌ఎస్టేట్ సంక్షోభం యుబిఎస్‌ను ఇబ్బందుల్లోకి నెట్టింది. ఈ పరిస్థితులను తట్టుకుని నిలబడేందుకుగాను ఆసియాలో వందలాది మంది ఉద్యోగులను తొలగించాలని యుబిఎస్ ఎజి నిర్ణయించినట్లు నివేదించింది. ఇప్పటికే కొన్ని అనవసర పోస్టులను తగ్గించగా నవంబర్ నాటికి మరిన్నిటిలో కోత విధించనున్నట్లు అంచనా వేసింది. సింగపూర్, హాంకాంగ్‌లలోని రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులను తొలగించనున్నట్లు తెలుస్తోంది. వీరిలో అధిక శాతం క్రెడిట్ సూయిస్ మాజీ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఎంత మందిని తొలించాలనే విషయంపై ఇంకా స్పష్టత లేనప్పటికీ, ఆస్ట్రేలియా, భారత్‌లో ప్రైవేట్ బ్యాంకర్లను పెంచుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.